తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు : fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 166 పేజీలు: 10+4 వెల: 6.50



ఇక జనసేన మరింత పటిష్టం: డి.సిఎం పవన్ 2లో

ఉత్తర, దక్షిణ భారత్‌ను వణికిస్తున్న వర్షాలు 5లో




పెన్సిల్వేనియాలో ప్రచారం జరుగుతుండగా కాల్పులకు గురైన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

## ప్రచారంలో పేలిన అమెరి'గన్'

### తృటిలో తప్పిన ప్రాణాపాయం

### చెవివద్ద తీవ్ర గాయంతో మాజీ అధ్యక్షుడు ఆసుపత్రికి తరలింపు

# ట్రంప్‌పై కాల్పులు

**పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచారం జరుపుతుండగా దాడి**

**దుండగుడిని వెంటనే పట్టుకుని కాల్చివేసిన భద్రతా సిబ్బంది**

**గాయపడిన మరో వ్యక్తి మృతి**

**అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ సహ పలువురు ప్రపంచ నేతల దిగ్భ్రాంతి**

**ఘటనను తీవ్రంగా ఖండించిన నాయకులు**

**పెన్సిల్వేనియా (యుఎస్ఎ), జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ర్యాలీలో కాల్పులు చోటుచేసుకున్నాయి. పెన్సి ల్వేనియాలో ట్రంప్‌పై కాల్పులుజరిగాయి.



ఈ ఘటనలో గాయపడిన ట్రంప్‌ని ఆసుపత్రికి తరలించారు. దుండగుడి కాల్పుల్లో ట్రంప్ చెవికి గాయమైంది. ఈ కాల్పుల్లో ర్యాలీకి హాజరైన ఒక వ్యక్తి మరణిం చాడు. కాల్పులుజరిపిన దుండ గుడిని భద్రతా బలగాలు హతమార్చాయి. ట్రంప్ ప్రచారం నిర్వహిస్తుండగా దుండగుడు కాల్పులు జరి పాడు. దీనితో ఆయన ఒక్కసారిగా స్టేజిపైనుంచి కిందపడిపోయారు. భద్రతా సిబ్బంది వెంటనే ట్రంప్ చుట్టూ రక్షణగా చేరారు. మాజీ అధ్యక్షుడిని వేదికపైనుంచి దించివేసి ఆసుపత్రికి తరలించారు. ట్రంప్ సురక్షితంగానే ఉన్నట్లు భద్రతా అదికారులు తెలిపారు. ఈఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. కాగా ముందస్తు ప్రణాళికతోనే దాడిజరిగిందని అనుమానాలున్నాయి. ముష్కరుడు దాడిచేయడానికి నక్కిన ఇంటిపైకి ఎక్కేందుకు నిచ్చెన ఉంది. ట్రంప్ వచ్చే >>2

# షిండేతో చంద్రబాబు భేటీ

## ఉభయ రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అవసరమన్న ఏపి సిఎం



ఆదివారం మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండేతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి అంశాల్లో రాష్ట్రాల మధ్య పరస్పరం అత్యంత అవసరమని సిఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పారిశ్రామిక, వ్యవసాయ, ఇరిగేషన్ రంగాల్లో పొరుగు రాష్ట్రాల నడుమ అవగాహన, సమన్వయం ఉండటం వలన ఉభయ ప్రయోజనం ఉంటుందన్నారు. ముంబయి పర్యటనలో భాగంగా ఆదివారం ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో ఆయన అధికారిక నివాసంలో భేటీ అయ్యారు.

చంద్రబాబు తమ నివాసమై వర్షకు విచ్చేయడంతో ఏక్‌నాథ్ షిండే ఘన స్వాగతం పలికారు. ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇద్దరు ముఖ్యమంత్రుల నడుమ తాజా రాజకీయ పరిస్థితులు, పలు రంగాల్లో పరస్పర సహకారం, మౌలిక వసతుల అభివృద్ధి, పలు ఆర్థికంశాలపై చర్చించినట్లు సమాచారం. దాదాపు 40 నిమిషాల పాటు ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య చర్చలు జరిగాయి. ఎపి అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించే దిశలో ముందుకు అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. గత ప్రభుత్వం భారీగా ఆర్థిక భారంవేసిందని, ఎన్నో ఇబ్బందులను ముందుంచిందని వివరించారు. వీటిని ఒక స్థిరచిత్తంతో అధిగమిస్తామనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఇక ఇద్దరు సిఎంల మధ్య జరిగిన బేటీ విషయాన్ని, ఛాయాచిత్రాలను మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే తన ఎక్స్ (ట్వీటరు) ఖాతాలో పోస్టు చేసారు. ఏపీ, మహారాష్ట్రాలు పరస్పరం సహకారం ద్వారా అభివృద్ధిని ఎలా సాధించవచ్చుననే అంశాలపై ప్రధానంగా చర్చించినట్లు షిండే >>2

## గంజాయి నిర్మూలనకు వంద రోజుల ప్రణాళిక

### త్వరలో యాంటి నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు: డిజిపి ద్వారకా తిరుమలరావు

**కాణిపాకం, జులై 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు అనుకున్నది నెరవేరాలి...ఎలాంటి ఆటంకాలు కలుగకుండా విఘ్నాలు తొలగిపోవాలని, శాంతి భద్రతలు కాపాడే విషయంలో పోలీసు శాఖ చేసే కృషికి స్వామివారి సహకారం >>2

## జగన్ హయాంలో ఇంకిపోయిన సాగునీరు

### - రాష్ట్ర నీటిపారుదల మంత్రి నిమ్మల

**ఆత్మకూరు,(నెల్లూరు)జులై14,ప్రభాతవార్త :** వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న గతప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సాగునీటి రంగం నిర్వీర్యమైందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు కలిసి ఆదివారం ఆయన సోమశిల జలాశయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామానాయుడు మాట్లాడారు. 2014-19 తొలి నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో 7లక్షల కోట్ల రూపాయలు రాష్ట్ర బడ్జెట్‌గా ఉండేదన్నారు. అలాంటి సమయాల్లో రాష్ట్రఇరిగేషన్ రంగానికి 80వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించారన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ >>2





AUTHORISED DEALERS: RAYALSEEMA: SRI DURGA: (ANANTHAPUR) CALL: 9573488873. MSA: (KURNOOL) CALL: 9100907770. BHARGAVI: (TIRUPATI) CALL: 8008080853. VISHNU CARS: (TIRUPATI) CALL: 8008080853. E-OUTLET: BHARGAVI: (CHITTOOR) CALL: 9248709123, (MADANAPALLY) CALL: 9248709123. MSA: (CUDDAPAH) CALL: 9848876006, (NANDYAL) CALL: 6309949735. SRI DURGA: (HINDUPUR) CALL: 9573688815. VISHNU CARS: (NAGARI) CALL: 7842230888. (PILERU) CALL: 6309038666. (PALAMANERU) CALL: 9154983857.

*Terms and conditions apply. Offer valid for select models/ variants and in select states only. Accessories and features shown may not be part of standard equipment and may vary from variant to variant. Images used are for illustration purpose only. Appearance of black shade on glass is due to lighting effect. Maruti Suzuki reserves the right to withdraw the offers at any point in time without any advance notice.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న ఇరిగేషన్ మంత్రి రామానాయుడు. చిత్రంలో మంత్రులు ఆనం, నారాయణ తదితరులు

# ఇంకిపోయిన సాగునీరు

>>హయాంలో 12లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఉండగా సాగునీటి రంగానికి , జలాశయాల పునర్నిర్మాణాలకు కేవలం 30వేల కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించడంతో సాగునీటి రంగం పట్ల జగన్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లమవుతుందన్నారు. 12లక్షల కోట్ల రూపాయలు అప్పుగా ఉన్న ప్రస్తుత రాష్ట్రంలో తమకు గుదిబండగా మారిందన్నారు. అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ అప్పు తీవ్ర అవరోధంగా నిలిచిందని రామానాయుడు పేర్కొన్నారు.

2021 తుఫాన్ మూలంగా వరద బీభత్సంతో నెల్లూరుజిల్లా జలవరప్రసాధినిగా ఉన్న సోమశిల ప్రాజెక్ట్ ఆఫ్రాన్, రక్షణ గోడలు దెబ్బతిని జలాశయ ఉనికి ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఆఫ్రాన్ నిర్మాణాన్ని పూర్తిచేయకపోవడంతో డ్యామ్ కొట్టుకుపోయే పరిస్థితి నేడు ఏర్పడి ఉందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో సోమశిల జలాశయానికి దెబ్బతిన్న పనుల పునర్నిర్మాణంలో చర్యలు తీసుకొనకపోవడంతో నేడు ఈ జలాశయానికి ప్రమాదగంటికలు తీవ్రంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగాన్ని తాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతాంశంగా తీసుకున్నారన్నారు. అందులో భాగంగానే సోమశిల జలాశయానికి మహర్ధశ రానున్నదన్నారు.

సోమశిల ప్రాజెక్ట్‌కు సంబంధించి దెబ్బతిన్న అఫ్రాన్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి 60రోజుల్లో సోమశిల జలాశయ ఆఫ్రాన్ నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. ఈనిర్మాణ పనులను చేస్తున్న ఏజెన్సీని ప్రతిదినము పని లక్ష్యాన్ని నిర్దేశించి సంబంధిత శాఖ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు.

సోమశిల జలాశయానికి సంబంధించిన హైలెవల్ కెనాల్ పనులకు సంబంధించి 2014-19 సమయంలో 66శాతం పనులు జరిగాయన్నారు. 2019నుంచి2024వరకు 4శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. రానున్న రోజుల్లో హైలెవల్ కెనాల్ ఫేస్-1, ఫేస్-2 పనులను జిల్లా మంత్రుల సహకారంతో వేగవంతం చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వం డ్యామ్ రూఫ్స్, షట్టర్లు, గేట్లు మరమ్మత్తులు కూడా చేపట్టక పోవడం అత్యంత దారుణమన్నారు.

సోమశిల జలాశయానికి సంబంధించి కొన్ని నిర్మాణ పనుల్లో గుత్తేదారులు పనులు చేయకుండానే దొంగబిల్లులు పెట్టుకు న్నారని రైతుసంఘాలు, ప్రజా ప్రతినిధులు, సాగునీటి సంఘాల చైర్మెన్‌లు గత ప్రభుత్వానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదు చేశారన్నారు. ఆ ఫిర్యాదులన్ని బుట్టదాఖలయ్యాయన్నారు. తమ ప్రభుత్వం ఆ ఫిర్యాదులను శాఖాపరంగా పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఆగుత్తేదారులపై చర్యలు తీసుకుంటామని రామానాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎన్.ఆనంద్, ఇరిగేషన్ ఎస్.ఇ కృష్ణమోహన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లాకు చెందిన టిడిపి నాయకులు, నియోజకవర్గ పరిధిలోని ఎన్‌డిఎ కూటమి ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతు నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రంప్‌పై కాల్పులు

>> సమయానికే ఆతడు పైకప్పు ఎక్కి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికితోడు సభాస్థలి గన్‌మెన్ పొజిషన్ తీసుకున్న ప్రదేశంనుంచి స్పష్టంగా కనిపిస్తోంది. ఈదాడికి పాల్పడిన నిందితుడి వయసు 20 ఏళ్లు. ఆతడిపేరు థామస్ మాథ్యూక్రూక్స్‌గా గుర్తించారు. స్థానికుడేనని అక్కడి నివాసితులు చెపుతున్నారు. దర్యాప్తు సంస్థలు నిందితుడి పేరు మాత్రం వెల్లడించలేదు. నిందితుడు ఏఆర్‌శ్రేణి సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌తో ట్రంప్‌పై కాల్పులుజరిపాడు. ఆయుధం కూడా భద్రతా దళాలు స్వాధీనంచేసుకున్నాయి.

మరోవైపు ఎత్తయిన పొజిషన్‌లో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది స్నిప్పర్ స్పందించి ఆతడిపై ఎదురు దాడిచేసాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇంటర్నెట్‌లో వైరల్ అయింది. మరోవైపు గాయపడి కిందకు వంగిన ట్రంప్ పైకి లేవగానే నేనెప్పటికీ లొంగిపోను అని పిడిగిలి బిగించి నినాదంచేసారు. ట్రంప్‌పై కాల్పుల సంఘటనను హత్యాయత్నంగానే దర్యాప్తుచేపట్టారు. ఎఫ్‌బిఐ అధికారికంగా కూడా ప్రకటించింది. ట్రంప్‌పై దాడి జరగవచ్చున్న అనుమానంతోనే ఆయన సీక్రెట్ సర్వీస్ భద్రతను కొన్నాళ్లక్రితమే మరింత కట్టుదిట్టంచేసారు.

**ట్రంప్‌పై దాడినిఖండించిన బైడెన్**

ట్రంప్‌పై దాడిని అధ్యక్షుడు జోబైడెన్ తీవ్రంగా ఖండించారు. కాల్పులఘటనపై భద్రతా ఏజెన్సీల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమెరికాలో హింసకు చోటులేదని అన్నారు. ట్రంప్‌తో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వయంగా మాట్లాడినట్లు శ్వేతసౌధం ప్రకటించింది. వారాంతంలో భాగంగా డెలావెర్‌లోని నివాసానికిబయలుదేరిన బైడెన్ తన ప్రయాణం రద్దుచేసుకున్నారని వివరించింది. వైట్‌హౌస్‌కు తిరిగొచ్చినట్లు పేర్కొంది. కాల్పుల అనంతర పరిణామాలను అధ్యక్షుడు స్వయంగా పర్యవేక్షి స్తున్నట్లు సమాచారం.

**ట్రంప్ సత్వరమే కోలుకోవాలి: కమలా హ్యారిస్**

ట్రంప్‌పై కాల్పుల ఘటనను అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఖండించారు. అమెరికాలో హింసకు తావులేదన్నారు. కాల్పుల్లో గాయపడిన ట్రంప్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనలో తక్షణం స్పందించిన యుఎస్ సీక్రెట్‌సర్వీస్ లోకల్ అథారిటీస్‌ను ఆమె అభినందించారు.

## కాల్పులు జరిపిన దుండగుడి కాల్చివేత

### బెతెల్ పార్క్‌కు చెందిన థామస్ మాథ్యూక్రూక్స్‌గా గుర్తింపు

**వాషింగ్టన్, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై హత్యాయత్నం యావత్‌ప్రపంచాన్ని ఉలిక్కిపడేలాచేసింది. ఆ దేశ రాజకీయ చరిత్రలో ఇదోమచ్చగా మిగిలిపోనున్నది. ఈ దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తిని ఎఫ్‌బిఐ తాజాగా గుర్తించింది. ఆతడిని 20 ఏళ్ల థామస్ మాథ్యూక్రూక్స్‌గా ధృవీకరించారు. పెన్సిల్వేనియాలోని బెతెల్‌పార్క్ చెందిన వ్యక్తిగా తెలిపింది. ప్రభుత్వ ఓటింగ్ రికార్డులప్రకారం ఆతడు రిపబ్లికన్ పార్టీ మద్దతు దారుడిగా నమోదుచేసుకన్నాడు. కానీ ఆతడు 2021 సంవత్సరంలో 15 డాలర్లను డెమొక్రాట్లకు అనుబంధంగా పనిచేసే ప్రొగ్రెసివ్ టర్న్‌ఔట్ ప్రాజెక్టుకు విరాళంగా ఇచ్చాడు. ప్రస్తుతంక్రూక్స్ ఇంటివద్ద భారీగా పోలీసులు మొహరించారు. ఆమార్గంలో ఎవరినీ రానీయడంలేదు. దుండగుడు క్రూక్స్‌కు సంబందించిన ఫోటోలో విడియోలు ముందుగానే సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

కొన్ని మీడియా సంస్థలుసైతం అనుమానితుడిగా పేర్కొంటూ ఆతడి ఫోటోలను ముందే ప్రసారంచేసాయి. మరోవైపు కాల్పులకు ముందు ఆతడు రికార్డు చేసినట్లుగా చెపుతున్న ఒక విడియోకూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. అందులో రిపబ్లికన్ పార్టీని ట్రంప్‌ను నేను ద్వేషిస్తున్నానని ఆతడు చెపుతున్నట్లుగా ఉంది. ట్రంప్‌ప్రసంగించడానికి ఏర్పాటుచేసిన వేదికకు 130 గజాల దూరం నుంచి దాడి జరిగినట్లు తెలుస్తోంది.

ఓ తయారీ కేంద్రం పైకప్పున మాటువేసి ఈ కాల్పులకు తెగబడినట్లు స్పష్టంఅవుతోంది. వెంటనే అప్రమత్తమైన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఆతడిని మట్టుబెట్టారు. క్రూక్స్ 2022లో బెతెల్‌పార్క్ హైస్కూలు నుంచి గ్రాడ్యుయేట్ అయినట్లు స్థానిక మీడియా ప్రచురించింది. నేషనల్ మ్యాత్స్ అండ్ సైన్స్ ఇనీషియేటివ్‌నుంచి ఆతడు 500 డాలర్ల స్టార్ అవార్డుకూడా అందు కున్నట్లు తెలిపింది. స్కూలులో ఉండగా గణితంలో ఆతడు చురుగ్గా ఉండేవాడని సమాచారం. ఈఘటనపై పూర్తి విచారణ జరుపుతామని ఎఫ్‌బిఐ ప్రకటించింది. కొన్ని నెలల సమయం పట్టవచ్చుని వెల్లడించింది. ఏదయినా సమాచారం ఉంటే తమతో పంచుకోవాలని ర్యాలీకి హాజరైనవారిని ఎఫ్‌బిఐ కోరింది.



మహారాష్ట్రలోని థానేలో భారీవర్షాలకు నదులు పొర్లిపొంగుతున్న దృశ్యం

### ప్రజారోగ్యం, వ్యవసాయం, సాగు, మంచినీరు

# ప్రాధాన్యత అంశాలుగా గుర్తించండి

### వివిధ శాఖల అధికారులకు సిఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**విజయవాడ, జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యం, వ్యవసాయం,సాగు,మంచినీరు ప్రాధాన్యత అంశాలుగా గుర్తించి, ఆ దిశలో ప్రజావసరాలకు అనుగుణం కార్యచరణ ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.రాష్ట్రంలో సాగు,మంచినీటి అవశ్యత, ప్రజారోగ్యం ఇతర అంశాలపై సీఎం చంద్రబాబు ఆయా శాఖల యంత్రాంగంతో ఇంట్రాక్ట్ అవుతున్నారు.ఒక పక్క వివిధ శాఖల సమీక్షలు,పర్యటనల్లో తీరిక లేని స్దితిలో ఉంటున్నా కొన్ని ప్రభుత్వశాఖ అధికారులను ఆయన ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి వనరులను సక్రమంగా నిర్వహించి సాగునీటి కొరత అనేది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇరిగేషన్ శాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.డెల్టా ఆయకట్టు భూమికి సాగునీటితో పాటు,ఆ ప్రాంత ప్రజలకు మంచినీటి అవసరాలు తక్షణ అవసరంగా అందుబాటులోకి తీసుకుని వచ్చిన నీటి విడుదల ఒక నిర్దిష్ట ప్రణాళిక దిశలో సాగుతున్నది లేని ఎప్పటికప్పుడు నిఘా ఉండాలన్నారు.గోదావరి డెల్టాకు ఇప్పటకే నీరందించిన నేపథ్యంలో పట్టిసీమ, పుష్కర, తాటిపూడి, పురుషోత్తం పట్నం ద్వారా నీటిని విడుదల చేసినందున ఆ దిశలో దృష్టి పెట్టాలని సిఎం చంద్రబాబు ఇరిగేషన్ విభాగానికి ప్రత్యేకంగా ఆదేశాలు జారీచేసారు.పులిచింతల రిజర్వాయరులో నీటి లభ్యత లేనందునే పట్టిసీమ ద్వారా వచ్చే నీటి ద్వారానే కృష్ణా డెల్టాకు సాగునీరు ఇస్తున్నామనే విషయంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నీటిలభ్యతను సద్వినియోగం చేసుకోనే దిశలో రైతులకు మార్గదర్శకాలు జారీ చేసారు. తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే సరాసరి 50 శాతం అదనపు వర్షపాతం నమోదు అయ్యిందని వివరించారు.

ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 4,14,490 లక్షల ఎకరాలు సాగు జరగాల్సి ఉండగా 3,04,604 ఎకరాల సాగు జరిగిందని తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. గత 5 ఏళ్లలో ప్రభుత్వ విధానాల కారణంగా సాగు భారంగా మారిపోయిందని సిఎం అన్నారు. దేశంలో ఎక్కువ అప్పులు ఉండే రైతులు ఎవరంటే మన రైతన్నలే అనే పరిస్థితి వచ్చిందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేశారని కనీసం గేట్లకు గ్రీజు కూడా రాయలేదని అన్నారు.

ఈ మొత్తం పరిస్థితి మారాలని ప్రాజెక్టుల నిర్వహణ నీటినిర్వహణలో మళ్లీ ఉత్తమ విధానాలు అమలు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. అధికంగా పురుగు మందులు కొట్టే విధానాలను స్వస్తి పలకాలని ఏ తెగులకు ఏ మందు కొట్టాలి అనే విషయంలో అధికారులు రైతులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పంట కాలువల్లో 5 ఏళ్ల కాలంలో పూడిక కూడా తీయని దుస్థితి నెలకొందని అన్ని పంట కాలువల్లో గుర్రపుడెక్క తొలగించాలని ఆదేశించారు. కృష్ణా నదీ నీటిని రాయలసీమకు ఎక్కువ ఉపయోగించి వృధాగా పోయే గోదావరి వరద నీటిని సద్వినియోగం చేసుకుని కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వాలని సిఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:14/07/24

| NAGARAJA SERIES Dr No:2 | SINGAM SERIES Dr No:2 |
|---|---|
| 1st Prize Rs.5000/- NA 770254 | 1st Prize Rs.5000/- SL 402005 |
| 2nd Prize Rs.1000000/- 963218 | 2nd Prize Rs.1000000/- 517336 |
| 3rd Prize Rs.7000/- 36513 | 3rd Prize Rs.7000/- 53414 |
| 4th Prize Rs.3500/- | 4th Prize Rs.3500/- |
| 22038 56585 62183 70380 73367 | 38783 43656 45576 59927 62790 |
| 77025 81432 94556 95160 96761 | 65380 71965 73232 95492 96761 |
| 5th Prize Rs.200/- | 5th Prize Rs.200/- |
| 0291 1667 3486 4384 4651 | 1066 1118 3186 4275 5944 |
| 4799 5080 5178 5383 9541 | 6011 6061 9055 9243 9493 |
| 6th Prize Rs.100/- | 6th Prize Rs.100/- |
| 0149 1142 1852 2450 3190 | 0081 1313 4171 5513 6792 |
| 4065 5776 5842 7887 8077 | 7128 7461 8602 8996 9461 |
| 7th Prize Rs.50/- | 7th Prize Rs.50/- |
| 043 176 200 312 425 | 049 121 285 312 474 |
| 596 636 777 831 980 | 534 677 701 885 953 |
| 8st Prize Rs.100000/- 770254 | 8st Prize Rs.100000/- 402005 |
| 9st Prize Rs. 50000/- 70254 | 9st Prize Rs. 50000/- 02005 |
| 10st Prize Rs. 30000/- 0254 | 10st Prize Rs. 30000/- 2005 |
| 11st Prize Rs. 1000/- 254 | 11st Prize Rs. 1000/- 005 |
| 12st Prize Rs. 100/- 54 | 12st Prize Rs. 100/- 05 |
| 13st Prize Rs. 10/- 4 | 13st Prize Rs. 10/- 5 |

DrawDate on:14/07/24

| KUIL SERIES Dr No:2 | ROSA SERIES Dr No:2 |
|---|---|
| 1st Prize Rs.5000/- LE 317832 | 1st Prize Rs.5000/- TE 449655 |
| 2nd Prize Rs.1000000/- 751187 | 2nd Prize Rs.1000000/- 864854 |
| 3rd Prize Rs.7000/- 46112 | 3rd Prize Rs.7000/- 77677 |
| 4th Prize Rs.3500/- | 4th Prize Rs.3500/- |
| 02600 06974 16780 17816 26658 | 11323 15760 23293 36802 39406 |
| 33391 54243 63036 67429 86024 | 48965 50557 62745 70496 73878 |
| 5th Prize Rs.200/- | 5th Prize Rs.200/- |
| 1105 1998 2463 2552 2734 | 0740 1290 2325 4349 5002 |
| 4604 4817 7404 7726 8473 | 5080 7125 7203 8232 9608 |
| 6th Prize Rs.100/- | 6th Prize Rs.100/- |
| 1909 3654 5763 5767 6336 | 0291 2590 4126 4752 5905 |
| 6350 6452 8063 9212 9967 | 7026 7380 8063 8910 9868 |
| 7th Prize Rs.50/- | 7th Prize Rs.50/- |
| 047 160 242 351 477 | 013 147 298 333 464 |
| 563 655 733 850 936 | 526 665 728 898 945 |
| 8st Prize Rs.100000/- 317832 | 8st Prize Rs.100000/- 449655 |
| 9st Prize Rs. 50000/- 17832 | 9st Prize Rs. 50000/- 49655 |
| 10st Prize Rs. 30000/- 7832 | 10st Prize Rs. 30000/- 9655 |
| 11st Prize Rs. 1000/- 832 | 11st Prize Rs. 1000/- 655 |
| 12st Prize Rs. 100/- 32 | 12st Prize Rs. 100/- 55 |
| 13st Prize Rs. 10/- 2 | 13st Prize Rs. 10/- 5 |

DrawDate on:14/07/24

| DEAR SERIES Dr No:2 | ABBLE SERIES Dr No:2 |
|---|---|
| 1st Prize Rs.5000/- AL 396300 | 1st Prize Rs.5000/- GG 770973 |
| 2nd Prize Rs.1000000/- 627198 | 2nd Prize Rs.1000000/- 435306 |
| 3rd Prize Rs.7000/- 58591 | 3rd Prize Rs.7000/- 69170 |
| 4th Prize Rs.3500/- | 4th Prize Rs.3500/- |
| 19267 27881 28451 30016 31979 | 10120 13164 19921 22817 32677 |
| 35636 41087 52378 82755 98895 | 38412 58939 65610 90399 90806 |
| 5th Prize Rs.200/- | 5th Prize Rs.200/- |
| 0391 2405 2505 2732 3650 | 0679 1991 2322 4803 5449 |
| 5647 7117 7477 7869 8055 | 5653 6018 6598 7258 7650 |
| 6th Prize Rs.100/- | 6th Prize Rs.100/- |
| 0461 0479 1132 2323 3674 | 0698 0742 1204 1776 3144 |
| 5768 6893 7209 7809 8130 | 5963 6740 7475 8395 9895 |
| 7th Prize Rs.50/- | 7th Prize Rs.50/- |
| 035 185 215 356 498 | 070 187 231 370 471 |
| 538 675 738 842 925 | 527 659 719 893 938 |
| 8st Prize Rs.100000/- 396300 | 8st Prize Rs.100000/- 770973 |
| 9st Prize Rs. 50000/- 96300 | 9st Prize Rs. 50000/- 70973 |
| 10st Prize Rs. 30000/- 6300 | 10st Prize Rs. 30000/- 0973 |
| 11st Prize Rs. 1000/- 300 | 11st Prize Rs. 1000/- 973 |
| 12st Prize Rs. 100/- 00 | 12st Prize Rs. 100/- 73 |
| 13st Prize Rs. 10/- 0 | 13st Prize Rs. 10/- 3 |

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:14/07/24

| THANGAM SERIES Dr No:2 | NALLANERAM SERIES Dr No:2 |
|---|---|
| 1st Prize Rs.100000/- 316382 | 1st Prize Rs.100000/- 984828 |
| 2nd Prize Rs.7000/- 74761 | 2nd Prize Rs.7000/- 50023 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05649 23015 29363 36154 57287 | 15097 32242 39052 51269 52190 |
| 86386 89048 92386 92621 96450 | 53001 71939 84752 95872 99261 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0701 0830 1072 1365 1439 | 0683 1135 2249 3364 3808 |
| 2936 5177 5619 5943 7028 | 3911 5214 6594 7904 8757 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0899 2075 2130 3892 4767 | 1588 4616 4640 6037 6445 |
| 4837 5392 7449 8448 8888 | 6543 7876 9284 9377 9793 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 035 167 259 311 447 | 085 118 237 307 498 |
| 548 660 733 836 979 | 593 619 706 821 910 |

DrawDate on:14/07/24

| KUMARAN SERIES Dr No:2 | VISHNU SERIES Dr No:2 |
|---|---|
| 1st Prize Rs.100000/- 544481 | 1st Prize Rs.100000/- 168519 |
| 2nd Prize Rs.7000/- 57435 | 2nd Prize Rs.7000/- 42949 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03087 03693 11193 25658 29033 | 04123 19084 27152 37260 40784 |
| 45166 45453 70920 84349 84368 | 69611 74472 78393 83169 88610 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1913 1949 3727 4192 4902 | 0591 0672 2095 2588 2806 |
| 5303 5461 6741 8382 9932 | 3777 4271 4318 6966 7164 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0256 0732 1888 3951 4119 | 0655 1782 2148 2557 3574 |
| 4276 5074 5729 9224 9801 | 3978 5153 5220 6761 9604 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 075 116 277 357 480 | 047 131 294 328 422 |
| 573 618 704 865 990 | 511 691 779 847 979 |

DrawDate on:14/07/24

| SWARNALAXMI SERIES Dr No:2 | LION SERIES Dr No:2 |
|---|---|
| 1st Prize Rs.100000/- 454260 | 1st Prize Rs.100000/- 386975 |
| 2nd Prize Rs.7000/- 65991 | 2nd Prize Rs.7000/- 42923 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19523 21313 21800 32918 43353 | 18403 29622 31884 42297 53644 |
| 54960 76470 87213 87833 98590 | 64707 75159 86396 97312 97749 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1255 1913 5226 5354 6057 | 0192 0404 2637 3308 3403 |
| 6197 7687 7819 8145 9942 | 3925 3955 6923 7867 8515 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0215 1177 1680 1848 3832 | 1242 3311 3559 3645 4021 |
| 4349 4926 5076 5887 9712 | 4861 5144 6291 7425 9186 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 064 188 244 315 405 | 044 182 205 395 412 |
| 538 645 777 869 970 | 543 699 758 809 950 |

# వంద రోజుల ప్రణాళిక



ఆదివారం మీడియాతో డిజిపి ద్వారకా తిరుమలరావు

>>వుండాలని కాణిపాకం స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్ర డిజిపి సీహెచ్ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఆదివారం ఆయన కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను డిజిపిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి రాష్ట్రంలో నేరపరిశోధన, శాంతి భద్రతలు, ఆలయాలకు భద్రత, ప్రజలకు భద్రత కల్పించే విషయంలో చర్యలు తీసుకునేందుకు ఎస్పీలతో సమీక్షించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నూతన ఎస్పీలను నియమించడం జరిగిందని తెలిపారు.వారికందరికి దిశా నిర్దేశం చేసి సరైన పద్దతిలో చట్టాలను గౌరవిస్తూ ఇంతకు ముందు ఎప్పుడైనా చిన్నచిన్న పొరబాట్లు జరిగినా ఇకపై అలాంటివి జరుగకుండా చూడాలని, అలాగే ఇంతకు ముందు ఎక్కడైనా చర్యలు తీసుకోని కేసుల్లో చర్యలు తీసుకోవాలని, ప్రజలకు జవాబుదారితనంగా వుండాలని, సమాజానికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు ఇవ్వాలని దిశా నిర్ధేశం చేసినట్లు తెలిపారు.ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి ఇంతకు ముందు కూడా టాస్క్‌ఫోర్స్ పెట్టామని అయితే గత కొంత కాలంగా ఈఫోర్స్ స్థబ్దుగా వుందని దీన్ని మరింత బలోపేతం చేసి ఎర్రచందనం అక్రమరావాణాను అరికడతామని డిజిపి తెలిపారు.

అలాగే రాష్ట్రంలో గంజాయి పూర్తి స్థాయిలో నిర్మూలనకు వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేసి వంద రోజుల్లో ఈ సమస్యను ఒక కొలిక్కి తీసుకురానున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరలో యాంటి నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అలాగే గంజాయి నిర్మూలనపై నిరంతరం చర్యలు వుంటాయని చెప్పారు. ఇదిలా వుండగా రాష్ట్రంలో ఏపార్టీ వారైనా ఎవరైనా సరే దాడులు చేయడం, తప్పులు చేయడం ఒప్పుకోమని డిజిపి ద్వారకా తిరుమలరావు హెచ్చరించారు. ఒకరిపై ఒకరు దాడులు చేయడం కరెక్ట్ కాదు, ఇంతకు ముందు చేసింది కరెక్ట్ కాదు ఇప్పుడు చేసేది కరెక్ట్ కాదు దానికి సంబందించి అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో దిశ చట్టం అమలు కావడం లేదని అన్నారు. ఇంతకు ముందు దిశ చట్టంకు సంబంధించి అసెంబ్లీలో పాస్ అయి కేంద్రానికి అనుమతి కోసం వెళ్లిందని అక్కడ నుండి అనుమతి ఇంత వరకు రాలేదని దిశ చట్టమే లేనపుడు దిశ పోలీసు స్టేషన్‌లకు నామకరణం మారుతుందని చెప్పారు. ఈవిలేకరుల సమావేశంలో రేంజ్ డిఐజి డాక్టర్ షిమోషి బాజ్పేయి, చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు, అడిషన్ ఎస్పీ అరీపుల్లా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇక జనసేన మరింత పటిష్టం

### 18 నుంచి 10 రోజులు భారీగా సభ్యత్వ నమోదు: డి.సిఎం పవన్

**విజయవాడ. జులై14, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత శక్తివంతమైన దిశలో జనసేనపార్టీని పటిష్టం చేసుకోవాలని ఆ పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.పార్టీ ఎన్డీఏ కూటమిలో భాగంగా అధికారంలోకి వస్తేనే సరిపోదని,ప్రజల్లో మరింతగా బలపడాలన్నారు.దీని వలన మనం ప్రజలకు అత్యంత దగ్గరగా వెళ్లి సేవలు అందించకలుగుతామన్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ పరంగా కొన్ని కీలకనిర్ణయాలు తీసుకుంది. జనసేన ఇప్పుడు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సిద్ధం అవుతోంది. ఈ నెల 18 నుంచి జనసేన క్రియాశీలక సభ్యత్వ మహాయజ్ఞం ఉంటుందని 10 రోజులపాటు ఈ నాల్గో విడత సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఆ పార్టీ ప్రకటించింది. ఆ దిశలో పవన్ కల్యాణ్ జిల్లాలవారిగా పార్టీక్యాడర్‌తో వర్చువల్‌గా మాట్లాడుతున్నారు.ఈనేపథ్యంలోఒక్కో నియోజకవర్గంలో 50 మంది వాలంటీర్లతో నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.ఈ



నేపథ్యంలో సమష్టిగా పవన్ కల్యాణ్ ఆశయ సాధనకోసం పనిచేద్దాం అంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నాయకులతో జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ టెలీకాన్ఫరెన్స్‌లో స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్‌రేటుతో జాతీయ స్థాయిలో చర్చించు కునే విధంగా పార్టీ విజయం సాధించడానికి అంతాసమిష్టిగా కష్టపడ్డాం అన్నారు. ఈ నెల 18 నుంచి ప్రారంభంకానున్న సభ్యత్వ నమోదులో 9 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలనేది లక్ష్యం అన్నారు.

## చంద్రబాబు భేటీ

>> పేర్కొన్నారు. ఈ భేటీలో కేంద్ర విమానయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన నాయుడు, మహారాష్ట్ర పీడబ్ల్యూడీ మంత్రి భుసే షిండే తనయుడు ఎంపీ శ్రీకాంత్‌షిండే ఉన్నారు.ఇరు రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి,డిజిటల్‌రంగంలో అవకాశాల విస్తరణ తదితరంశాలపైన చర్చించినట్లు కీలకసమాచారం టిడిపి,శివసేన(షిండేవర్గం) పార్టీలు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నాయి. ఉభయరాష్ట్రాల సిఎంల నడుమ ఇరిగేషన్‌అంశాల పైనా చర్చజరిగినట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 15-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
నవమి రా.7.19,
స్వాతి రా.12.29
వర్జ్యం ఉ.4.15-6.01
దు.మ.12.48-1.40
2) మ.3.25-4.17
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**వృషభం :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మిథునం:** విద్యార్థులకు అనుకూల ఫలితాలు పొందుతారు. సంఘ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం:** కొత్త విషయాలు గ్రహిస్తారు. సంఘంలో పరపతి పెరుగుతుంది.

**సింహం:** నూతన వ్యక్తులు పరిచయమై సాయం అందిస్తారు. దీర్ఘ సమస్యల నుండి బయటపడతారు.

**కన్య :** దూరపు బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు:** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో విజయం సాధిస్తారు. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:**పనుల్లో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత అనుకూలంగా వుండును.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోలవరం నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేయాలి

## సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

## ఈ ప్రాజెక్టు పరిస్థితి మేడిగడ్డలా మారుతుందేమో,విజయవాడలో పోలవరం శ్వేతపత్రంపై సెమినార్‌లో పలువురు కీలక వ్యాఖ్యలు



**విజయవాడ,జులై 14,ప్రభాతవార్తప్రతినిధి:** దీర్ఘకాలిక ప్రణాళిక లేకుండా ముందుకు వెళ్తే పోలవరం ప్రాజెక్టు ఇప్పట్లో పూర్తి కాదని సీపీఎం పోలిటీబ్యూరో సభ్యులు బివి రాఘవులు స్పష్టం చేసారు.పోలవరంపై నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేయాలన్నారు. తెలంగాణాలో మెడిగడ్డలో జరిగిన పరిస్థితి పోలవరానికి రాకూడదన్నారు.పోలవరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రం పూర్తి తప్పుల తడకగా ఉందని వ్యాఖ్యానించారు.గతంలో తాము దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డితో మేము నేరుగా 50 ఏళ్ళకు సైతం ప్రాజెక్టు పూర్తి చేయలేరని చెప్పామన్నారు. రాజకీయాల్లో ఎవ్వరున్నా పోలవరం ప్రాజెక్టు విషయంలో ధీర్ఘకాలిక ప్రణాళిక అవసరమన్నారు.విజయవాడలోని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో పోలవరంపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంపై సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశంలో బివి రాఘవులు మాట్లాడుతూ ప్రాజెక్టులో మనుష్యులకు మొదటి ప్రాధాన్యత,నీటికి రెండో ప్రాధాన్యత, ప్రాజెక్ట్‌కు మూడో ప్రాధాన్యత ఉండాలన్నారు.గిరిజనులను మనుషులుగా చూడటం లేదన్నారు.పట్టి సీమ కాల్వలకు పోయిన భూములకు ఎకరానికి రూ.38లక్షలు ఇచ్చిన వాళ్ళు గిరిజనులకు ముష్టివేస్తున్నారని ఆరోపించారు.రాజధానికి భూమి ఇచ్చిన వారికి ప్లాట్ డెవలప్ చేసి ఇచ్చారు.గిరిజనులకు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.2026 నాటివకి 1వ దశలో 12వేల కుటుంబాలకు, 25వేల కుటుంబాలకు పాత పద్దతిలో కాకుండా మిగిలిన చోట్ల ఇచ్చే విధంగా నష్టపరిహారం ఇవ్వాలన్నారు.నష్టపరిహారంపై అనుభవజ్ఞులైన వారితో కమిటీ వేసి విధి, విధానాలను రూపొందించించి ఇవ్వాలన్నారు .గిరిజన వినాశక ప్రాజెక్టుగా ఉండాలో.మానవ ప్రయోజన ప్రాజెక్టుగా ఉండాలో చంద్రబాబు నిర్ణయించుకోవాలన్నారు. పోలవరం భూమి కాదు,చరిత్ర ,ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలో ఆదివాసీలు లేరు,వారి చరిత్రకు విలువ ఇవ్వలేదని ప్రఖ్యాత పాత్రికేయురాలు, పరిశోధకురాలు ఆర్,ఉమామహేశ్వరి ఆరోపించారు. ఆమె"ఆదివాసుల జల సమాధి పోలవరం" పరిశోధత్మాక సిద్దాంత రచన చేసి సంచలనం సృష్టించారు.సెమినార్‌లో ఆమె మాట్లాడుతూ జర్నలిస్టుగా పోలవరం నిర్వాశితుల బాధలను తాను దగ్గరుండి చూసి,డాక్యుమెంట్ చేసానన్నారు.పోలవరం బాధితులకు కుడా ఒక ఇతిహాసం,గుర్తింపు ఉందన్నారు.పాలకులు మాత్రం ఇవేవి పట్టించుకోలేదన్నారు.గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను హైదరాబాద్‌లో జర్నలిస్టుగా ఉన్నానన్నారు. మేకలను బ్యాన్ చేసిన సీఎం చంద్రబాబు అని గుర్తు చేసారు. భూమిపై గడ్డినంతా హరించివేయడానికి మేకలే కారణమంటూ వాటిని నిషేదించిన సీఎం, పీఎంలు మనకు ఉండటం శోచనీయమన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తప్పులతడక శ్వేత పత్రంతో సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్వాశితులకు అన్యాయం చేయాలనుకుంటున్నారన్నారు.

# వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను కాపాడతాం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.జులై 14,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, అబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మైనార్టీ లందరూ ఐకమత్యంగా మెలగాలన్నారు. వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, అబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం మచిలీపట్టణం రాజపేటలో ఉన్న బిస్మిల్లా ఖాన్ షాదీఖానాలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొహరం పండుగ సందర్భంగా 123 మంది ఆస్థానాలు ముజావర్లకు ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున బ్యాంకు చెక్కులను మంత్రి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మొహరం పండుగ




షియా ముస్లిం సోదరులకు ఆర్థిక చేయూతను అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర,ఎంపీ వల్లభనేని బాలశౌరి

దేవునికి నివాళులర్పించే కార్యక్రమమని, 40 రోజులు పైగా దు:ఖ దినాలుగా దీక్ష పూని కర్బలా మైదానంలో జరిగిన త్యాగాలకు ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా షియా సోదరులు ఈ కార్యక్రమం జరుపుకుంటున్నారన్నారు. హైదరాబాద్ తర్వాత మచిలీపట్నంలోనే ఈ కార్యక్రమం ఎంతో బాగా చేస్తారని ముస్లింలందరూ ఐకమత్యంగా మెలగాలని, వారికి ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మైనార్టీలకు అత్యంత పక్షపాతి ఏపీ చంద్రబాబు అన్నారు.ఎన్నికల్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎటువంటి హామీలనైతే ఇచ్చామో వాటిని కార్యచరణలో పెడతామన్నారు.కేంద్ర ప్రభుత్వం మైనార్టీల ప్రయోజనాలకు ఎన్నో చర్యలు చేపడుతుందని ఎంపీ వల్లభనేని శౌరి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షమీ ఉన్నిసా, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, ముస్లిం సోదరులు రషీద్ హుస్సేన్, ఇలియాస్ భాష,షేక్ అమీర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# విజయనగరం జిల్లాలో పసికందుపై అత్యాచారం

## పోక్సో కేసు కింద నిందితుడు అరెస్టు

**రామభద్రపురం (విజయనగరం జిల్లా), జులై 14 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలో దారుణం జరిగింది. మండలంలోని జీలికవలస గ్రామంలో అమానుషమైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముక్కుపచ్చలారని ఆరు నెలల పసికందుపై అత్యాచారం చేసిన సంఘటన వెలుగు చూసింది. జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. కొండకెంగువ పంచాయతీ జీలికవలస గ్రామానికి చెందిన ఆరు నెలల పసికందుపై వరుసకు చిన తాత అయిన వ్యక్తి అత్యాచారం చేశాడని డీఎస్పీ శ్రీనివాసరావు చెబుతూ సంఘటనకు సంబంధించిన అంశాలను వివరించారు. జన్నివలస పంచాయతీ నేరళ్ళ వలస గ్రామానికి చెందిన బోయిన ఎరకన్న దొర (40) చుట్టరికానికి జీలికవలస గ్రామానికి వచ్చాడు. శనివారం పసికందుకు తల్లి స్నానం చేయించి ఉయ్యాలలో వేసింది. అనంతరం పసికందు తల్లి నిత్యావసరాలు కొనేందుకు వెళ్ళింది. ఆ సమ



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు

యంలో ఇంట్లోనే ఉన్న ఎరకన్న ఉయ్యాలలో ఉన్న పసికందును బయటకు తీసి అత్యాచారానికి ఒడిగట్టాడు.

పసికందు తల్లి వెంటనే గ్రామస్తుల సహకారంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వచ్చి విషయాన్ని తెలియచేసింది. పోలీసులు తొలుత పసికందును ప్రాథమిక చికిత్స కోసం బాడంగి పీహెచ్‌సీకి అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయనగరంలోని ఘోషాసుపత్రికి తరలించారు. దుర్ఘటనకు పాల్పడిన ఎరకన్నపై పోక్సో కేసు నమోదు చేశామని డీఎస్పీ శ్రీనివాసరావు వివరించారు. అంతేకాకుండా ఆదివారం ఉదయం ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు నేరెళ్ళవలస వెళ్ళి ఎరకన్నను అదుపులోకి తీసుకున్నారని, అతడిని సోమవారం కోర్టులో ప్రవేశపెడతామని డీఎస్పీ చెప్పారు. బొబ్బిలి గ్రామీణ సీఐ బి.తిరుమలరావు, ఎస్ఐ జ్ఞాన ప్రసాద్, ఏఎస్ఐ అప్పారావు, ఇతర పోలీసు సిబ్బంది నాగార్జున, లీల కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

**ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

రామభద్రపురం మండలంలో జరిగిన అమానుష సంఘటనపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆమె ఆదివారం మధ్యాహ్నం విజయనగరం వచ్చి ఘోషాసుపత్రిలో పసికందు కుటుంబాన్ని పరామర్శించారు. పసికందుకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఫాస్ట్ ట్రాక్‌కోర్టు ఏర్పాటు చేసి నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని ఆమె స్పష్టం చేశారు.

**నిందితుడిని కఠినంగా శిక్షించాలి: హోమ్ మంత్రి వంగలపూడి అనిత**

విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలో జరిగిన సంఘటనపై హోమ్ మంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన వివరాలను ఆమె సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇదే సంఘటనకు సంబంధించి విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజుతో పాటు అధికారులతో కూడా అనిత మాట్లాడారు. నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసు అధికారులను ఆదేశించారు.

# సత్యసాయి పేరుతోనే జిల్లా కేంద్రంగా హిందూపురం

## త్వరలో సిఎంతో మాట్లాడతా: ఎమ్మెల్యే బాలయ్య



విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ చేస్తున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం, జులై 14 ప్రభాతవార్త :** హిందూపురంను జిల్లా కేంద్రంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడుతానని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వెల్లడించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో ఒక రోజు పర్యటన నిమిత్తం ఆదివారం బాలయ్య ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు బాల య్య స్పందిస్తూ అందరి అభిప్రాయం హిం దూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని వుంద న్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీసత్యసాయి పేరుతోనే జిల్లా కేంద్రంగా హిందూపురాన్ని చేస్తా మన్నారు. ఈ అంశంపై బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతున్న సమయంలో పక్కనే వున్న ఎంపి పార్థసారధి అడ్డు తగిలారు. పార్థ మాట్లాడుతూ ఈ విషయంపై జిల్లాలోని అందరూ ఎమ్మెల్యేలతో, ముఖ్యమంత్రితో కూర్చుని మాట్లా డాల్సి వుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి కేవలం వంద రోజులు కూడా కాలేదని రాష్ట్రంలో ఎన్నో ముఖ్యమైన సమస్యల పరిష్కా రం చేయాల్సి వుందన్నారు. అంతకు ముందు టిడ్కో ఇళ్ల కోసం ప్రత్యేకంగా నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే బాల య్య భూమిపూజ చేశారు. దాదాపు 3.50 కోట్ల తో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు విద్యుత్‌శాఖ ఎస్ఇ సురేంద్ర, స్థానిక ఇఇ భూపతి తెలిపారు.



# గంగానమ్మ తల్లి ఆలయంలో మంత్రి లోకేష్ దంపతుల పూజలు

**మంగళగిరి,జులై 14,ప్రభాతవార్త :** తాడేపల్లిలోని గంగానమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ దంపతులు పాల్గొన్నారు.లోకేష్,బ్రాహ్మణీలకు ఆలయ కమిటీ పెద్దలు ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి లోకేష్ దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ..సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుతూ ప్రతిఏటా ఆషాడమాసంలో గంగానమ మ్మతల్లి ఉత్సవాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. తాడేపల్లికి చెందిన సీనియర్ నేత దొంతిరెడ్డి సాంబిరెడ్డి నేతృత్వంలో ఇటీవల ఆలయాన్ని పున:నిర్మాణాన్ని చేపట్టారు. ఆలయ పునరి ్నర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన సీనియర్ నేత దొంతిరెడ్డి సాంబిరెడ్డి కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయాభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, టిడిపి తాడేపల్లి టౌన్ అధ్యక్షుడు వల్ల భనేని వెంకట్రావు, టిడిపి, జనసేన, బిజేపి నియోజకవర్గ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# పశువుల షెడ్ల నిర్మాణానికి 90%, గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్లకు 70% రాయితీ

## పెంపకందారులకు రూ. 2.07 లక్షల వరకు లబ్ధి

**విజయవాడ.జులై 14,ప్రభాతవార్తప్రతినిధి:** పశువుల షెడ్ల నిర్మాణానికి 90% రాయితీ ఇవ్వాలనీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గొర్రెలు, మేకలు, కోళ్లకు షెడ్లు నిర్మించుకుంటే 70% రాయితీ ఇస్తుంది. యూనిట్‌కు గరిష్ఠంగా రూ.60,900 నుంచి రూ.2,07,000 వరకు పెంపకందారులకు లబ్ధి చేకూరనుంది. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద దీన్ని అమలు చేయనుంది.

2014- 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గోకులం పేరుతో అమలైన పథకం అమలైంది. గత ప్రభుత్వంఅధికారంలోకి వచ్చాక దీన్ని నిలిపివేసారు. అప్పటికే షెడ్లు నిర్మించుకున్న రైతులకు రాయితీ సొమ్ము చెల్లించకపోవడం తీవ్ర వివాదస్పదంగా మారింది.అధికారంలోకి వచ్చాక గోకులం అమలు చేస్తామని ప్రజాగళం మ్యానిఫెస్టోలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే షెడ్ల నిర్మాణానికి రాయితీ ఇస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి కన్నబాబు ఉత్తర్వులు, మార్గదర్శకాలు విడుదల చేశారు. ఇందు సంబంధించిన వివరాలను వ్యవసాయశాఖ మంత్రి కార్యాలయం ఇప్పుడు విడుదల చేసింది. రాయితీపై పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు షెడ్లు నిర్మించు కునేందుకు అర్హులకు ప్రోత్సాహం కల్పిస్తామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ పేదల జీవనోపాధిని మెరుగు పరిచేందుకు ఈ పథకం దోహదపడుతుం దన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ అమలు చేస్తామని వివరించారు.

# తిరుమల సమాచారం



## సామాన్యభక్తులకు సత్వర దర్శనం చేయించండి

### వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### తిరుమలలో ఏపి సిఎస్ నీరబ్‌కుమార్‌ప్రసాద్

**తిరుమల,జులై14ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు స్వతరం సంతృప్తికర దర్శనం చేయించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్‌ప్రసాద్ టిటిడి అధికారులకు సూచించారు. సామాన్యభక్తులు సంతోషంగా స్వామి వారిని చూశామనే అభిప్రాయం వ్యక్తం చేయాలన్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో నీరబ్‌కుమార్‌ప్రసాద్‌తొలిసారిగా తిరుమలకు వచ్చారు.

ఆదివారం వేకువజామున కుటుం బంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాధ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జెఇఒ గౌతమి స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం వేదపం డితుల వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పోలీసు ప్రతిష్టను ఇనుమడింపజేస్తా

### సవాళ్లు ఎదుర్కొనేలా నైపుణ్యం మెరుగు

### శ్రీవారి దర్శనంలో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ పోలీసు ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసేలా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తామని, సవాళ్ళను ఎదుర్కొనేలా సమర్ధవంతంగా విధులు నిర్వహించే అవకాశం కల్పిస్తామని రాష్ట్ర డిజిపి సిహెచ్ ద్వారకాతిరుమలరావు పేర్కొన్నారు. పోలీసులు నైపుణ్యం పెంపొందించుకుని పనితీరును మెరుగుపరచుకునేలా చూస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలో పోలీసుల నియామకాలు చేపడతామని, క్షేత్రస్థాయిలో బేసిక్‌పోలీసింగ్ అమలుచేస్తామన్నారు. బాలికలు, మహిళలపట్ల అఘాయిత్యాలను కట్టడి చేస్తామని ,నేరస్తులపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త చట్టాలపై పోలీసులుఅవగాహన కల్పించుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించుకుంటూ, ప్రజలకు అన్ని విధాలా మంచిచేసేందుకు పోలీసులుపనిచేస్తారన్నారు. రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా ఆదివారం వేకువజామున రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు దంపతులు తిరుమల ఆలయంవద్దకు చేరుకున్నారు. ఆలయం వద్ద బదిలీ అయిన టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, తిరుమల డిఎస్పీ శ్రీనివాసాచారి, టిటిడి విఎస్ఒ నంద కిశోర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వేకువజామున సుప్రభాతసేవలో స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రం బహుకరించారు.



## టిటిడిలో నాణ్యతాప్రమాణాలు దిగజారాయి


### ఐదేళ్ల అరాచకపాలన అంతమైంది

### ప్రజాపాలన చంద్రబాబుతో మొదలు: అమరావతి జెఎసి

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో నాణ్యతా ప్రమాణాలు దిగజారాయని, నాణ్యత మెరుగుపరచుకోవాలని అమరావతి జెఎసి కన్వీనర్ పువ్వాడసుధాకర్‌రావు, అరుణ, శివకుమారి, సురేష్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో గత ఐదేళ్ళ అరాచకపాలన అంతమైందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రజాపాలన మొదలైందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధిని కాంక్షించి సంక్షేమం చేపట్టే దిశగా పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు ఉండటం రాష్ట్రప్రజలు ఆకాంక్షల మేరకు పాలన సాగుతుందన్నారు. న్యాయస్థానం నుండి దేవస్థానం ర్యాలీ చేపట్టినా దానికి గత ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం రావడంతో అమరావతి కాపాడుకు న్నామన్నారు. అమరావతి జెఎసి సభ్యులు కలసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రసాదాల నాణ్యత మెరుగుపరచాలి: కడప ఎమ్మెల్యే మాధవి

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ దేవాలయం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గత ప్రభుత్వ విధానాలనే అధికారులు కొనసాగిస్తున్నారని, స్వామివారికి నివేదించే నైవేద్యప్రసాదాల నాణ్యత తీసికట్టుగా ఉందని కడప ఎమ్మెల్యే మాధవి అసహనం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ళలో చేసిన తప్పులను చేయొద్దని అన్నారు. టిటిడిలో అధికారులు పనితీరులో మార్పుతెచ్చుకోవాలని, సామాన్య భక్తులకు సంతృప్తి దర్శనం చేయించాలని ఆమె సూచించారు. దేవునికి సమర్పించే నైవేద్యాల ప్రసాదాలనాణ్యతను మెరుగుపరచాలని ఆమె కోరారు. భక్తులకు అందిస్తున్న ప్రసాదాలు స్వయంగా తాను చూడటంతో బాధ కలిగించిందన్నారు. భక్తులకు సేవలందించడంపై టిటిడి అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఇదే విష



యాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళతానని ఆమె అన్నారు. కుటుంబంతో కలసి ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఆమె విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.తీర్థప్రసాదాలు అందజేశారు.

# వార్త

కొంత మంది గొప్పవారుగా పుడతారు.
కొంత మంది గొప్పతనాన్ని సాధిస్తారు.

-షేక్స్పియర్

## ట్రంప్‌పై కాల్పులు..


కాల్పుల మోతతో మరోసారి అగ్రరాజ్యం అమెరికా వణికిపోయింది. సాక్షాత్తూ అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పైనే ఈ కాల్పులు జరిగాయి. రాజకీయ కుట్రలోభాగమా?లేక ఆగంతకుల దుశ్చర్యలా? సొంతపార్టీలోనే చాపకింద నీరులా అమలు చేసిన వ్యూహమా అనేది పక్కనపెడితే ముప్పిరిగొంటున్న సందేహాలకు ఇప్పటికిప్పుడు అమెరికా నిఘా వేగులవద్ద కూడా సమాచారంలేదు. అగ్రరాజ్యంలో తుపాకీ సంస్కృతి పేట్రేగిపోతున్నదనడానికి ట్రంప్‌పై జరిగిన కాల్పులు ప్రత్యక్ష ఉదాహరణ.పైగా కాల్పులకు తెగబడింది 24ఏళ్ల కుర్రాడు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తున్న సమయంలోనే వేదికకు ఎదురుగా ఉన్న భవనం పైనుంచి గురిపెట్టి ఆగంతకుడు కాల్పులు జరిపాడు. అయితే సీక్రెట్ సర్వీస్ ఆపరేషన్‌లో దుండగుడు హతం అయ్యాడు. అసలు అధ్యక్ష ఎన్నికల్లోనే ఈ కాల్పుల ఘటనలు ఎందుకు వస్తున్నాయనేందుకు ఎఫ్‌బిఐ ఇపుడు రాజకీయ కోణం నుంచి కూడా దర్యాప్తు చేపడుతోంది. ప్రపంచదేశాలను తీవ్ర కలవరపాటుకు గురిచేసిన ఈఘటనలో ట్రంప్ చెవిమీదుగా దూసుకుపోవడంతో రక్తస్రావంతో మాజీ అధ్యక్షుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగారు. వాస్తవానికి అమెరికాలో ఈ కాల్పుల ఘటనలు కొత్తేమీ కాదు అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కూడా ఈ కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. అందులోనూ అధ్యక్ష అభ్యర్థులు,మాజీలు, గవర్నర్లు వంటి ప్రముఖులే టార్గెట్‌గా జరిగాయి. 1776లో అమెరికాకు స్వాతంత్ర్యం లభించింది. అప్పటినుంచి నేటివరకూ కూడా ఈ కాల్పుల ముప్పునుంచి నేతలు అధిగమించలేకపోతున్నారు. ప్రైవేటు సైన్యం కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకుంటున్నప్పటికీ సైలన్సర్ గనల్‌లతో దుండగులు తమ ఆపరేషన్ కానిచ్చేస్తున్నారు. అమెరికా తొలిఅధ్యక్షుడు అబ్రహం లింకన్ 1865లో రాజకీయ హింసకు బలైన అధ్యక్షుల్లో మొదటివారు. నల్లజాతీయుల హక్కులకోసం మద్దతుగా నిలవడం వల్లనే ఆయన్ను శ్వేతజాతీయులు హత్యచేసారని ఇప్పటికీ చెపుతారు. అదేవిధంగా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆరునెలల్లోనే గార్ఫీల్డ్ హత్యకు లోనయ్యారు. అమెరికా 20వ అధ్యక్షుడుగా ఆయన శ్వేతసౌధంలోకి ప్రవే శించిన స్వల్పకాలంలనే అంటే 1881 జులై 2న రైల్వేస్టే షన్‌కు వెళుతున్న సమయంలో దుండగులు కాల్పులు జరిపాడు. వైట్‌హౌస్‌లో చికిత్సలో ఉండగానే ఆయన కన్నుమూసారు. అదేవిధంగా 25వ అధ్యక్షుడు మెక్‌కిన్లే కూడా తుపాకీ గుళ్లకే బలైపోయారు. సామాన్యులతో కర చాలనం చేస్తున్న సమయంలో జరిగిన కాల్పుల్లో రెండు బుల్లెట్లు ఆయన ఛాతిలోకి దూసుకుపోవడంతో ఆయన చనిపోయారు. ఇక 35వ అధ్యక్షుడుగా వచ్చిన జాన్ ఎఫ్ కెన్నడీ కూడా బుల్లెట్లకే నేలకొరిగారు. డెమొక్రటిక్ అధ్యక్ష అభ్యర్థిగా తన అభ్యర్థిత్వం ప్రకటన జరగ్గానే ఆయన ఉత్సాహపూరిత ప్రచారంతోప్రజలను ఆకర్షించారు. దీనితో ఆయనపై అమెరికన్లకు నమ్మకం పెరిగింది. కాలిఫోర్నియాలోని అంబాసిడర్ హోటల్‌లో కెన్నడీపై కాల్పులు జరపడంతో ఆయన చనిపోయారు. శ్వేతజాతీయుల దురహంకారమని కొందరు, రాజకీయ హింసలో భాగంగానే ప్రత్యర్థులు అమలుచేసిన కుట్రలుగా అమెరికా చరిత్రలో నిలిచిపోయాయి. అంతేకాకుండా అలబామా గవర్నర్ జార్జ్‌వాలెస్ పైనా కాల్పులు జరిపారు. అధ్యక్ష అభ్యర్థిగా వచ్చిన కొద్దిరోజులకే మేరీలాండ్ షాపింగ్ సెంటర్‌లో ప్రచారంలో ఉండగానే జరిగిన కాల్పుల్లో గాయపడ్డారు. అయితే జీవితాంతం పక్షవాతంతోనే సతమతం అయ్యారు. అమెరికా మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ కూడా కాల్పులకు గురయినవారే. వాషింగ్టన్ హిల్టన్‌లో బసచేసి ఆ తర్వాత తన లిమోసిన్ ప్రాంతానికి తిరిగి వస్తుండగా దుండగులు కాల్పులుజరిపారు. తీవ్రంగా గాయపడినప్పటికీ రీగన్ బయటపడగలిగారు. అమెరికాలో విచ్చల విడిగా పెరిగిపోతున్న తుపాకీ సంస్కృతి కూడా ఈ సంఘటనలకు మూలం అనే చెప్పాలి. వ్యక్తిగత రక్షణ, ఆత్మరక్షణకోసం అమెరికాలో గన్‌లైసెన్సులు విశృంఖలంగా జారీ అయ్యాయి. ఈ గన్‌కల్చర్‌కు అమెరికాలో పలువురు ప్రవాస భారతీయులు కూడా బలయ్యారు. బైడెన్ హయాంలో కొంతవరకూ ఈ విచ్చలవిడిగా లైసెన్సులు జారీచేయడంపై సమీక్ష జరిగినా సంస్కృతిని మాత్రం కట్టడి చేయలేకపోయారు. కీలకమైన అధ్యక్ష ఎన్నికల బరిలో కూడా తుపాకీ మోతలు వినిపిస్తుండటం ప్రజలను ఆందోళనకు గురిచేసింది. ట్రంప్ ఘటనలో అమాయక పౌరులు కూడా బాధితులయ్యారు. అసలు ఇప్పటికీఅమెరికాలో ఎక్కడో ఒకచోట తుపాకుల మోత వినిపిస్తూనే ఉంటుంది. ఆత్మరక్షణ కోసం తీసుకుంటున్న గన్ లైసెన్సులు వ్యక్తిగత ఆయుధాలు ఇపుడు తమ కక్షలు కార్పణ్యాలు తీర్చుకునేందుకు ఉపకరిస్తున్నాయని ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ఈ ఉపద్రవాలనుంచి గట్టెక్కేందుకు ముందు అగ్రరాజ్యంలో తుపాకీ లైసెన్సుల జారీని కట్టడిచేయాలి. అత్యం కఠినతరమైన నిబంధనలు అమలుచేసి సమగ్ర సమీక్ష తర్వాతనే లైసెన్సులు జారీచేయాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. కానీ ఇప్పటికీ అమలులోకి రాలేదు. అందులోనూ 30ఏళ్లకుపైబడిన వారికే మంజూరు చేయాలని, మైనర్లకు అసలు గన్ లైసెన్సులు ఇవ్వకూడదన్న డిమాండ్లు కూడా వచ్చాయి. అసలు మైనర్ల చేతికి మారణాయుధాలు చేరకుండా తల్లితండ్రులే జాగ్రత్తలు తీసుకోవాలన్న వాదనలు కూడా వచ్చాయి. ఎందుకంటే పాఠశాల్లో చదువుకునే పిల్లలుసైతం విచక్షణారహితంగా కాల్పులు జరిపి పలువురు చిన్నారుల మరణానికి కారణం అయిన సంఘటనలు కోకొల్లలు అమెరికా చరిత్రలో నమోదయ్యాయి. ఏదిఏలా ఉన్నా నవంబరులో ఎన్నికలు జరగనున్న క్రమంలో రిపబ్లికన్ నేత ట్రంప్‌పై జరిగిన ఈ హత్యాయత్నం కేసు ఇపుడు అమెరికా రాజకీయాలను కుదిపేసిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

> ధైర్యం, పట్టుదల ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.



మహాత్మాగాంధీ

> ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

## ఆయారాం,గయారాంలు ఇంకెంతమంది?

*గతంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అధికార పార్టీకి చాలినంత బలం ఉన్నా ప్రతిపక్ష పార్టీ సభ్యులను పార్టీ ఫిరాయించేలా ప్రోత్సహించింది. రోజుకు ఒకరు చొప్పున కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్‌లోకి జారుకున్నారు. దీనివెనుకాల ఆర్థిక, అధికార కాంక్ష మూలం అనేది కాదనలేని సత్యం. ఇప్పుడు ధనప్రభావంతో గెలిచిన సభ్యులు తిరిగి ఆ ధనం కోసమే అమ్ముడుపోతున్నారు. తమను ప్రశ్నించేవారు ఉండకూడదు అనే కాంక్షతో అధికారపక్షం ఈ చట్టవ్యతిరేక చర్యలను ప్రోత్సహిస్తున్నది. చట్టాలను రూపకల్పన చేయాల్సిన వాళ్ల చట్టాలను కాపాడుతామని ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వాళ్ల చట్టాలను తుంగలో తొక్కడం హాస్యాస్పదం.*

**మన్నారం నాగరాజు**

చరిత్ర దానికదే పునావృతం అవుతుందని పెద్దలు చెప్పిన మాట నిజం అవుతున్న సందర్భమిది. మనం రాజులు, రాచరికాలు వద్దు, నిరంకుశలు వద్దనుకున్నాము. నియంతృత్వ రాజ్యాలను పాతరేశాం. సొంత రాజ్యాంగాన్ని రాసుకున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్టించుకొన్నాం. ఇప్పుడు మన పాలన మనదే. నేడు నిరంకుశం, నియంతృత్వ పెరిగిపోయి మానవాళ్లే మనల్ని అణచివేస్తుంటే, మనవాళ్లే మనల్ని దోపిడీ చేస్తుంటే, ఉపాధి గల్లంతు చేసి, ధరలు పెంచి జీవితం దుర్భరం చేస్తుంటే, కులం, మతం మత్తులో ముంచుతుంటే, మనం నిర్మించుకున్న అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ఉరిబిగిస్తుంటే, రాజ్యాంగాన్ని కాలరాస్తుంటే ఇప్పుడు ఎవరిని నిందించాలి? ఎవరిని బాధ్యులు చేయాలి? ప్రజాస్వామ్యంపై విశ్వసనీయత అనేది నాయకులకు ఉండాలి. కానీ మనదేశంలో రాజకీయ నాయకులకు ఆ విశ్వసనీయత అనేది లేకుండా పోయింది. ప్రజాస్వామ్య సమగ్రతను దెబ్బతీస్తూ, ప్రజలు వేసిన ఓట్ల తీర్పును ఎగతాళి చేస్తూ ఒకపార్టీ టికెట్టుపై గెలిచి మరో పార్టీలోకి దూకే నాయకులను అంగట్లో సరుకుగా మారిపోయిన పరిస్థితి కనిపిస్తుంది. ఇక ప్రజాస్వామ్యదేశంలో చట్ట సభల ద్వారా చట్టాల రూపకల్పన చేయబడతాయి. ఆ చట్టసభల సభ్యులే ఆ చట్టాలను ఉల్లంఘించడం అందుకు శాసన సభలు, పార్లమెంటు వేదికలవడం హాస్యాస్పదం. ఆ కోవలోనిదే పార్టీ ఫిరాయింపుల తతంగం. ఒకపార్టీ అభ్యర్థిగా ఒక ఎన్నికల చిహ్నంపై గెలుపొంది అనంతరం ఇతరపార్టీల్లోకి మారడం చట్టవ్యతిరేకం.చరిత్ర గమనిస్తే స్వతంత్రం కంటేముందే మనదేశంలో పార్టీ ఫిరాయింపులు చూడవచ్చు. కాంగ్రెస్‌పార్టీ తరపున సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైన శ్యామ్లాల్ నెహ్రూ దేశంలో ప్రవేశపెట్టిన మౌంట్‌ఫోర్ట్ సంస్కరణల సందర్భంగా ఆనాటి ఓటింగ్లో కాంగ్రెస్ నుండి బ్రిటిష్‌వారి పక్షం చేరాడు. ఇది మనదేశ ప్రజాస్వామ్య రాజకీయ చరిత్రలో మొదటి ఫిరాయింపుగా గమనించవచ్చు.స్వాతంత్ర్యం అనంతరం ఈపార్టీ ఫిరాయింపులు దేశంలోని అన్ని రాష్ట్ర శాసన సభలు,పార్లమెంట్లో కూడా సర్వసాధారణ అయినవి.1953లో ప్రకాశం పంతులు ప్రజాపార్టీ నుండి కాంగ్రెస్‌లోకి మారి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు.ఆక్రమంలోనే 1967లో హర్యానా రాష్ట్రంలో అసెంబ్లీ బలనిరూపణలోగయలాల్చంద్ అనే శాసనసభ్యుడు ఒకే రోజు మూడుపార్టీలు మారాడు. ఆ సంఘటన ద్వారానే 'ఆయారాం గయారాం' అనే నానుడి రాజకీయ పరిభాషగా మారింది. దేశంలోని యాభై శాతం నాయకులు అధికారంకోసం పార్టీలు మారి అధికారం చేజిక్కించుకున్నారు. ఈ విధానం దేశ ప్రజాస్వామ్యానికి నష్టం చేస్తుందని భావించి పార్లమెంట్ ఆగస్టు 11, 1967లో పార్టీ ఫిరాయింపుల నిరోధానికి చేపట్టినచర్యల గురించి ఒకకమిటీ ఏర్పాటు చేసింది.ఆనాటి కేంద్ర హోంమంత్రి ఎస్.బి చవాన్ నాయకత్వంలో కమిటీ పార్టీ ఫిరాయింపుల నిరోధానికి చర్యల రీత్యా చట్టరూప కల్పనకొరకు సూచించింది. పంతొమ్మిది వందల అరవై ఎనిమిదిలో సూచించిన ఆకమిటీ సిఫార్సులు 1985లో చట్టంగా రూపుదిద్దుకుంది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 102,109లను యాభై రెండవ సవరణ చేసి పదవ షెడ్యూల్డున్ చేర్చడం ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలులోకి వచ్చింది. భారత రాజకీయ వ్యవస్థ పార్లమెంట్ విధాన సభల ఫిరాయింపుల ద్వారా ప్రభావితమవుతోంది. ఈ పరిస్థితి రాజకీయ వ్యవస్థలో ఎక్కువ అస్థి



రతను,గందరగోళాన్ని తెచ్చిపెట్టింది.1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం రాజకీయ ఫిరాయింపులను అరికట్టడానికి ఫిరాయింపుల వ్యతిరేకతపై 52వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని చేసింది. దీనిని రాజ్యాంగంలో 10వ షెడ్యూల్లో చేర్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 101, 102, 190,191లు కూడా పార్టీ ఫిరాయింపుల గురించి తెలుపుతాయి. ఈచట్టప్రకారం ఒక రాజకీయ పార్టీ ఎన్నికల చిహ్నంపై ప్రజలు ఓటు వేసి గెలిపించిన వ్యక్తి వేరే ఇతర పార్టీలోకి మారడం నిషేధం. అలా పార్టీ మారిన వ్యక్తిని ఆ పదవినుండి తొలగించే అధికారం శాసనసభ, పార్లమెంట్‌స్థాయిలో ఆయా సభాధిపతులకు చట్టంకల్పించి స్పీకర్ నిర్ణయం మేరకు గవర్నర్ ఆమోదంతో ఆ వ్యక్తిని పదవీచుత్యున్ని చేయమని చట్టం చెబుతుంది. ఒకవేళ ఒక పార్టీలోని 2/3 మెజార్టీ సభ్యులు తమ పార్టీ మార్పుకు సిద్ధపడితే ఆ తీర్మానం మేరకు ఆపార్టీ శాసనసభ పక్షాన్ని విలీనం చేయడం చట్టబద్ధం అవుతుంది. అయితే మనం చూస్తున్న పార్టీఫిరాయింపులు వ్యక్తుల ప్రాతిపదికన చూస్తున్నాం.2014లో గతంలో తెలంగాణలో ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడిన నెలరోజులలోపే రాష్ట్రంలో ఫిరాయింపుల పర్వంమొదలైంది. ఒక మాటలో చెప్పాలంటే పార్టీ ఫిరాయింపులలో లేదా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ధిక్కరించడంలో తెలుగు రాష్ట్రాలది అగ్రస్థానం.ఒక పార్టీ నుండి గెలుపొందిన అభ్యర్థులు ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు అధికారపక్షంవైపు వెళ్తున్నారు.అందుకు వారు ఇచ్చే వివరణ ప్రజల అభివృద్ధి కోసం అనేమాట అయినా పదవుల కోసమో లేదా డబ్బులకోసమో ఆకర్షించబడుతున్నారనేది జగమెరిగిన సత్యం. అధికారపక్షం తమ ప్రభుత్వానికి సరిపడ సభ్యులసంఖ్య ఉన్నప్పటికీ ప్రతిపక్షపార్టీల సభ్యులను ప్రలోభాలతో ఆకర్షించి ఫిరాయింపులకు పాల్పడడం అప్రజాస్వామిక చర్య.అధికార, ప్రతిపక్షాల పనితీరే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. కానీ అధికారపక్షం ప్రతిపక్షమే లేకుండా చేయాలనే ప్రయత్నాలు నిర్వీర్యంచేస్తుంది. ప్రతిపక్షం లేని పాలనలో నియంతృత్వం బలపడుతుంది. గతంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అధికార పార్టీకి చాలినంత బలం ఉన్నా ప్రతిపక్ష పార్టీ సభ్యులను పార్టీ ఫిరాయించేలా ప్రోత్సహించింది. రోజుకు ఒకరు చొప్పున కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్‌లోకి జారుకున్నారు. దీనివెనుకాల ఆర్థిక, అధికార కాంక్ష మూలం అనేది కాదనలేని సత్యం. ధనప్రభావంతో గెలిచిన సభ్యులు తిరిగి ఆ ధనం కోసమే అమ్ముడుపోతున్నారు. తమను ప్రశ్నించేవారు ఉండకూడదు అనే కాంక్షతో అధికారపక్షం ఈచట్టవ్యతిరేక చర్యలనుప్రోత్సహిస్తున్నది. చట్టాలను రూపకల్పన చేయాల్సిన వాళ్ల చట్టాలను కాపాడుతామని ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వాళ్ల చట్టాలను తుంగలో తొక్కడం హాస్యాస్పదం. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ని అమలు చేయాల్సిన లేదా అందులో తీర్పు చెప్పాల్సిన స్పీకర్ పార్టీ మారిన వారితో మంత్రులుగా మాట్లాడిస్తున్న పరిస్థితి మనం చూస్తున్నాం. చట్టంలోని లొసుగులు ముఖ్యంగా ఫిరాయింపులపై చర్య తీసుకోవాల్సిన స్పీకర్ ఎంతగడువులో తీర్పు వెలువరించాలనే నిబంధన లేకపోవడం మరీముఖ్యంగా ఆ స్పీకర్ అధికార పార్టీ సభ్యుడై ఉండడం వలన ఈ చట్టం కాగితాలకే పరిమితం అవుతుంది. నిజాయితీతో నడిచే, విలువలతో కూడిన రాజకీయ నాయకులు లేకపోవడం ప్రస్తుత పరిస్థితిలో చూస్తున్నాం.ఇక భావి భారత రాజకీయాలను శాసిస్తాం, దేశ రాజకీయాలలో చక్రం తిప్పుతామనే మన నాయకులు ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవారు మనకు ఏమేరకు అవసరమో ఆలోచించాలి. ఏదిఏమైనా పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని సవరించి స్పీకర్ అధికారాన్ని న్యాయవ్యవస్థకు బదలీ చేస్తూ ప్రజాస్వామ్యాన్నికాపాడి ప్రజాభిష్టాన్ని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నా యధేచ్ఛగా పార్టీఫిరాయింపులకు తెరతీసినట్లు కనిపిస్తుంది. ఎన్నికల కమిషన్ పార్టీ ఫిరాయింపుదారులపై విప్లవాత్మక ఎన్నికల సంస్కరణ చేస్తూ రీకాల్ హక్కులు కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు ఉండాల్సిన అవసరం ఉంది. ●

## భాషలను బతికించుకోవడం మన బాధ్యత

**గుర్రం రామోహన్‌రెడ్డి**

ఏ జీవన వ్యవస్థకు అయినా భాష కీలకం. తెలుగు వెలుగులైన తమిళ భాషకు, ప్రాచీన కళ వచ్చిన మరాఠికి మకుటం లేకుండా వెలిగిన బంగ్లా భాష వర్ధిల్లినా, హిందీ వికసించిన ఆయా రాష్ట్రాల భాష ప్రేమికుల ప్రజల ఆకాంక్ష గీటురాయి. తెలుగు వెలుగు నుంచి కొంకణి వరకు భాషకు బాటలు వేసే కన్నడీలు, మళయాళీలు ఇలా ఏబాష గురించి చెప్పినా భావాలు గుండెలోతుల్లో నుంచి జాలువారుతాయి. జన చైతన్యానికి నడకలు నేర్పి బాటలు వేస్తాయి. అందుకే భాషలను బతికించుకుందాం. హిందీ రాజా భాష చాలా రాష్ట్రాల్లో హిందికి ప్రామాణికంగా తీసుకొని ప్రజలు మాట్లాడుతున్నారు. ఇక్కడ ఇంకో మాట ఉటకించాలి. అన్ని భాషలకు మూలం సంస్కృతమని చెప్పాలి.ఆంగ్ల భాషల్లో జనం పరితపిస్తున్నారు. ఆంగ్ల భాష రాకుంటే మనుషులంకానట్టు, ఆంగ్ల భాష వస్తే మానవాళి మన చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నట్టు జనం భావిస్తున్నారు. విశ్వభాష ఆంగ్లాన్ని నేర్చుకోవాలి. విస్మరించకూడదు. కాని ఆ భాష మోజులో పడి మాతృభాషను విస్మరించకూడదు. దేశభాషలందు తెలుగు లెస్సా 16 శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయులు ఉటకించారు. భాష రాకుంటే భావం తెలియదు. ఆలోచన రాదు. అవగాహన పెరగదు. తమిళ భాషను టచ్ చేసినా కన్నడను కించపర్చినా రాష్ట్ర ప్రజలు అగ్ని కణాలై ఎగిసిపడుతారు. వారికున్న భాష ప్రేమ అంత గొప్పది. అత్యధికంగా దేశంలో హిందీ మాట్లాడే రాష్ట్రాలే ఎక్కువ అయినప్పటికీ హిందీ భాష ప్రేమికులు ఇతర భాషలను కించపరచిన దాఖలాలు లేవు. భాష వ్యక్తీకరణ ఆచరణ అనుసరణ, ప్రజల జీవన విధానం, వైవిధ్యత, నాగరికత, భౌగోళిక పరిస్థితులు, జీవన సరళి, గమ్యం, గమనం, నిర్దేశిత భాష పరిజ్ఞానం తప్పనిసరిగా ఆవిష్కరించవలసిన అవసరం ఉంది. భారత నేలలో సెలేరుల భాషల గమనంసాగుతుంది. దేశంలోని ఒక్కొక్కభాషకు ఒక్కొక్క ప్రాచుర్యం,ప్రాధాన్యతఉంది. ప్రజల మదిలో మెదిలే భావాలు ఆవిష్కరణకు రూపమే భాషలు. దేశంలో దక్షణాది రాష్ట్రాల్లో తెలుగు తమిళం, మళయాళి, కన్నడ, భాష ప్రేమికులు భాష రక్షణ కోసం నిరంతరం పెద్దపీట వేయడంతోపాటు, భాషను కించపరిచిన, ఆయా రాష్ట్ర ప్రజలు, నిరసన ప్రతిధ్వని వినిపిస్తారు. అక్షరాలు అగ్నిపర్వతాలు అవుతాయని శ్రీశ్రీ ఉపదేశించారు. విశ్వభాష ఆంగ్లం నేర్చుకోవడం ఎవరు తప్పు పట్టడం లేదు. కాని మాతృభాష ప్రాంతీయ భాషను మరిస్తే ఆ సమాజం సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక చరిత్ర అంశాలను విస్మరించినట్టు అవుతుంది. ఆయారాష్ట్రాల ప్రగతిలో మాతృభాషలు ప్రధాన భూమిక పోషిస్తాయి. పండితులు చెప్పినట్టుగా ప్రతి రాష్ట్రానికి భాష కొలమానంగా నిలుస్తోందని చెప్పాలి. దాదాపు 11 రాష్ట్రాల్లో హిందీ భాషను మాట్లాడుతారు. ఆయా మాతృభాషల్లో పరిశోధనలు, అధ్యయన పత్రాలు సాహిత్యం, పాటలు, కళారూపాలు, భరతనాట్యం, కూచిపూడి, కథక్, కథక్కలి ఇలా అనేక అంశాలతో భాష ముడిపడి ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనపత్రాలు ఆంగ్ల మాధ్యంలో సమర్పించి దేశం నుంచి ఆయా రాష్ట్రాల శాస్త్రవేత్తలు, కవులు ఖ్యాతి గడించారు. కాని మాతృభాషను విస్మరించకుండా అంతర్జాతీయ, జాతీయ వేదికల మీద భాష పరిమళాలు వెదజల్లుతున్నారు. చాలామంది కవులు, రచయితలు, కళాకారులు, మాతృభాషలో రచనలు చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించారు.ప్రపంచ భాష చిత్రపటంలో భారతదేశంలోని ప్రాంతీయ భాషలకు ప్రాచీన హోదాకూడా దక్కింది. తమిళ, తెలుగు భాషలకు కేంద్ర ప్రభుత్వం ప్రాచీనహోదా కల్పిం చింది. మొత్తంగా తెలుగు వెలు గులు హిందీ కాంతులు, తమిళ, మళయాలి, కన్నడి, కొంకణి, పంజాబీ, అస్సామీ, గోచిపూడి, ఒరియా, మాతృ భాషల వెలుగులు చరిత్రలో చరగని ముద్ర వేసుకుంటాయి. అందుకే మాతృభాషలను పరిరక్షించుకుందాం. ●

## ప్రజావాక్కు



### ఆగినపోయిన పింఛన్లమాటేమిటి?

ముందుగా ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వానికి అభినందనలు. ఏడు వేలు పింఛన్ అందించడం అపూర్వం.దేశంలో ఏ రాష్ట్రంలోను ఇంతపెద్ద ఎత్తున చేయలేదు. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికే సాధ్యం అయింది. ప్రభుత్వంఅర్హులైన అందరికీ పింఛన్ అందిస్తోంది బాగానే ఉంది.మరి పింఛన్ అర్హతఉండి గతంలో కొన్ని నెలల పాటు తీసుకోకపోయిన వారిపింఛన్ ఆగిపోయింది. అటువంటివారికి ఏనిబంధనలేకుండా పునరుద్ధరించాలి. చాలా మంది అనారోగ్యంతో, లేకపోతే ఊర్లో ఉండకపోవడంతో వారి పింఛన్లు బ్లాక్ అయ్యాయి.ఇది చాలా బాధాకరమైన విషయం. పింఛన్ ఐడిఉన్న వాళ్లను అర్హులుగా చేయాలి. మేము అడిగేది కొత్త పింఛన్ కాదు. పాతదే గతంలో అందుకుంటున్న పింఛన్ కొన్నికారణాల వల్ల అందుకోలేకపోయాయి. వాటి గురించి ప్రభుత్వం ఒకప్రకటన చేయాలి.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

### పెద్దలు, పిన్నలు

ఆర్థిక స్థోమత లేకపోయినా ఎక్కువ మంది పిల్లల్ని కన్నేసి వారిలో ఏఒక్కటిపైనా ఏకాగ్రతచూపలేక ప్రేమను అందించలేక వారి కనీస అవసరాలను తీర్చలేక వారిని అసలు పట్టించుకోకుండా వదిలేసే తండ్రులు, రోజూ తప్పతాగి వచ్చి పిల్లలముందే భార్యను చావగొట్టేప్రబుద్ధులు,పిల్లల ముందు కీచులాడుకుంటూ పరస్పరంధూషించుకుంటూ సంసారాన్ని నరకంలా మార్చుకుంటున్న భార్యభర్తలు ప్రతి చిన్న విషయానికి పిల్లలపై కోపం తెచ్చుకుంటూ వారిని తిట్టడం, కొట్టడం ఇతరులతో పోలుస్తూ కించపరచటం చేసేవారు సమాజంలో చాలా మంది కాకపోయినా కొంత మందయినా కచ్చితంగా ఉండి తీరుతారు. ఇలాంటి వారి పెంపకంలో పెరిగిన పిల్లలు సమాజంపై ద్వేషం పెంచుకుంటారు.

-మిథునం, హైదరాబాద్

### ప్రైవేట్ పాఠశాలలపై చర్యలేవి?

ఉభయతెలుగు రాష్ట్రాలలో బడులు ప్రారంభమయ్యాయి. కొన్నిచోట్ల ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాలలు నడుస్తున్నాయి. గ్రౌండ్‌లుకూడా ఉండవు. ఫీజులువేలకు వేలు వసూలుచేస్తున్నారు.ఉపాధ్యాయులకు జీతాలుకూడా అంతంత మాత్రమే ఇస్తున్నారు.అధికారులకు ఈ విషయాలను తెలిపినా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

-ఎన్.నాగరాజు, నల్గొండజిల్లా

### పవన్ ప్రకటన అభినందనీయం

వచ్చే వినాయక చవితికి మట్టి గణపతి విగ్రహాలు వినియోగించేలాప్రజలను ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అధికారులకు సూచించడం అభినందించదగ్గ విషయం. పవన్‌కళ్యాణ్ ప్రముఖ సినీ నటుడు కూడా కావడంతో ఆయన చేసిన ప్రకటన కచ్చితంగా యువత మీద ప్రభావం చూపుతుంది. మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాలు, జన విజ్ఞాన వేదిక, పలు స్వచ్ఛంద సంస్థలు కూడా చైతన్యం తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాయి.దీన్ని మరో జాతీయ ఉద్యమంలా ఉరుకులు పెట్టాల్సిన తరుణం ఆసన్నమైంది.వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిదికాదు.

-యం.రాంప్రదీప్, తిరువూరు

### ప్రమాదంలో జీవజాతి మనుగడ

ప్రపంచవ్యాప్తంగా పలు జీవరాసులు మనుగడ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి.జనాభాపెరుగుదల,కాలుష్యం, వాతావరణ మార్పులు, మానవజాతి వినాశకర చర్యలు జీవరాశుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గడిచిన అర్ధశతాబ్దం నుంచి మానవ మనుగడలో వచ్చిన విపరీత పోకడలు జీవ, జంతుజాలం మీద విపరీత ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని జాతులు అంతరించిపోగా లక్షలాది జాతులు ప్రమాదపు అంచున ఉన్నాయని పలుసంస్థలు నివేదికలరూపంలో వెల్లడిస్తున్నాయి. రాబోయే కొన్నేళ్లలో ప్రపంచవ్యాప్తంగా 40వేలకుపైగా జంతు జాతులు అంతరించే ప్రమాదం ఉందని అంతర్జాతీయ ప్రకృతి సంరక్షణ సంఘం హెచ్చరించింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

### గృహజ్యోతి పథకంలో తప్పులు

గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి వివరాల నమోదులో తప్పులు దొర్లినవారికి శుక్రవారం నుంచి ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్లను వచ్చి రానిదైయ్ నట్ అప్లై అని చూపుతున్నది. నెలకు రెండువందల యూనిట్లు వాడుతూ తెల్లరేషన్ కార్డు గల వారికి ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్రప్రభుత్వం గతంలో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకుని వారిని నేడు నట్ అప్లై అని విద్యుత్ యూఎస్సి నెండర్ తప్పుగా పడి జీరోబిల్ రాని వారు ఎంపిడివో, మున్సిపల్ ఆఫీసుల్లో సరిచేసుకోవచ్చు

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

## బడ్జెట్ సమావేశాల్లో పెన్షన్ అంశానికి ప్రాధాన్యం

**జి.కిషోర్ కుమార్**

వివిధ రాష్ట్రాల, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారిన పెన్షన్ అంశం ఎన్నికల ఫలితాలలో నిర్ణయాత్మకమైన భూమికను పోషించిన నేపథ్యంలో జులై 22, 2024 నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పెన్షన్ విధాన నిర్ణయం కీలకం కానున్నది. పెన్షన్ సంస్కరణల పేరుతో జరిగిన ముఖ్య పరిణామం 'డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ పథకం' నుండి 'డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ పథకం'గా మారుస్తూ నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడమే. డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ స్కీమ్ అంటే రిటైర్‌మెంట్ తేదీ, చేసిన సర్వీసు, క్యాడర్ వంటి అంశాల ప్రాతిపదికన పెన్షన్‌ను నిర్ణయించి రిటైర్ అయిన తర్వాత ఉద్యోగికి గ్యారంటీగా పెన్షన్‌ను చెల్లించే విధానం. డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ పెన్షన్ పథకం అంటే పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను ఇన్వెస్ట్‌చేసి దాని మీదవచ్చే ఆదాయం ప్రాతిపదికన పెన్షన్ ఎంత ఇవ్వాలని నిర్ణయించడం. 'ఎవర్టింగ్ ది ఓల్డేజ్ క్రైసిస్' పేరుతో ప్రపంచ బ్యాంకు ఇచ్చిన నివేదిక సారాంశమే ప్రస్తుత పెన్షన్ సంస్కరణలకు నేపథ్యం. 1999లో ఓయాసిస్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం కోట్ల మంది ఉద్యోగులు, కార్మికులు ఏ విధమైన పెన్షన్ స్కీమ్‌లో లేరు. దేశంలో పెన్షన్ ఫండ్ నియంత్రించడానికి ప్రత్యేకంగా ఒక కమిటీ ఉండాలని కూడా ఇది పేర్కొంది. ఐఆర్‌డిఎ ఆధ్వర్యంలో మరొక కమిటీ అసంఘటిత రంగ పెన్షన్ సంస్కరణలకు సంబంధించి నివేదికను రూపొందించి 2001లో ప్రభుత్వానికి అందచేసింది.నూతన పెన్షన్ పథకం ఉండాలనే ప్రతిపాదనను ఈ కమిటీ నివేదికలో పొందుపరిచింది. నూతన పెన్షన్ పథకానికి సంబంధించి శ్రీ భట్టాచార్య ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం హైలెవల్ కమిటీ వేసింది. డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ స్కీంను డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీంగా మార్చాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. విస్తారమైన భారతదేశ పెన్షన్ మార్కెట్‌ను కైవసం చేసుకునేందుకు అనేక విదేశీసంస్థలు పెన్షన్ సంస్కరణల కోసం మన ప్రభుత్వాలపై తీవ్రఒత్తిడిని తీసుకువచ్చాయి.యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్‌నివేదిక, ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023ప్రకారం 60 సంవత్సరాలు పైబడిన జనాభా భారతదేశంలో 14.9 కోట్లు పైబడి ఉన్నారు. ఇది మొత్తం జనాభాలో 10.5శాతానికి సమానం.2036 నాటికి ఇది 22.7 కోట్లకి పెరిగి మొత్తం జనాభాలో 15 శాతానికి చేరుతుందని, 2050 నాటికి 34.7 కోట్లకి చేరి మొత్తం జనాభాలో 36 శాతంగా ఉంటుందని అంచనా. మరోపక్క 2024-25 సంవత్సరంలో పెన్షన్ చెల్లింపు కోసం కేంద్ర ప్రభుత్వ ఖర్చు 2.40కోట్లు అంటే జిడిపిలో 0.7 శాతం అంచనా వ్యయంగా ఉందని ప్రభుత్వం పేర్కొంటోంది. 2022-23 సంవత్సరంలో 2.30 లక్షల కోట్లు పెన్షన్ చెల్లింపులకు కేటాయించామని కూడా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ బ్యాంకు నివేదికల దిశా నిర్దేశంకానీ, పెన్షన్ చెల్లింపుపట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు కానీ, పెరుగుతున్న వృద్ధులకు పెన్షన్ ఎలా ఇవ్వాలన్న సమస్య కన్నా, ప్రభుత్వాలపై పడుతున్న




భారాన్ని ఎలా తగ్గించుకోవాలన్న అంశానికే ప్రాధాన్యత నివ్వడం పెన్షన్ సంస్కరణలలో ఇమిడి ఉన్న సారాంశం. కానీ భారతదేశంలో పెన్షన్ చెల్లింపు విధానం చాలా పురాతనమైన చరిత్ర కలిగి ఉంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పి.ఎన్. సింఘాల్ నేతృత్వంలో 4వ పే కమిషన్‌లో పెన్షన్ చెల్లించడం న్యాయమైన విధానమని, సూత్రబద్ధంగా దీనిని రూపొందించడం జరిగిందని, సివిల్ సర్వీసెస్‌లో, ఆర్మ్‌డ్ ఫోర్స్‌ల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఉదహరిస్తూ, ఇటువంటి వారికి సంబంధించి పెన్షన్ చందాకాదని, దయతో చేసే చెల్లింపు కాదని,సామాజిక బాధ్యతగా తీసుకున్న చర్య కాదని, నిజంగా చెప్పాలంటే పెన్షన్ సహజసిద్ధంగా వారికి ఉన్న హక్కు అని, అది చట్టబద్ధమైనదని ఈ రిపోర్టులో పేర్కొన్నారు. 4వ పే కమిషన్ రిపోర్టులో పెన్షన్‌కు సంబంధించి పేర్కొన్న అంశాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సారాంశాన్ని బట్టి క్రోడీకరించినవే.ప్రసాద్ వర్సెస్ స్టేట్‌ఆఫ్ బీహార్, పంజాబ్ స్టేట్ వర్సెస్ ఇక్బాల్ సింగ్, డిఎస్‌నకారా వంటి కేసులు, తీర్పులు రిటైర్మెంట్ తేదీ ప్రాతిపదికగా పెన్షన్ చెల్లించాలని, పెన్షన్ అనేది దయతో చేసే చెల్లింపు కాదని, పెన్షన్ చెల్లింపు నైతికంగా, న్యాయపరంగా, సామా జికంగా ప్రభుత్వ బాధ్యతఅని, ప్రభుత్వాలు పెన్షన్ సదుపాయాన్ని విస్తరించాలేకానీ, కుదించకూడదని, వృద్ధాప్యంలో తగినంత తప్పనిసరి ఆదాయాన్ని అందించడమనేది పెన్షన్ చెల్లింపులలో ఇమిడిఉన్న మూలసూత్రమనేది పెన్షన్ చరిత్ర చెబుతున్న చారిత్రాత్మక వాస్తవం. డిసెంబరు 30,2004 పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ ఆథారిటీకి సంబంధించిన ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం జారీచేసింది. అనంతరం అనేక అభ్యంతరాలు,పోరాటాల నడుమ 2013లో ఆర్డినెన్స్‌ను బిల్లుగా ఆమోదింపచేసుకుంది. ఫలితంగా భార తదేశ పెన్షన్ మార్కెట్‌లోకి వివిధ పెన్షన్ ఫండ్ మేనేజర్లు, పెన్షన్ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి మార్గం సుగమమైనది.జనవరి 1,2004 నుంచి సర్వీసులో చేరిన ఉద్యోగులకి డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ పథకం కాకుండా డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ పెన్షన్ పథకాన్ని అమలుచేస్తున్నారు. డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్‌పథకాన్ని మార్పుచేసి నూతనపెన్షన్‌పథకాన్ని అమలు చేయడమంటే ప్రభుత్వం తన బాధ్యతనుండి పక్కకు తప్పుకోవడమే.ప్రభుత్వాలకు తద్వారా ప్రజలకు ఉపయోగపడే పెన్షన్ నిధులను ప్రైవేట్‌వారి చేతులలోకి చేర్చేందుకు ఈ పెన్షన్ సంస్కరణలు దారితీసాయి. పెన్షన్ నిధులలో కమ్యూటేషన్ విలువమీద పన్నులు, పెన్షన్ నిధులలో పెట్టుబడులు పెట్టే అనారోగ్యపోటీ పద్ధతులు, పెన్షన్ నిధులలో పెట్టుబడులపై రాయితీలు, పెన్షన్ ఫండ్ మేనేజర్ల విషయంలో నియంత్రణాసంస్థల బాధ్యతారాహిత్యం,సంస్క రణలకు తగినట్టుగా అకౌంటింగ్ విధానాలు లేకపోవడం, వ్యక్తిగత పెన్షన్ ఖాతాదారుల రికార్డు కీపింగ్‌కు కావలసిన మౌలిక సదుపాయాల అభివృద్ధిలేమి,పెన్షన్ నిధులను ఇన్వెస్ట్‌మెంట్ చేసే విధివిధానాలపైన సమగ్రమైన అవగాహనారాహిత్యం వంటి అనేకఅంశాలతో కూడిన పెన్షన్‌సంస్కరణలు ఉద్యోగ, కార్మికవర్గ కష్టార్జితానికి ఉపయుక్తంగా లేవు. ఐదు శాతంగా ఉన్న ప్రభుత్వఉద్యోగుల సంఘటిత శక్తినితక్కువగాఅంచనా వేసిన ప్రభుత్వాలు, ఎన్నికలవేళపాత పెన్షన్‌స్కీమ్ పునరుద్ధరణ అనే అంశం అనేకరాష్ట్రాల్లో రాజకీయ పార్టీల భవితవ్యాన్ని నిర్ణయాత్మక స్థాయికి తీసుకువెళ్లిన నేపథ్యంలో నూతన పెన్షన్‌స్కీమ్‌ను రద్దుపరిచి,ఓల్డ్‌పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించడం ఎన్‌డియే 3.0ప్రభుత్వం ముందున్నకర్తవ్యం. ●

# చెవి మీదుగా దూసుకెళ్లిన బుల్లెట్

## మీడియాతో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**చికాగో, జులై 14:** పెన్సిల్వేనియా ర్యాలీలో జరిగిన కాల్పుల్లో ఓ బుల్లెట్ తన కుడిచెవి పైభాగంనుంచి వెళ్లిందని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వెల్లడించారు. ట్రూత్ సోషల్‌మీడియాలో ఆయన స్పందించారు. సీక్రెట్ సర్వీస్ సిబ్బంది తన ప్రాణాలు కాపాడారన్నారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన కాల్పుల్లో వేగంగా స్పందించినందుకు అమెరికా సీక్రెట్ సర్వీస్ సహా ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘటనలో మరణించిన వ్యక్తి కుటుం బానికి తీవ్రంగా గాయపడిన మరొక వ్యక్తికి నా సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. ఇలాంటి చర్య మన దేశంలో జరగడం నమ్మశక్యంగా లేదని, కాల్పులు జరిపిన వ్యక్తి గురించి ప్రస్తుతం ఏమీ తెలియదని, నా కుడిచెవి పైభాగంలోనుంచి బుల్లెట్ వెళ్లిందని కాల్పుల శబ్దాలు వినగానే ఏదో జరుగుతున్నదని అర్థం అయిందని, అంతలోనే బుల్లెట్ నాచెవిపైనుంచి దూసుకెళ్లినట్లు అనిపించిందన్నారు. చాలా రక్తస్రావం జరిగిందని, ఏంజరుగుతుందో గ్రహించానని గాడ్‌బ్లెస్ అమెరికా అని ట్రంప్ పోస్టు చేసారు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌ప్రాంతంలో రిపబ్లికన్ పార్టీ ఎన్నికలప్రచారం నిర్వహిస్తుండగా గుర్తు తెలియని దుండగుడు కాల్పులుజరిపాడు. ట్రంప్‌నే లక్ష్యంగాచేసుకుని ఈ దాడిచేసాడు. బుల్లెట్‌ట్రంప్ చెవిపైనుంచి దూసుకెళ్లడంతో ఈఘటనను ఆయనపై జరిగిన హత్యాయత్నంగానే అమెరికా మీడియా విశ్లేషించింది. అమెరికా కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 6.15 గంటలకు జరిగింది. ఈ ర్యాలీకి వేలాదిగా తరలిరాగా,అ మెరికా మీడియా ఈ కార్యక్రమం ప్రత్యక్షప్రసారంచేసింది. దీనితో కాల్పుల దృశ్యాలు, తర్వాత జరిగిన పరిణామాలన్నీ విడియోల్లో రికార్డయ్యాయి. బుల్లెట్ ట్రంప్‌చెవినైనుంచి దూసుకెళ్లడం, ఆయనకు రక్తస్రావం కావడం అన్ని దృశ్యాలు టివిలో ప్రత్యక్షప్రసారంలో కనిపించాయి. కాల్పుల శబ్దం విన్న ట్రంప్ అప్రమత్తం అయి పోడియం కింద చేరి తనను తాను రక్షించుకునే ప్రయత్నం చేసారు.

అప్పటికే సీక్రెట్‌సర్వీస్ ఏజెంట్లు ఆయనకు రక్షణగాచేరి బయటకు తీసుకెళ్లారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య కారులో సమీప ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# లింకన్ నుంచి కెనెడీ దాకా..

## అమెరికా 'గన్స్'కు బలైనవారే



### అధ్యక్షులు, మాజీలపై కాల్పులు అనేకమార్లు

**వాషింగ్టన్, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలాచేసింది. అధ్యక్షుడు బైడెన్‌తోపాటు ప్రపంచదేశాధినేతలు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. అయితే రాజకీయ హింసకు సంబంధించిన ఇటువంటి ఘటనలు అగ్రరాజ్యానికి కొత్తేమీకాదు. గతంలో పలువురు అధ్యక్షులు, మాజీలు పలు పార్టీలకు చెందిన అధ్యక్ష అభ్యర్థులు కూడా ఈ తరహా ప్రమాదాలు చవిచూసారు. 1776లో అమెరికా స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి నేటివరకూ కొన్ని సంఘటనలు పరికిస్తే ఇదే అర్థం అవుతుంది. అమెరికాలో రాజకీయ హింసకు బలైన వ్యక్తుల్లో మొదటి నేత అబ్రహం లింకన్; 1865 ఏప్రిల్ 14న జాన్ విల్కెస్ బూత్ అనే దుండగుడు ఆయనపై కాల్పులు జరిపాడు. దాంతో లింకన్ తల వెనక భాగంలో తీవ్ర గాయమైంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అధ్యక్షుడుప్రాణాలు కోల్పోయారు. నల్లజాతీయుల హక్కులకోసం మద్దతుగా నిలవడమే ఆయనహత్యవెనుక ప్రధాన కారణమని తేల్చారు. ఇక అమెరికా 20వ అధ్యక్షుడు జేమ్స్ గ్యార్ఫీల్డ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆరునెల ల్లోనే గార్ఫీల్డ్ హత్యకు లోనయ్యారు. 1881 జులై 2వ తేదీ ఇఆంగ్లండ్ వెళ్లేందుకు వాషింగ్టన్‌లోని ఓ రైల్వేస్టేషన్‌కు వెళుతున్న సమయంలో ఛార్లెస్‌గిటౌ అనే దుండగుడు కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన ఆయన వైట్‌హౌస్‌లో అనేక వారాలపాటు చికిత్స పొందారు. చివరకు సెప్టెంబరులో కన్ను మూసారు. ఇక అమెరికా 25వ అధ్యక్షుడు విలియం మెకిన్లే 1901 సెప్టెంబరు ఆరోతేదీ సామాన్యులతో కరచాలనం చేస్తున్న సమయంలో కాల్పులు జరిగాయి. రెండు బుల్లెట్లు ఆయన ఛాతీలోకి చొచ్చుకుపోయాయి. దాదాపు వారం పాటు మృత్యువుతో పోరాడిన ఆయన సెప్టెంబరు 14న తుదిశ్వాస విడిచారు. రెండోసారి అధ్యక్షబాధ్యతలు చేపట్టిన ఆరునెలల్లోనే ప్రాణాలుకోల్పోయారు. ఇక అమెరికా 35వ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ 1963 నవంబరులో డల్లాస్ సందర్శన సమయంలో జాన్‌ఎఫ్ కెన్నడీపై కాల్పులుజరిగాయి. అధ్యక్షుడి కాన్వాయ్‌పై అత్యంతశక్తివంతమైన రైఫిల్‌తో దుండగులు కాల్పులకు పాల్ప డ్డారు. వెంటనే కెన్నడీని పార్క్‌ల్యాండ్ మెమో రియల్ ఆసుపత్రికి తరలించగా అక్కడే ఆయన ప్రాణాలు కోల్పోయారు.

# కాల్పులు జరిపిన ప్రాంతంలో బాంబ్ క్లియరెన్స్ స్క్వాడ్ గాలింపు

## మరికొన్ని అనుమానిత పేలుడు సామాగ్రి లభ్యం



**వాషింగ్టన్, జులై 14:** ట్రంప్‌పై దుండగుడు కాల్పులుజరిపిన ప్రాంతాన్ని ఇంకా అనుమానిత స్థలంగానే పరిగణిస్తున్నట్లు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ప్రకటించింది. దుండగుడు కాల్పులు జరిపిన ప్రదేశంలో ఇంకా కొన్ని అనుమానిత ప్యాకేజిలను గుర్తించామని తెలిపింది. అవన్నీ పేలుడు పదార్థాలుగానే తాము భావిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అసలు కాల్పులుజరిపింది ఎవరనే విషయాన్ని ధృవీకరించేపరిస్థితి లేదని ఎఫ్‌బిఐ ప్రత్యేకప్రతినిధి కెవిన్ రోజెక్ అన్నారు. దుండగుడి లక్ష్యం ఏమిటనేది ఇంకా తెలియడంలేదన్నారు. కాల్పుల ఘటనకు సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని ఎఫ్‌బిఐ కోరింది. అందుకోసం ప్రత్యేక వెబ్ సైట్‌ను ఏర్పాటుచేసామని తెలిపారు. విడియోలు ఫోటోలు సహా ఇతర ఏ సమాచారం అయినా సరే తమతో పంచుకోవాలని విజ్ఞప్తి చేసింది. ట్రంప్‌ప్రచార బృందం తమను ఎలాంటి అదనపు భద్రతను కోరలేదన్నారు. కాల్పులు జరిగేవరకూ సీక్రెట్ సర్వీస్ ఇంకా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని దానికి కొన్ని నెలలు పడుతుందని అన్నారు. ఈప్రాంతానికి దుండగుడు ఎలా చేరాడు. ఏ ఆయుధం వాడాడు ఇవన్నీ తెలియాల్సి ఉందని ముందస్తు జాగ్రత్తగా ఘటనా స్థలంలో బాంబ్ క్లియరింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ట్రంప్‌పై కాల్పులను ఆయనపై హత్యాయత్నంగానే భావిస్తున్నామని ఆకోణంనుంచే దర్యాప్తు జరుగుతున్నదన్నారు. సీక్రెట్ సర్వీస్ డైరెక్టర్ కింబర్లీకి అమెరికాప్రతినిధుల సభకు చెందిన ఒక కమిటీ సమన్లు జారీచేసింది. దీనిపై విచారణకు రావాలని ఆదేశించింది.

# నా స్నేహితుడిపై కాల్పులను తీవ్రంగా ఖండిస్తున్నా : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పుల ఘటన ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. దీనిపై ఆయన తీవ్రంగా విచారం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన కాల్పుల ఘటనను యావత్ సమాజం తీవ్రంగా ఖండించింది. ప్రధాన మంత్రి మోడీ సహా అమెరికా మాజీ అధ్యక్షులు, వ్యాపారవేత్తలు ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి హింసాయుత ఘటనలకు తీవులేదని ముక్తకంఠంతో ఉద్ఘాటించారు. 'నా స్నేహితుడు డొనాల్డ్ ట్రంప్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజకీయాల్లో హింసకు తావు లేదు. ఈ ఘటనలో గాయపడివారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని మోడీ పేర్కొన్నారు.

**ఇలాంటి హింసాయుత ఘటనలకు తావులేదు: - బైడెన్. అమెరికా అధ్యక్షుడు:** అమెరికాలో ఇలాంటి దాడులకు చోటులేదని బైడెన్ అన్నారు. ఎన్సిల్వేనియాలోని ట్రంప్ ర్యాలీలో జరిగిన కాల్పులు ఘటనపై నాకు సమాచారం వచ్చింది. ఆయన సురక్షితంగా ఉన్నారని తెలిసి నా మనసు కుదుటపడింది. ఆయన్ని కాపాడిన సీక్రెట్ సర్వీస్‌కి నా ధన్యవాదాలు. ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, ర్యాలీలో ఉన్నవారంతా క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా. ఇలాంటి ఘటనల్ని ఖండించటంలో యావత్ దేశం ఏకతాటిపై నిలవాల్సిన అవసరం ఉంది' 'ట్రంప్‌పై జరిగిన కాల్పుల్లో ఆయనకు పెద్దగా ప్రమాదమేమీ జరగలేదని తెలిసి ఊరట చెందాను. ఆయనతోపాటు ఈ కాల్పుల్లో గాయపడిన వారందరి క్షేమం కోసం ప్రార్థిస్తున్నాం. ఆయనతోపాటు కాల్పుల్లో గాయపడిన వారంది క్షేమం కోసం ప్రార్థిస్తున్నాను. ట్రంప్‌ను కాపాడిన సీక్రెట్ సర్వీస్ సహా ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు. ఇలాంటి హింసకు అమెరికాలో స్థానం లేదు. సీక్రెట్ సర్వీస్ సహా సిబ్బందికి కృతజ్ఞతలు ఇలాంటి హింసకు అమెరికాలో స్థానం లేదు. మనందరం ఈ అసహ్యకరమైన చర్యను ఖండించాలి. ఇది మరింత హింసకు దారితీయకుండా చూసేందుకు మన వంతు కృషి చేయాలని ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అన్నారు. 'తనపై జరిగిన పిరికిపందల దాడి నుంచి ట్రంప్ సురక్షితంగా బయటపడ్డారని తెలిసిన నేను, నా సతీమణి లారా ఊరట చెందాం. వేగంగా స్పందించి ఆయన్ని కాపాడిన సీక్రెట్ సర్వీస్ సిబ్బందిని అభినందిస్తున్నామని మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ వ్యాఖ్యానించారు.

'పెన్సిల్వేనియా లో జరిగిన అర్థరహిత హింసలో గాయపడినా నా తండ్రి ట్రంప్ సహా ఇతరుల కోసం ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. సీక్రెట్ సర్వీస్ సహా ఇతర సిబ్బంది వేగంగా స్పందించి తీసుకున్న చర్యలకు వారికి కృతజ్ఞతలు. ఈ దేశ క్షేమం కోసం మేం ఎప్పుడూ ప్రార్థిస్తూనే ఉంటాం. లవ్‌యూడాడీ' అని ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టుచేసారు.

ట్రంప్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా ఆయన అధ్యక్ష అభ్యర్థిత్వానికి నా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నా. అమెరికా ఇలాంటి కఠినమైన సమయాన్ని రూజ్‌వెల్ట్ సమయంలో ఎదుర్కొంది. సీక్రెట్ సర్వీస్ అసమర్థత లేదా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసి ఉండాలి. వారు వెంటనే రాజీనామా చేయాలని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అన్నారు.

'అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం నన్ను తీవ్రంగా ఆందోళనకు గురిచేసింది. ఇలాంటి చర్యలను అత్యంత కఠినంగా ఖండించాలి. ఆయన త్వరగా సంపూర్ణంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# ట్రంప్‌పై కాల్పులు.. భారీగా పెరిగిన విజయావకాశాలు!

**వాషింగ్టన్, జులై 14:** పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఓ దండగుడు కాల్పులు జరిపిన ఘటన ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన తర్వాత ట్రంప్ విజయావకాశాలు భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. పోల్‌స్టర్ తాజా నివేదికలో వెల్లడించింది. ఈ దాడి అనంతరం ట్రంప్‌కు ప్రజల్లో మద్దతు ఒక్కసారిగా 8 శాతం పెరిగినట్లు పేర్కొంది. దీంతో ఆయన ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ కంటే బాగా ముందంజలో ఉన్నట్లు తెలు స్తోంది. ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచేందుకు 70 శాతం అవకాశాలున్నట్లు అంచనా వేసింది. అంతేకాకుండా ప్రచారానికి విరాళాలు పెరిగినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.

**ట్రంప్‌పై నెట్టింట ప్రశంసలు**

తనపై బుల్లెట్లు దూసుకొచ్చినా ఆయన భయపడలేదు. పైకి లేచి 'ఫైట్.. ఫైట్' అంటూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆయన ఆత్మస్థైర్యంతో మరింత ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్‌కు మద్దతు తెలుపుతూ నెట్టింట కామెంట్లు గుప్పిస్తున్నారు. కాగా అమెరికాలో ఈ యేడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు.

ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెవికి గాయమైంది. వేగంగా స్పందించినందుకు అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు.

# చట్టవిరుద్ధ విధానాల వల్లనే ఈ దాడి

## ట్రంప్‌పై దాడిపట్ల రష్యా స్పందన

**మాస్కో, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన నేపథ్యంలో రష్యా స్పందించింది. అమెరికా చట్ట విరుద్ధమైన విధానాలను ప్రేరేపించిన ఫలితమే ఈ దాడి అని విమర్శించింది. విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని అమెరికాకు హితవు పలికింది.ఉక్రెయిన్ సాయిన్ని నిలిపివేసి.. ఆ మొత్తంతో అమెరికా హితవు పలికింది. ఉక్రెయిన్‌కు సాయాన్ని నిలిపివేసి.. ఆ మొత్తంతో అమెరికాకు శాంతి భద్రతలను బలోపేతం చేసుకోవచ్చని రష్యా విదేశాంగ అధికార ప్రతినిధి మారియ జఖరోవా తెలిపారు. అధికారంలోకి వస్తే ఉక్రేయిన్‌కు మద్దతు ఉపసంహరిస్తానని ట్రంప్ పరోక్షంగా చెప్పడంతో ఆయనపై హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జఖరోవా తెలిపారు. ఉక్రెయిన్ ఆయుధ సహకారం చేసే నాయకులను అమెరికా ప్రజలు ఎన్నుకున్నారని విమర్శించారు. ఈ తరహా చర్యలే రష్యా అధ్యక్షుడిపైనా దాడులకు ప్రేరేపించాయన్నారు. కీవ్‌కు సాయం చేసే బదులు.. ఈ మొత్తాన్ని అమెరికా పోలీస్ వ్యవస్థ బలోపేతానికి వినియోగించుకోవచ్చని సూచించారు. తద్వారా దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని చెప్పారు. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ నేతృత్వంలో ఉక్రె యిన్‌కు అమెరికా అండగా నిలుస్తోంది. రష్యాతో యుద్ధానికి అత్యాధునిక ఆయుధాలను సమకూ రుస్తోంది. అయితే, నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఒకవేళ ట్రంప్ విజయం సాధిస్తే.. ఉక్రెయిన్‌కు సాయం కొనసాగిస్తారా? లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే రష్యా-ఉక్రెయిన్ సమస్యను త్వరతి గతిన పరిష్కరిస్తారని ట్రంప్ సంకేతాలిచ్చారు. దీంతో కీవ్ భయపడుతోంది. ఆయుధ సహకారాన్ని నిలిపివేస్తారేమనని అనుమానిస్తోంది. మరోవైపు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ట్రంప్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నట్లు వెల్లడించారు.

# నేపాల్ కొత్త ప్రధానిగా కెపి శర్మ ఓలి



**కార్‌మండూ, జులై 14:** నేపాల్ నూతన ప్రధానమంత్రిగా కెపి శర్మ ఓలి నియమితులయ్యారు. అంతకుముందు ప్రధానిగా ఉన్న పుష్పకమల్ దహల్ అలియాస్ ప్రచండ (69) నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఇటీవల కుప్పకూలిన విషయం విదితమే. పార్లమెంట్‌లోని ప్రతినిధుల సభలో శుక్రవారం నిర్వహించిన విశ్వాస పరీక్షలో ప్రచండ ఓడిపోయారు. ఈ క్రమంలోనే కెపి శర్మ ఓలి (72) నేతృత్వంలోని సిపిఎన్-యుఎంఎల్, మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా సారథ్యంలోని నేపాలీ కాంగ్రెస్ (ఎన్‌సి)ల కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటికే 165 మంది సభ్యుల (సిపిఎన్-యుఎంఎల్-77, ఎన్‌సి-88) సంతకాలను ఓలి సమర్పించారు. 275 సీట్లున్న సభలో విశ్వాస తీర్మానం నెగ్గడానికి 138 ఓట్లు కావాల్సి ఉండగా, ప్రచండకు అనుకూలంగా 63 ఓట్లు మాత్రమే వచ్చాయి. 194 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. దీంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి వైదొలగారు. కొత్త ప్రధానిగా ఓలిని దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ నియమించారు. ఓలితోపాటు కొత్త మంత్రివర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేయనుంది. కొన్ని రోజుల క్రితమే ఓలి, దేవ్‌బాల మధ్య అధికారాన్ని పంచుకోవడంపై ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తొలి 18 నెలలు ఓలి ప్రధానిగా ఉంటారు. ఆయన ఇదివరకు రెండుసార్లు ప్రధానిగా పని చేశారు. ఆ తర్వాత పార్లమెంటు గడువు ముగిసే వరకూ దేవ్‌బా ప్రధానిగా కొనసాగుతారు.

# ఉన్నతాధికారులపై ఉత్తర కొరియా అధినేత వేటు



**ప్యాంగాంగ్, (ఉత్తరకొరియా) ,జులై 14:** ఉత్తర కొరియా నియంత కిమ్‌జోంగ్ ఉన్ తాజాగా పలువురు ఉన్నతాధికారులను డిస్మిస్ చేశారు. ఉత్తర కొరియా నియంత కిమ్‌జోంగ్ ఉన్ తాజాగా పలువురు ఉన్నతాధికారులను విధుల నుంచి తొలగించినట్లుగా అంతర్జాతీయ మీడి యా వెల్లడించింది. తమ దేశంలో నిర్మిస్తున్న కొత్త నగర నిర్మాణంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించినందుకు కిమ్ వారిపై వేటు వేసిటనట్లు మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ మీడియా వివరాల ప్రకారం కొత్త అపార్ట్‌మెంట్‌లు, హోటళ్లు, స్కీరిసార్ట్, వాణిజ్య, సాంస్కృతిక, వైద్యసదుపాయాలతో సామ్‌జియోన్‌లో 'సోషల్ ధామం' నిర్మాణం చేపట్టారు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సందర్శించిన సందర్భంగా కిమ్ మాట్లాడుతూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ అధికారుల బాధ్యాతా రాహిత్యం వల్లే పనులు నాసిరంగా జరుగుతు న్నాయని, ఆర్థికంగా నష్టం వాటిల్లిం దని పేర్కొంటూ పలువురు ఉన్నతాధికారులను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర నిర్మాణ నియంత్రణ మంత్రిగా నియమించిన రి సన్ చోల్ డిసెంబర్ నుంచి ఒక్కసారి కూడా ఈ పనులను పర్యవేక్షించ లేదన్నారు. హాజరు కావాల్సిందిగా ఆయన్ను ఆదేశించారు. ప్రాజెక్ట్ నిర్మాణ తనిఖీ కమిటీ సభ్యులందరినీ కిమ్ సస్పెండ్‌చేశారు. దేశీయ పర్యాటకుల కోసం కొత్తగా నిర్మించిన హోటళ్లను సందర్శించిన కిమ్ వాటి నిర్మాణంలో ఆధునిక లేదని, పాత పద్ధతిలో, నాసిరకంగా నిర్మాణాలు చేపడతున్నారని అసతృప్తి వ్యక్తం చేశారు. వాటిని పునర్మించాలని అధికారులను ఆదేశించారు.

# లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ నేతగా గౌరవ్ గొగోయ్



**న్యూఢిల్లీ,జులై 15:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అస్సాంలో ముఖ్య నేత అయిన గౌరవ్ గొగోయ్‌ను లోక్‌సభలో డిప్యూటి నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఈ నిర్ణయానికి సంబంధించిన లేఖను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ పంపింది. లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటిలీడర్, చీఫ్ విప్, ఇదనదరు విప్‌లను కాంగ్రెస్ పార్లీమెంటరీపార్టీచైర్‌పర్సన్ సోనియా గాంధీ నియమించారని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఈ మేరకు లేఖను సోనియా గాంధీ పంపించారన్నారు. కాగా కేరళ నుంచి ఎనిమిదిసార్లు ఎన్నికైన కొడికున్నిల్ సురేష్ లోక్‌సభలో పార్టీచీఫ్ విప్‌గా వ్యవహరిస్తారని కేసి వేనుగోపాల్ తెలిపారు. విరుద్‌నగర్ ఎంపి మాణికం ఠాగూర్, కిషన్‌గంజ్ ఎంపి మహ్మద్‌జావేద్ లోక్‌సభలో పార్టీ విప్‌లుగా ఉంటారన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మార్గనిర్దేశంలో కాంగ్రెస్, ఇం డి యాకూటమి పార్టీలుప్రజల సమస్యలపై శక్తివంతంగా పనిచేస్తాయని వేణుగోపాల్ తెలిపారు.

# బిజెపి గూటికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ ఆర్య



**భోపాల్,జులై 14:** మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ ఆర్య భారతీయ జనతా పార్టీలో చేరారు. పదవీ విరమణ చేసిన దాదాపు మూడు నెలల అనంతరం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. భోపాల్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర విభాగం చీఫ్ డాక్టర్ రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. 1962 ఏప్రిల్ 28న జన్మించిన జస్టిస్ ఆర్య 1984 ఆగస్టులో న్యాయవాదిగా విధుల్లో చేరారు. 2003 ఆగస్టు 26న మధ్యప్రదేశ్ సీనియర్ న్యాయవ్యాదిగా నియమితులయ్యారు. 2013 సెప్టెంబర్ 12న మధ్యప్రదేశ్ న్యాయమూర్తిగా నియమితులైన ఆయన..2015 మార్చి 26న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. తన వృత్తిజీవితంలో అనేక కేసులను పరిష్కరించి తనకంటూ గుర్తింపు సంపాదించారు. 2021లో ఇండోర్‌లో జరిగిన న్యూ ఇయర్ ఈవెంట్‌లో చెలరేగిన మతరపరమైన ఘర్షనలు, హాస్య నటులు మునావర్ ఫరూకీ, నలిన్ యాదవ్ కోవిడ్ -19 ప్రొటోకాల్‌ను ఉల్లంఘించిన కేసులను విచారించారు. 2020లో మరొక ముఖ్యమైన కేసులో యువతితో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఓ నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ..యువతితో అతడికి రాఖీ కట్టించారు. ఇకపై తనను ఓ సోదరిగా భావిం చాలని ఆమెకు ఎటువంటి హాని చేయకుడదని షరతులు విధించారు. కాగా ఈ తీర్పు పలువురు విమర్శించడంతో సుప్రీం కోర్టు రద్దు చేసింది.


# మణిపూర్‌లో కాల్పులు.. సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి



**ఇంఫాల్, జులై 14 :**మణిపూర్‌లో సాయుధ దుండగుల హింసాత్మక దాడులు కొనసాగుతున్నాయి. ఆదివారం మణిపూర్‌లోని జిరి బామ్‌లో సెంట్రల్ రిజర్వుడు పోలీసు ఫోర్స్, రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సాయుధ తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సిఆర్‌పిఎఫ్ జవాన్‌తో పాటు మరో ముగ్గురు గాయపడ్డారు. ఉదయం 9.40 గంటలకు గుర్తుతెలియని దుండగుడు 20వ సిఆర్‌పిఎఫ్ బెటాలియన్‌పై కాల్పులు జరిపినట్లు పోలీసు అధికారులు తెలిపారు. సిఆర్ పిఎఫ్ బలగాలు, పోలీసులు మాన్‌బంగ్ గ్రామం లో చేపట్టిన సెర్చ్ ఆపరేషన్ సమయంలో జరిగినట్లు పేర్కొన్నారు. ఈ కాల్పుల్లో సిఆర్‌పిఎఫ్ జవాన్ అజయ్‌కుమార్ (43), జిరి బాగ్ ఎస్ఐతోపాటు ముగ్గురికి గాయాలు అయి నట్లు అధికారులు తెలిపారు. ఇక.. ఇటీవల కాలంలో జిరిబామ్ ప్రాం తంలో పలు హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటు న్నాయి. జూన్‌లో కుకీ, మైతేయి వర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణల్లో సుమారు 70 ఇళ్లు, పోలీసు పోస్టులకు తిరుగుబాటుదారులు నిప్పంటించారు.

# ఉత్తర, దక్షిణభారత్‌ను వణికిస్తున్న వర్షాలు, వరదలు

**న్యూఢిల్లీ,జులై 14:** ఈశాన్యరాష్ట్రాలనుంచి ఇటు ఉత్తర భారత్‌ను కూడా వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి.ఉత్తరాఖండ్‌లో పోటెత్తిన వరదలకు చార్‌ధామ్ యాత్రకూడా తాత్కాలికంగా నిలిచిపోయింది. బీహార్,యుపి రాష్ట్రాలతోపాటు దక్షిణాదిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలను వరదలు వర్షాలు వణికిస్తున్నాయి. బీహార్‌లో బాగమతి నది పొంగి ప్రవహిస్తుండటంతో ఇళ్లలోనికి వరదనీరు వచ్చిచేరింది. ముజఫరాపూర్‌లో ఇళ్లు, పాఠశాలల్లోకి వరదనీరుచేరిపోయింది. జిల్లాలోని సుమారు 18 పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొన్నది. వరదలకారణంగా అనేక కుటుంబాలకు జిల్లా కేంద్రంతో కనెక్టివిటీ కట్ అయిపోయింది. జిల్లాలోని అనేక గ్రామాల్లో ఉన్న విద్యాసంస్థలన్నీ వరదనీటితో నిండిపోయాయి. సకాలంలో స్కూళ్లకు చేరినా మోకాలిలోతు నీటిలో నిలుచుని ఉన్నామని ఉపాధ్యాయలు చెపుతున్నారు. అందుకోసమే చిన్నారులకు శెలవులు ప్రకటించారు. బగ్రి, బాస్ఘట్ట పంచాయతీలు వందలాది ఇళ్లలోకి వరదనీరు వచ్చిచేరింది. అలాగే నదీ తీరం వెంబడి గట్టు కోతకు గురవుతుండటంతో మరింత ముంపు పరిస్థితి ఏర్పడింది. బాగమతి నది గాంజియానుంచి బకూచిచౌక్‌వరకూ ఈ నదికి వచ్చిన వరదలతో ఈప్రాంతాలన్నీ సతమతం అయ్యాయి. బాగమతి నదీనీటిమట్టం మరింతపెరిగినట్లు తేలిందని కాట్రా సర్కిల్ అధికారి మధుమిత కుమారి వెల్లడించారు. అందువల్లవెంటనే ఈప్రాంతాలన్నింటికీ పడవ లను పంపించినట్లు ఆమె తెలిపారు. తమిళ నాడులోని తీరప్రాంత జిల్లాలన్నింటికీ భారీ వర్షాల తాకిడి ఎక్కువ ఉంది. అలాగే చెన్నైలో కురుస్తున్న భారీ వర్షాలకు అనేకప్రాంతాల్లో నివాసితులు ఇళ్లు ఖాళీచేసి సురక్షితప్రాంతాలకు తరలివెళ్లారు. ఎప్పటికప్పుడు వరదపరిస్థితిని సమీక్షిస్తున్న వాతావరణశాఖ మరో మూడు రోజుల పాటు ఇవే పరిస్థితులు కొనసాగుతాయని అన్నారు. చెన్నైలో ఈ వారం మొత్తం విభిన్న వాతావరణ సూచనలు వచ్చాయి. ఒకమోసనతరునుంచి భారీ వర్షాలు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడా ప్రజలను భయాందోళనలకు గురిచేసాయి. చెన్నైనగరంలో ఉన్న 40 లోతట్లు ప్రాంతాల్లో ఉపద్రవ నివారణ చర్యలుచేపట్టామని



చెన్నై కమిషనర్ వెల్లడించారు. మోటార్ల సా యంతో నీటిని బయటకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇదే పరిస్థితి చెన్నై, ఇతర తమిళనాడు కోస్తాప్రాంతానికి మరో నాలుగు రోజులుపాటు కొనసాగుతుందని వాతా వరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.



# తిరుమలలో భారీ వర్షాలకు కూలిన చెట్టు

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శనివారంరాత్రి కురిసిన భారీ వర్షానికి రింగురోడ్డులోని బాటగంగమ్మ ఆలయం వద్ద భారీ చెట్టు నేలకొరిగింది. రోడ్డుకడ్డంగా పడటంతో ఆదివారం ఉదయం వరకు అలాగే వదిలేశారు. చెట్టును తొలగించకపోవడంతో మధ్యాహ్నం వరకు వాహనాల పార్కింగ్‌కు భక్తులు ఇబ్బందులు పడ్డారు. పార్కింగ్‌లో ఉన్న వాహనాలను బయటకు తీసుకురావడానికి భక్తులు గంటల తరబడి నిరీక్షించారు. మధ్యాహ్నం తరువాత చెట్టును టిటిడి అటవీశాఖ తొలగించడంతో భక్తుల వాహనాలు తీశారు.



టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలయ్య

# వైఎస్సార్సీ పాలన స్కామ్‌ల మయం

## జగన్‌పై ఎమ్మెల్యే బాలయ్య తీవ్ర విమర్శలు

**హిందూపురం, జూలై 14 ప్రభాతవార్త :** కొత్తగా రాష్ట్రం ఏర్పడి అభివృద్ధిబాటలో చంద్రబాబు పాలిస్తున్న సమయంలో పొరపాటుగా ఐదేళ్ల క్రితం వైసిపి పాలన ఏర్పడి స్కాంల మయంగా చేసిందని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం టిడ్కో ఇళ్ల నిర్మాణాల పరిశీలన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో ఇసుక, మద్యం, మైన్స్ వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను జగన్ మోసం చేశారన్నారు. ఇప్పుడు చంద్రబాబు పాలనలో కొత్తగా డిఎస్‌సికి నోటిఫికేషన్ ఇచ్చి 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ జరగనుందన్నారు. 2014-19 టిడిపి పాలనలో హిందూపురంలో 2786 టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభిస్తే నేటికి అవి పూర్తికాలేదన్నారు. 6 నెలల్లో బిల్డింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు వినియోగంలోకిన వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు చిలమత్తూరు మండలం సోమగట్టలో మినరల్‌వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని కెవిఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద కైవారం తాతయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నుండి నిత్యాన్నదానం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే హాజరై లాంఛనంగా ప్రారంభించారు. 20 ఏళ్లుగా హిందూపురంలో జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినా నెరవేరలేదని ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో ఇంటి పట్టాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని బాలయ్య హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రామాంజి, ప్రశాంత్, అంజిబాబు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రైవేటు బస్టాండ్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం మున్సిపల్ సాధారణ నిధులు 44.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, కౌన్సిల్ విపక్షనేత డిఇ రమేష్, నాయకులు నెడ్డప్ప, భాస్కర్, బేవనహల్లి ఆనంద్, చంద్రమోహన్‌యాదవ్, మంగేష్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్‌కుమార్, అమర్నాథ్, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా మున్సిపల్ మార్కెట్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జనసేన జిల్లా అధికారప్రతినిధి నిమ్మకాయల రాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేశారు.




దక్షిణ భారత దేశ వేదమహాసభలో ప్రసంగిస్తున్న బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి


# వేద పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి సాధిస్తా

## ఎంఎల్‌ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం పేరుకు తగ్గట్లు ధార్మిక,ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా తీర్చిదిద్దుతామని ఇక్కడ వేదపాఠశాలను నిర్వహించుటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో చర్చించి దేవాదాయశాఖ ద్వారా మంజూరు చేయిస్తామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. ఇక్కడి కైలాసగిరి పర్వత పంక్తుల్లోని దేవస్థానం నిర్వహిస్తున్న గంగాసదన్‌లో నాలుగు రోజుల పాటు జనార్ధన సరస్వతీ సంస్కృత ట్రస్టు సారథ్యంలో నిర్వహించిన దక్షిణ బారత దేశ వేదమహాసభల 15వ వార్షికోత్సవం ముగింపు సమావేశానికి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చారు. ఆయనతో పాటు ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మెన్ తూములూరి సాయినాథ్‌శర్మ మాట్లాడుతూ వేదం పరిరక్షణకు, ప్రచారానికి ట్రస్టు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు పోతుందన్నారు. 15 సంవత్సరాలుగా ఒక్కొక్క పుణ్యక్షేత్రంలో మహాసభలను ఏర్పాటు చేస్తూ 'వేదం ప్రాధాన్యతను' వివరిస్తున్నామన్నారు. అంతేకాక ఒక్కొక్క జిల్లాలో కనీసం నాలుగువేదాల్లో 100 మందిని శిక్షణ ఇవ్వాలన్నది తమ లక్ష్యమన్నారు. ఇందుకు ట్రస్టు విశేష కృషి చేస్తుందన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 15వ మహాసభలుగా ఏర్పాటు చేసామన్నారు. మహాసభల్లో రెండు రోజులు 170 మంది నాలుగువేదాల్లో శిక్షణ పొందిన వారికి రాత పరీక్షలు నిర్వహించారు. వారికి ముగింపు సందర్భంగా ఆదివారం నాటి సభలో ధృవీకరణ పత్రాలను శాసనసభ్యుడు వెంకటసుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి బహూకరించారు. సభల్లో సుమారు 400 మందికి పైగా వేదపండితులు పాల్గొన్నారు.

# జీవనప్రమాణాల మెరుగే లక్ష్యంగా మిషన్‌లైఫ్ : సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 14, ప్రభాతవార్త :** రాష్ట్రప్రజల జీవన ప్రమాణాల పెంపొందించటమే లక్ష్యంగా మిషన్‌లైఫ్ పనిచేయటం అభినందనీయమని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో మిషన్‌లైఫ్ కార్యక్రమానికి సంబందించిన బిఈఈ దక్షణాదిరాష్ట్రాల మీడియా సలహాదారు ఏ.చంద్రశేఖరరెడ్డి రూపొందించిన పోస్టర్‌ను ఆదివారం సియం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లా డుతూ కేంద్రప్రభుత్వ సహకారంతో బ్యూరోఆఫ్ ఎనర్జీ ఏఫిషియన్సీ(బిఈఈ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్‌లైఫ్ కార్యక్రమంతో రాష్ట్రం సుస్థిర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రధా నమంత్రి నరేంద్రమోడీ దర్శనికతతో రాష్ట్రాన్ని బాగస్వామ్యం చేస్తూ అమలు చేస్తున్న ఈ ప్రతి ష్టాత్మక కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అం దిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, పరిశ్రమకు నాణ్యమైన విద్యుత్‌ను అందించే విధంగా సమగ్ర కార్యాచరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుస్థిర పర్యాటకం, సేం ద్రియ వ్యవ సాయాన్ని ప్రోత్స హించటం, పెట్టుబడు లను ఆకర్షించటంతోపాటు ఆర్థిక స్థితి స్తాపకత, జిడిపి వృద్ధిని మిషన్‌లైఫ్ కార్యక్రమం బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. సౌరవిద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించటం, ఎల్ఈడి లైట్లు వినియోగిం చటం, విద్యుత్ వాహనాల వినియోగం పెంచటం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతూ విద్యుత్‌ను ఆదాచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్, చంద్రశేఖర రెడ్డితదితరులు పాల్గొన్నారు.




మిషన్‌లైఫ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

## నేడు కెసిఆర్ పిటిషన్‌పై విచారణ

# చేపట్టనున్న సుప్రీంకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** విద్యుత్ కొనుగోలు వ్యవహారంలో విచారణ కమిషన్ ఏర్పాటు అక్రమమని, దానిని రద్దు చేయాలని పెట్టుకున్న పిటీషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్ విచారణ జూలై 15(సోమవారం)న జరుగనున్నది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్థివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం సోమవారం కేసు విచారణ చేపట్టనున్నది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ అక్రమమని ప్రకటించాలని కోరుతూ మాజీ సిఎం కెసిఆర్ పిటీషన్ దాఖలు చేశారు. తెలంగాణకు చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడం, మణుగురులో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం, దామరచర్లలో యాదగిరి థర్మల్ ప్లాంట్ నిర్మించడం వంటి విషయాలలో విచారణ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ సరైనది కాదని ఆయన తన పిటీషన్‌లో పేర్కొన్నారు.

# దుర్గమ్మకు భాగ్యనగర్ మహంకాళి అమ్మవారి బంగారు బోనం

## ఆదివారం దుర్గమ్మకు బోనాలందించిన 4350 భక్తబృంద సభ్యులు

**ఇంద్రకీలాద్రి, జూలై 14, ప్రభాతవార్త :** బెజవాడ దుర్గమ్మకు అంగరంగ వైభవంగా హైదరాబాద్‌లోని భాగ్యనగర్‌కు చెందిన శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయ ఊరేగింపు కమిటీ బంగారు బోనం, ఆషాడం సారె, పటు వస్త్రములను సమర్పించారు. ముందుగా హైదరాబాద్ కమిటీవారు 1000 మంది బృందం జమ్మిదొడ్డి వద్దకు చేరుకుని అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం రథం సెంటర్ వద్దకు చేరుకున్నారు. దుర్గాఘాట్ వద్ద గంగ తెప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి వారు దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు బంగారుబోనాలను, పట్టువస్త్రా లను, ఆషాడం సారెను మహామండపంలోని 6వ అంతస్తుకు చేరకుని అక్కడి అమ్మవారి వద్ద వుంచి పూజాదికాలు నిర్వహించారు. అనంతరం కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య, ఇతర కమిటీ సభ్యులకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రములను, దుర్గమ్మ జ్ఞాపికలను ఇఓ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**ఆషాడం సారె సమర్పణకు వెల్లువెత్తిన భక్తబృందాలు :** బృందాలు వారు కలిపి మొత్తం 65 బృందాలు, 4350 మంది సభ్యులు దుర్గమ్మకు ఆషాడం సారెను వేడుకగా తీసుకురాగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఈ భక్తబృందాలవారికి స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్ళగా, దుర్గమ్మ దర్శనానంతరం వారు మహామండపం లోని 6 వ అంతస్తు లోని దుర్గమ్మవారికి ఆషాడం సారెను సమర్పించారు. అక్కడ ప్రత్యేక పూజలు పూర్తయిన తరువాత భక్తబృందాల వారికి వేదాశీర్వచనాలు పండితులు అందించారు.





హైదరాబాద్ భాగ్యనగర్ ఉమ్మడి దేవాలయాల కమిటీ తెచ్చిన ఆషాడమాసం బోనాలకు స్వాగతం పలుకుతున్న ఇఓ కెఎస్ రామారావు, బంగారు హారాన్ని అందజేస్తున్న దాతలు

**ఆదివారం సాయంత్రానికి రు.51లక్షల ఆదాయం:** దుర్గమ్మను దర్శించుకోడానికి ఒక్క ఆదివారం సాయంత్రం 7గంటల వరకు వచ్చిన 52వేలమంది భక్తుల ద్వారా రు.51లక్షల16వేల 548ల ఆదాయం లభించినట్లు ఇఓ రామారావు తెలిపారు.

**దుర్గమ్మకు బంగారు హారం కానుక:** దుర్గమ్మకు ఆదివారం గుంటూరుకు చెందిన ఎస్ హనుమాన్, ఎస్‌విఆర్‌ఎల్ జ్యోతిలు 71 గ్రాముల బరువుకల లక్ష్మీ కాసుల హారం బంగారు హారాన్ని కానుకగా ఇఓ కెఎస్ రామారావు అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.

**26న హైదరాబాద్ పాతబస్తీ అమ్మవార్లకు దుర్గమ్మ బోనాలు:** బెజవాడ దుర్గమ్మ ఆలయం తరపున హైదరాబాద్ పాతబస్తీలోని అమ్మవార్లకు ఈనెల 26న పట్టువస్త్ర సమర్పణ చేయనున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**19 నుండి శాకంబరి దేవి ఉత్సవాలు:** దుర్గమ్మ శాకంబరిగా దర్శనమిచ్చే శాకంబరి ఉత్సవాలను ఈ నెల 19 నుండి 21 వరకు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**దుర్గమ్మకు నాట్యనీరాజనానికి పరవశించిన భక్తజనం :** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న ధర్మపథంలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌కు చెందిన శ్రీ వారాహీ డాన్స్ అకాడమి నాట్యాచార్యులు శంకరమంచి ఆదిలక్ష్మి మరియు శిష్యబృందం సమర్పించిన నాట్యార్చనతో భక్తులు పరవశించారు. దుర్గమ్మను కీర్తిస్తు సాగిన కీర్తనలకనుగుణంగా సాగిన నాట్యరీతులు ఎంతో అలరించాయి.

**వారాహి నవరాత్రోత్సవాలకు నేడు పూర్ణాహుతి:** దుర్గమ్మ ఆలయంలో ఆషాడమాసంలో నిర్వహించే శ్రీ వారాహీ నవరాత్రోత్సవాలకు సోమవారం ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

# తెరుచుకున్న జగన్నాథుని రత్నభాండాగార్

## మధ్యాహ్నం 1.28 గంటలకు తెరిచిన ప్రత్యేక కమిటీ

## సొమ్మసిల్లి పడిపోయిన పూరీ ఎస్పీ

## జీర్ణావస్థకు చేరిన బాక్సుల స్థానంలో కొత్తవి ఏర్పాటు

## పొద్దుపోవడంతో లెక్కింపును నిలిపివేసిన కమిటీ బృందం

**పూరి, జులై 14:** జగన్నాథ రథయాత్ర అనంతరం పూరిలో ఇపుడు రత్న భాండాగారంపైనే దేశం నలుమూలల ప్రజలు ఆసక్తితో చూస్తున్నారు. అధికారుల బృందం ఎట్టకేలకు ఆదివారం మధ్యాహ్నం 1.28 గంటలకు భాండాగారాన్ని తెరిచింది. రత్నభాండాగారం తెరవనున్న క్రమంలో ఉదయాన్నే శ్రీక్షేత్రంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండిచా మందిరానికివెళ్లి జగన్నాథుడి అనుమతులు తీసుకున్నారు. లోకనాథ ఆలయానికి చేరుకుని అక్కడ పూజలుచేసారు. ఆజ్ఞమాల తీసుకుని శ్రీచక్రం అంటే ఖజానా గదివద్దకు చేరారు. అంతకుముందు శ్రీచక్రానికి రక్షణగా ఉన్న విమలాదేవి, మహాలక్షిన సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఆ తల్లుల అనుమతిలోరత్నభాండాగారం తెరిచారు. గదిలో సర్పాలు ఉన్నాయన్న అనుమానంతో ముందు జాగ్రత్తచర్యలుగా స్నేక్ హెల్ప్‌లైన్, 40 మందితో కూడి ఒడిఆర్‌ఎఫ్ బృందాలను ఆలయం వెలుపల సిద్ధంచేసారు. రత్నభాండాగారంపై ఒడిశా ప్రభుత్వం నియమించిన కమిటీ చైర్మన్‌జస్టిస్ బిశ్వనాథ్ రథ్, ఆకమిటీ సభ్యుడు సిబికె మహంతి, ఆలయ పాలనాధికారి అరవిందపాడి, పూరీజిల్లా కలెక్టర్ సిద్ధార్థ శంకర్ స్వైన్, పురావస్తుశాఖ ఇంజనీర్ ఎన్సీపాల్, పూరీ రాజప్రతినిధితోపాటు ఐదుగురు ఆలయ సేవాయత్‌లు రత్నభాండాగారంలోపలికి వెళ్లారు. కాగా మద్యాహ్నం 1.28 గంటలకు రహస్యగది తలుపులు తెరిచారు. అయితే సాయంత్రం చీకటి పడుతుండటంతో భాండాగారంలో లెక్కింపు, పరిశీలన కార్యక్రమాలను నిలిపివేసి బృందాలు వెనక్కి వచ్చేసాయి. తిరిగి మళ్లీ లెక్కింపు, తరలింపునకు ప్రత్యేక తేదీ ప్రకటిస్తామని ఈ కమిటీప్రతినిధులు వెల్లడించారు. సంపద ఉన్న పెట్టెలు జీర్ణావస్థకు చేరితే వాటిని మార్చేందుకు 15 చెక్కపెట్టెలను కూడా సిద్ధంచేసారు. వాటిలో ఆరింటిని రహస్యగదివద్దకు ఆదివారం ఉదయమే తరలించారు. శ్రీక్షేత్రంలో జగన్నాథుడికి నిత్యం 119 మూలికాసేవలు జరుగుతాయి. వీటిని నిర్ణీత వేళల్లో సేవాయత్‌లు చేస్తారు. సేవలకు అంతరాయం లేకుండా భాండాగారం తెరిచేందుకు అధికారులు ముందే ఏర్పాట్లుచేసారు.



రత్నభాండాగారం సంపదను మరోచోటికి తరలించి పూర్తి పటిష్టమైన భద్రతమధ్యనే లెక్కిస్తారని తెలుస్తోంది. ఆభరణాల లెక్కింపు తదితరప్రక్రియనంతా ఒడిశా ప్రభుత్వం డిజిటైజేషన్‌చేస్తోంది. ప్రస్తుతం పూరీలో రథయాత్ర ఉన్నందున 19వరకూ జగన్నాథ, బలభద్ర, సుభద్రలు ఆలయం వెలుపలే ఉంటారు. అందువల్ల లెక్కింపునకు ఎన్నిరోజులు పడుతుందనేది అధికారులు చెప్పలేకపోతున్నారు. 11 మందితోకూడిన ప్రత్యేకబృందం కొత్తగా తయారుచేసిన బాక్స్‌ల్లో వాటిని తరలించినట్లు ఆలయం చీఫ్ అరబింద పథే వెల్లడించారు. లోపలి ఛాంబర్ తెరిచే ఉంటుందని, పూర్తిప్రక్రియ ముగించేందుకు తేదీలుప్రకటిస్తామన్నారు. పొద్దుపోవడంతో ఆదివారం నగల విలువ లెక్కింపును అధికారులు నిలిపివేసారు.

పూరీ జగన్నాథుడి రత్నభాండాగారాన్ని 1978లో లెక్కించారు. ఆనాడు లెక్కింపు పూర్తిచేయడానికి 70 రోజులుపట్టింది. అప్పట్లో కొన్నింటిని వదిలేయడంతో లెక్కలపై సందేహాలు వెల్లువెత్తాయి. హైకోర్టులో దాఖలైన వ్యాజ్యంపై విచారణచేసిన న్యాయస్థానం భాండాగారం తెరిచి సంపద లెక్కించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థించింది. రహస్య గదులు జీర్ణావస్థకు చేరి వర్షపునీరు లీకై గోడలు బీటలు వారుతునానయి. వాటిని మరమ్మతులు చేయాలని 2018లోనే కోర్టులు పురావస్తుశాఖకు ఆదేశాలిచ్చాయి. మళ్లీ 2019 ఏప్రిల్ ఆరోతేదీ నవీన్ సర్కారు 13 మంది అధ్యయనసంఘం తలుపులు తెరిచేందుకువెళితే రహస్యగది తాళం చెవి కనిపించలేదు. దీనితో ఆనాడు వెనక్కి వచ్చేసారు. రెండో తాళం చెవి పూరి కలెక్టరేట్ ట్రెజరీలో ఉన్నట్లుగుర్తించారు. అయితే బిజెపి అధికారంలోకి వచ్చాక రత్నభాండాగారం తెరిపిస్తామని బిజెపి ప్రచారం చేసుకుంది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథ్‌రథ్ అధ్యక్షతన 16 మందితో కమిటీవేసింది.

### సొమ్మసిల్లి పడిపోయిన ఎస్పీ

పూరి జగన్నాథుని రత్నభాండాగారం తలుపులు మధ్యాహ్నం తెరుచుకోగానే అక్కడి బృందంలో ఉన్న పూరి జిల్లా ఎస్పీ పినాక్‌మిశ్రా గదిలో సొమ్మసిల్లిపడిపోయారు. దానితో ఆయన్ను ఆలయ పరిసరాల్లో ఏర్పాటుచేసిన వైద్యశిబిరానికి తరలించారు. డాక్టర్ సిబికె మహంతి ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఎస్పీ ఆరోగ్యపరిస్థితికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. కేరళలోని పద్మనాభ ఆలయం తరహాలోనే రత్నభాండాగారానికి కాలసర్పాలు కాపలా ఉంటాయన్న ప్రచారంపై అధికారులు కూడా పాములు పట్టే ప్రత్యేక బృందాలను కూడా సిద్ధంచేసారు.

# జిపిఎస్‌ను తక్షణం రద్దు చేయాలి

## ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్

**విజయవాడ, జూలై 14, ప్రభాతవార్త:** జిపిఎస్ అమలుపై జూలై 12న గెజిట్ నోటిఫికేషన్‌ను తక్షణం రద్దు చేయాలని, 16వ తేదీ జరిగే క్యాబినెట్ సమావేశంలో రద్దు నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తామని మాటిచ్చి అధికారంలోకి రాగానే మాటతప్పిన జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా రాష్ట్ర ఉద్యోగులందరూ కలిసికట్టుగా కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడానికి కృషి చేశారన్నారు. జిపిఎస్ అమలు చేస్తున్నట్లు వచ్చిన జీఓ పై సిపిఎస్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓపిఎస్ అమలు చేయడానికి కమిటీ వేసి సంవత్సరంలోపు నిర్ణయం తీసుకుంటామని జనసేన అధ్యక్షులు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సిపిఎస్ ఉద్యోగులకిచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెంటనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కోరుతున్నామన్నారు.

## సినీ తారలపై అసభ్యకర వ్యాఖ్యలు

# ఐదు యూట్యూబ్ చానళ్లు రద్దు చేయించిన 'మా'

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** సినీ తారలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ, వారి కుటుంబ, వ్యక్తిగత విషయాలపై దుష్ప్రచారం చేస్తున్న ఐదు యూ ట్యూబ్ ఛానళ్లపై చర్యలు తీసుకున్నట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ వెల్లడించారు. ఈ మేరకు ఒక ప్రకటనలో నటీనటులపై అసభ్యంగా కామెంట్లతో మనశిక క్షోభకు గురిచేస్తున్న ఐదు యూ ట్యూబ్ ఛానళ్లను రద్దు చేయించినట్లు చెప్పారు. వీటిలో జస్ట్ వాచ్ బీబీసీ, ట్రోల్స్ రాజా, బచిన లలిత్, హైదరాబాద్ కుర్రాడు, ఎక్స్‌వైజెడ్ఎడిట్‌జెడ్007 యూ ట్యూబ్ ఛానళ్లు ఉన్నాయి. వీటిపై యూ ట్యూబ్ సంస్థకు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లేఖ రాసింది. సినీ తారలపై అభ్యంతరకరంగా ప్రచారం చేస్తున్న యూ ట్యూబ్ చానల్స్ వైఖరిపై ఆ లేఖలో వివరించారు. కాగా నటీ నటులపై అసభ్యకర, అశ్లీల వీడియోలు చేస్తున్న యూ ట్యూబర్లకు మంచు విష్ణువర్ధన్ వార్నింగ్ ఇచ్చి రెండు రోజులు కాకముందే చర్యలు తీసుకున్నారు. యూ ట్యూబర్లు నటీ నటులు, వారి కుటుంబీకులపై పెట్టిన వీడియోలు, పోస్టులను 48 గంటల్లో తొలగించాలని రెండు రోజుల క్రితం హెచ్చరించారు. అలా తొలగించని పక్షంలో అటువంటి యూ ట్యూబర్లపై క్రిమినల్ కేసులు పెట్టి వాటిని మూసివేయిస్తామని స్పష్టం చేసినా, దానిపై స్పందించక పోవడంతో పూర్తిగా రద్దు చేయించినట్లు వెల్లడించారు.



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

## హోమియోపతి మెడిసిన్‌కు ఎలాంటి సైడ్‌ఎఫెక్టులుండవు

### త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), జులై 14, ప్రభాతవార్త:** హోమియోపతి మెడిసన్‌కు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని మందులు అతి తక్కువకే లభిస్తాయని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి పేర్కొన్నారు. దేవ్స్ హుమియోపతి మెడికల్ కాలజ్ అండ్ హాస్పిటల్ ప్రిన్సిపల్ మర్రి రంగా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నేషనల్ హుమియోపతి సెమినార్‌ను తార్నాకలోని ఐపీసీటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సదస్సుల వల్ల డాక్టర్లు రీసర్చ్ చేసిన వాటిని విద్యార్థులతో పంచుకోవడానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఆయూష్ కింద ఉన్న మెడిసిన్స్ వల్ల యునాని అలోపతి, ఆయుర్వేదిక్, నేచురోపతి లాంటి మందుల ద్వార ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్ లేకుండా తక్కువ ధరల్లో మందులు లభిస్తాయని వీటిని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం వైద్యం కోట్లది రూపాయలను ఖర్చుచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలని పేర్కొన్నారు. అంతకు ముందు ప్రొ.డా. లింగారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఎక్సైజ్ శాఖ దృష్టి

### ఫంక్షన్లలో అనుమతి లేకుండా భారీస్థాయిలో వినియోగం

### అక్రమమద్యం తెస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** తెలంగాణలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్) పై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ దృష్టి సారించింది. విందులు, ఈవెంట్లలో భారీ స్థాయిలో అక్రమ మద్యం వినియోగిస్తే ఇకపై చర్యలు తప్పవని హెచ్చరించింది. విదేశాల నుంచో ఇతర రాష్ట్రాల నుంచో మద్యం అక్రమంగా తీసుకొచ్చి ప్రైవేటు పార్టీలు చేసుకుంటే ఎంతటి వారినైనా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఇటీవలి కాలంలో ఎన్‌డిపిఎల్ కేసులు పెరుగుతుండటంతో ఎక్కడికక్కడ స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలని ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడ ఫంక్షన్లు, పార్టీలు జరిగినా అక్కడ సిట్టింగ్ ఆప్షన్ ఉంటే తప్పనిసరిగా మఫ్టీలో నిఘా పెట్టాలనీ స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కల్తీ మద్యాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలనీ, 100 నుంచి 200 మంది ఆ పై హాజరయ్యే ప్రతీ ఫంక్షన్‌లోనూ తప్పనిసరిగా నిఘా పెట్టాలని సూచించారు. కాగా, ఇప్పటికే ఫంక్షన్లు, పార్టీలలో ఎన్‌డిపిఎల్ వినియోగంపై నిఘా పెట్టిన ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గత 4 నెలల్లో 302 కేసులు నమోదు చేశారు. ఫంక్షన్లలో మద్యం సిట్టింగ్ కావాలంటే తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలనీ, దొంగచాటుగా తీసుకొస్తే ఉపేక్షించేది లేదని ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడి స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 302 కేసులు నమోదు చేయడంతో పాటు 165 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అలాగే, 35 వాహనాలు, రూ.61.13 లక్షల విలువ చేసే మద్యాన్ని సీజ్ చేశామన్నారు. ఇక నుంచి ఫంక్షన్లు, పార్టీలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలనీ, లేకపోతే అధికారులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలి

### రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం డిమాండ్

**హైదరాబాద్ (అల్వాల్), జులై 14, ప్రభాతవార్త:** ఎన్నికలు సందర్భంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలుకు సంబంధించి అసెంబ్లీ సమావేశాలులో బిల్లు ప్రవేశ పెట్టాలని రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేసింది. ఆదివారం అల్వాల్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పటోళ్ళ సురేందర్ రెడ్డిలు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి రాష్ట్ర నలుమూలలు నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. సమావేశంలో పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచింది. సెప్టెంబరు 1వ తేదీన రవీంద్రభారతిలో ఉద్యమకారులకు ఘన సన్మానం, ప్రతి మండల కేంద్రంలో ఫోరం కోసం భవనం, తెలంగాణా సాధక డాక్యూమెంటరీ ద్వారా ప్రతి ఉద్యమకారుడి చరిత్రను రికార్డు చేయడం, ఆర్ఎంపి, పిఎంపి సమస్యలుపై కమిటీ ఏర్పాటు, ఉద్యమకారులకు 250 గజాలు స్థలం కేటాయింపు అంశాలను తక్షణ అమలు చేయాలని సమావేశంలో తీర్మానించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీలుపై అసెంబ్లీ సమావేశాలులో బిల్లు ప్రవేశ పెట్టి స్పష్టమైన ప్రకటన చేయాలని ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో నేతలు దయానంద్, కొండస్వామి, సందీప్, కిరణ్, భాస్కర్, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ ఉద్యోగుల బదలీలకు మార్గదర్శకాలెప్పుడు?

### ఐదు రోజుల్లో ముగియనున్న బదలీలపై నిషేధం
### ఇప్పటికీ విడుదల కాని మార్గదర్శకాలు
### ఆందోళనలో బోధన, బోధనేతర సిబ్బంది

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల బదలీలకి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 3న బదలీలపై బ్యాన్‌ను ఎత్తేసింది. బదలీలపై బ్యాన్‌న్ ఎత్తివేయడంతో రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలకి చెందిన ఉన్నతాధికారులు ఆయా శాఖల్లో బదలీలకి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశారు. శాఖల మార్గదర్శకాల ఆధారంగా ఆయా శాఖల్లో బదలీలను చేపడుతున్నారు. అయితే రాష్ట్రంలో ఇంటర్ విద్య, కళాశాల విద్య, సాంకేతిక విద్య శాఖలకి చెందిన బోధన, బోధనేతర సిబ్బందికి సంబంధించిన బదలీల మార్గదర్శకాలను ఇప్పటి వరకు ఉన్నతాధికారులు విడుదల చేయలేదు. రాష్ట్రంలోని సాధారణ బదలీలపై బ్యాన్‌ను ఎత్తేస్తూ ఆర్థిక శాఖ ఈ నెల 3న జీవో ఎంఎస్ నంబర్ 80ని జారీ చేసింది. అందులో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకి బదలీలపై ఉన్న బ్యాన్‌ను ఈ నెల 5 నుంచి 20 వరకు ఎత్తేస్తున్నట్టు ప్రకటించింది. ఈ ఉత్తర్వులు వెలువడి ఇప్పటికే 13 రోజులైంది. ప్రభుత్వం ప్రకటించిన బ్యాన్ ఎత్తివేతలో మరో ఐదు రోజులు మాత్రమే సమయం ఉంది.

ఈ 5 రోజుల్లో ఇంటర్, డిగ్రీ, సాంకేతిక విద్య శాఖల్లోని ఉద్యోగులు, సిబ్బంది బదలీలకి సంబంధించిన మార్గదర్శకాలు జారీ కావాలి.. బదలీల ప్రక్రియ ప్రారంభం కావాలి.. ప్రక్రియ ముగియాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు మార్గదర్శకాలే విడుదల కాకపోవడంతో ఈ మూడు శాఖల్లో బదలీలు జరుగుతాయా? లేదా? అనే ఆందోళనలో బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నట్టు తెలుస్తోంది. ఇంటర్ విద్యలో గత ఏడాది రెగ్యులరైజ్ చేసిన సుమారు 3600 మంది కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకి రెండేళ్ల కాలం పూర్తి కాకపోవడంతో.. వారికి బదలీలకి అవకాశం లేనట్టుగా తెలుస్తోంది. కానీ ఇప్పటికే రెగ్యులర్ జేఎల్స్ సుమారు 800 మంది వరకు ఉంటారు.. వారితోపాటు మరికొంత మంది బోధనేతర సిబ్బంది ఉంటారు. ఇక డిగ్రీ కాలేజీల్లో గత ఏడాది రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ డిగ్రీ లెక్చరర్లు సుమారు 400 మంది ఉన్నారు. వారికి రెండేళ్లు పూర్తి కాలేదు.. వారికి బదలీ అవకాశం లేదు. ఇక ఇప్పటికే రెగ్యులర్‌గా ఉన్న సుమారు 1300 మంది డిగ్రీ లెక్చరర్లకి బదలీలకి అవకాశం ఉంది. వారిలో సుమారు 1200 మంది వరకు అయితే తప్పనిసరి బదలీలు చేయాల్సి ఉంటుంది. కారణం 2018లో బదలీలు జరిగాయి. అంటే సుమారు 6 సంవత్సరాలుగా వారు ఒకే ప్రాంతంలో ఉన్నారు. కాబట్టి నిబంధనల మేరకు వారికి బదలీలను చేయాల్సి ఉంటుంది. డిగ్రీ విద్యలో బోధనేతర సిబ్బందికి బదలీలు చేపట్టాల్సి ఉంటుంది. ఇక పాలిటెక్నిక్ కాలేజీల్లో కూడ ఇదే పరిస్థితి గత ఏడాది రెగ్యులరైజ్ అయిన సుమారు 359 మంది పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ కాకుండా మిగిలిన దాదాపు 1140 మందికి బదలీలు చేపట్టాల్సి ఉంటుంది. ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్‌లో రెగ్యులర్‌గా నియమితులైన వారు సుమారు 3300 మంది వరకు బోధనా సిబ్బంది ఉండగా.. మరో 1000 నుంచి 1500 మంది వరకు బోధనేతర సిబ్బంది ఉంటారు. వారందరూ గత 6 ఏళ్లుగా బదలీలకి నోచుకోలేదు. వెంటనే బదలీలకి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయాలన ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల అధ్యాపక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరో 5 రోజుల్లో బదలీలపై బ్యాన్ ముగియనున్న నేపథ్యంలో మార్గదర్శకాలను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బదలీలకి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసిన తరువాత బదలీల ప్రక్రియ ముగియడానికి కనీసం మూడు వారాలు పడుతుంది. అంటే ఈ రోజు(జులై15)న మార్గదర్శకాలు జారీ అయిన బదలీల ప్రక్రియ పూర్తి కావడానికి వచ్చేనెల(ఆగస్టు) 5 వరకు కొనసాగే అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యలో బదలీలకి అవకాశం కల్పించాలని సంఘాలు డిమాండ్ చేశారు.

## గెజిటెడ్ పర్యవేక్షణాధికారుల ఖాళీలకు పదోన్నతులు కల్పించాలి

### ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గెజిటెడ్ పర్యవేక్షణాధికారుల ఖాళీల్లో క్యాడర్ స్ట్రెంగ్త్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నాన్ గెజిటెడ్ టీచర్ పోస్టులపై మాత్రమే స్టే కొనసాగుతున్నందున గెజిటెడ్ పర్యవేక్షణాధి కారుల ఖాళీలకి పదోన్నతులు కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చావ రవి ప్రభుత్వానికి విజ్ఞపిన చేశారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 ప్రకారం స్థానిక సంస్థల ఉపాధ్యాయులంటూ ఎవరూ లేరని.. అందరూ పాఠశాల విద్యాశాఖ నియంత్రణలోకి వచ్చారని.. అయితే విద్యా శాఖలోని నాన్ గెజిటెడ్ టీచర్ పోస్టులను ఏకీకృత జిల్లా క్యాడర్‌గా రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పేర్కొన్న అంశంపై మాత్రమే హైకోర్టు స్టే కొనసాగుతోందని, అందుకే విద్యాశాఖలోని ఉపాధ్యాయ పోస్టులను మాత్రమే తాత్కాలికంగా వేర్వేరుగా జీవోలు 255, 256, 257ల ద్వారా ఆగస్టు 27, 2021న లోకల్ క్యాడర్‌గా వర్గీకరించారని టీఎస్ యూటీఎఫ్ గుర్తు చేసింది. ఉప విద్యాధికారులు, పర్యవేక్షణాధికారులు, డైట్, బీఈడీ కాలేజీల అధ్యాపకుల పోస్టులను జీవో 158 ద్వారా ఆగస్టు 4, 2021న మల్టీజోనల్ పోస్టులుగా వర్గీకరిం చారని.. ఈ పోస్టులకి ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యాశాఖ పరిధిలోని ఉపాధ్యాయులందరూ అర్హులని, ఆయా ఉపాధ్యా యులకి సంఖ్యాబలం ప్రాతిపదికన పదోన్నతులు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులను కూడా రాష్ట్రపతి ఉత్తర్వుల్లో చేర్చి లోకల్ క్యాడర్‌గా వర్గీకరించిన పిదప పదోన్నతుల్లో సమాన అవకాశాలు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని 2015 సెప్టెంబర్30 సుప్రీంకోర్టులో విస్పష్టమైన తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. ఆ తీర్పుకి అనుగుణంగా పీవో 2018 ద్వారా లోకల్ క్యాడర్‌గా వర్గీకరించబడిన ఉపాధ్యాయులం దరూ విద్యాశాఖలోని ఉన్నతస్థాయి పర్యవేక్షణా ధికారుల పదోన్నతులకి అర్హులని తెలిపారు. రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణా ధికారుల పదవులు భర్తీకాక తీవ్రమైన సంక్షోభం నెలకొందని, ప్రభుత్వం చొరవతీసుకుని వెంటనే ఉప విద్యాధికారులు, మండల విద్యాధి కారులు, డైట్, బీఈడీ కళాశాల అధ్యాపకుల పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని జంగయ్య, చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## గల్ఫ్ కార్మికుల వలసలపై మాజీమంత్రి కెటిఆర్ భావోద్వేగ వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** గల్ఫ్ దేశాల్లో వలసలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. ఓ పుస్తకావిష్కరణ సభలో కెటిఆర్ మాట్లాడుతూ... గల్ఫ్‌లో బాధలు, వెతలు తెలుసుకుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. స్వయంగా తాను గల్ఫ్ కార్మికులల లేబర్ క్యాంపునకు వెళ్లి పరిశీలించినప్పుడు మొత్తం ఓ డార్మిటరీ మాదిరిగా ఒక్కో రూములో పది మందిని ఇరికిస్తారన్నారు. దుబాయ్ అంటే బుర్జ్ ఖలీఫా, అందమైన భవనాలు మాత్రమే కాదని, వాటి పక్కనే డేరా లాంటి ప్రదేశాల్లో లేబర్ క్యాంపుల్లో అత్యంత అమానీయమైన పరిస్థితులు ఉంటాయన్నారు. లక్ష కోట్లు యేడాదికి ఎన్ఆర్ఐలు ఇండియాకు పంపుతున్నారని, అందులో మూడోవంతు గల్ఫ్ దేశాల నుంచే భారతదేశానికి వస్తున్నాయని పత్రికలు రాశాయని గుర్తు చేశారు. అయితే కార్మికులను కలిసి తాను ఎంత జీతం సంపాదిస్తారని అడిగి షాక్ అయ్యానని అన్నారు. హైదరాబాద్‌లో నిర్మాణ రంగంలో కూడా అంత డబ్బు సంపాదించొచ్చు అన్నారు. అయినా ఇమ్మిగ్రెంట్‌గా మారిన తర్వాత మనలో కష్టపడేతత్వం మరింత పెరుగుతుందన్నారు. అది అమెరికా, ఆస్ట్రేలియా, దుబాయ్ అయినా సేమ్ మనవాళ్లు అలానే ఆలోచిస్తారన్నారు.

## ఎక్సైజ్ శాఖకు రికార్డు స్థాయిలో ఆదాయం

### లక్ష్యం రూ.45 వేల కోట్లు, ఆరు నెలల్లో సగానికి పైగానే



**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** తెలంగాణలో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. గత ఏడాది ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.34 వేల కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఆర్థిక సంవత్సరం గతంలో కంటే ఎక్సైజ్ శాఖ ద్వారా రూ.11 వేల కోట్ల అదనపు ఆదాయం అంటే రూ.45 వేల కోట్ల మేర రావాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించగా, అందుకు అనుగుణంగా ఖజానా నిండుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 25 తొలి నెల ఏప్రిల్‌లో రాష్ట్రానికి మద్యం అమ్మకాల ద్వారా రూ.1580 కోట్లు, మే నెలలో రూ.3,321 కోట్లు ఆదాయం సమకూరింది. ఇక జూన్ నెలలో దాదాపు రూ.1342 కోట్ల మేర ఆదాయం సాధించడం జరిగింది. మద్యం అమ్మకాల ద్వారా ప్రతీ నెలా సరాసరిగా సుమారు రూ.3 వేల కోట్ల వరకూ ఆదాయం వస్తున్నది. దీంతో గత ఆరు నెలల వ్యవధిలోనే ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి దాదాపు సగం ఆదాయం సమకూరించింది.

గత ఐదేళ్లలో ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానిక వచ్చిన ఆదాయం చూస్తే 2020లో రూ.16 వేల కోట్లు, 2021లో రూ.19 వేల కోట్లు, 2022లో రూ.32 వేల కోట్లు కాగా, రూ.2023లో రూ.34 వేల కోట్లుగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం రూ.45 వేల కోట్ల ఆదాయం లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించగా, గత ఆరు నెలల్లో అంతకు దాదాపు సగానికి పైగా ఆదాయం సమకూరింది. దీంతో లక్ష్యానికి మించి ఆదాయాన్ని సాధిస్తామనాన్న విశ్వాసాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

## ఎప్‌సెట్-2024 వెబ్‌ఆప్షన్లకు నేటితో గడువు పూర్తి

### కౌన్సెలింగ్‌కు 99,170 మంది దరఖాస్తు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా నేటి(సోమవారం జులై 15)తో వెబ్ ఆప్షన్ల గడువు ముగియనుంది. రాష్ట్ర వ్యాప్తంగా శనివారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియగా.. హైదరాబాద్‌లో మాత్రం ఆదివారం కూడా కొనసాగించారు. గడువు ముగిసే నాటికి సుమారు 91వేల మందికిపైగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినట్టు తెలుస్తోంది. కౌన్సెలింగ్‌లో భాగంగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి శుక్రవారంతో గడువు ముగిసింది. గడువు ముగిసే సమయానికి 99,170 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు.

ఈ నెల 8 నుంచి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. నేటితో వెబ్ ఆప్షన్ల గడువు ముగియనుంది. ఇప్పటి వరకు 80వేల మందికిపైగా వెబ్ ఆప్షన్లను ఇచ్చినట్టు తెలుస్తోంది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకి ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

## గ్రూప్-2, 3 పరీక్షల తేదీలను మార్చాలి

### ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే ప్రకటించిన గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల తేదీలను మార్చాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గ్రూప్-2, 3, డీఎస్‌సీ అభ్యర్థుల పట్ల పోలీసుల నిర్బంధం ఆపాలని, నిరుద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలో డీఎస్‌సీ అభ్యర్థులు వందలాదిగా శనివారం సాయంత్రం నుంచి ఆదివారం తెల్లవారు జాము వరకు భైఠాయించారని గుర్తు చేశారు.

శనివారం రాత్రి డీఎస్‌సీ అభ్యర్థులు కూడా దిల్‌సుఖ్‌నగర్‌లో ఆందోళన చేశారని తమ్మినేని గుర్తు చేశారు. వారిపై ప్రభుత్వం తీవ్ర నిర్భందం ప్రయోగించిందన్నారు.

పెద్దఎత్తున అరెస్టులు చేసిందని.. ఈ చర్యలను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. డీఎస్‌సీ అభ్యర్థులే పెద్ద సంఖ్యలో గ్రూప్-2, 3 పరీక్షలకి కూడా రాయబోతున్నారని.. ఈ నేపథ్యంలో డీఎస్‌సీ పరీక్షలు ఈ నెల 18 నుంచి ఆగస్టు5 వరకు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆ వెంటనే ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్ పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారని.. ఈ రెండు పరీక్షల సిలబస్ కూడా వేర్వేరుగా ఉన్నాయన్నారు. రెండు పరీక్షల నిర్వహణలో వ్యవధి కనీసం నెల రోజులైనా ఉండాలని.. అభ్యర్థులు కోరుతున్నారని.. ఈ డిమాండ్ న్యాయమైనదేనని తమ్మినేని అన్నారు. ఈ నేపథనయంలో గ్రూప్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రూప్-2, 3 కలిపి 2171 పోస్టులకి మాత్రమే నోటిఫికేషన్‌ను జారీ చేసిందని.. కానీ నిరుద్యోగులు కోరుతున్నట్టుగా గ్రూప్-2 మరో 2వేల పోస్టులు, గ్రూప్-3 మరో 3వేల పోస్టులు పెంచి తాజా నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలకు ముందు మెగా డీఎస్‌సీ వేస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. రాష్ట్రంలో 23వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా.. వాటిలో కేవలం 11,062 పోస్టులకే డీఎస్‌సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం జరగనున్న డీఎస్‌సీ పరీక్షల అనంతరం మరొక డీఎస్‌సీని ప్రకటించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

## కారులో తరలిస్తున్న బెల్లం పట్టివేత

### ఒకరి అరెస్టు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** హైదరాబాద్ తుక్కుగూడ ప్రాంతంలో ఎక్సైజ్ ఎస్టీఎఫ్ టీం కారులో నాటు సారా తయారీకి వినియోగించే బెల్లం అలంను పట్టుకున్నారు. హైదరాబాద్ బేగంబజార్ నుంచి అచ్చంపేట ఆలోని గ్రామానికి బెల్లాన్ని తరలిస్తున్నారనే సమా చారం అందుకున్న ఎక్సైజ్ ఎస్టీఎఫ్ టీం మాటు వేసి పట్టుకున్నారు. ఈ కారులో 960 కేజీల బెల్లం, 100 కేజీల ఆలం, 4.5 లీటర్ల నాటుసారా ఉన్నట్లు గుర్తించారు. కారు డ్రైవర్ బాదావత్ పాండు అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ దాడిలో ఎస్టీఎఫ్ ఎస్ఐ ప్రదీప్ రావుతో పాటు సిఐ బిక్ష, ఎస్ఐ బాలరాజు సిబ్బంది కృష్ణ యాదగిరి సతీష్‌లు ఉన్నారు. అచ్చంపేట ఎక్సైజ్ సిఐ కృష్ణయ్యకు అప్పగించారు. కారులో బెల్లాన్ని తరలిస్తున్న సమాచారాన్ని తెలుసుకుని పట్టుకున్న ఎస్టీఎఫ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి అభినందించారు.

# కట్టుకున్నవాడే కాలయముడు!




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎసిపి ఎస్వీ రమణమూర్తి

### కన్నతండ్రి కర్కశత్వం
### వివాహేతర సంబంధమే ముగ్గురు బలికి కారణం
### మాయమాటలతో భార్యకు కాల్షియం ఇంజక్షన్
### రోడ్డుప్రమాదంగా చిత్రీకరించిన ఘటన
### నిందితుడు డాక్టర్ ప్రవీణ్ అరెస్టు
### కేసును ఛేదించిన సిఐ తుమ్మలపల్లి శ్రీహరి

**రఘునాథపాలెం, జులై 14, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధమే కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త కన్నతండ్రే కర్కశత్వంగా వ్యవహరించి కళ్లముందే ముగ్గురుని దారుణంగా హత్యచేసి రోడ్డు ప్రమాదంగా చిత్రికరించిన ఘటనలో ఆ డాక్టర్ పాపం ఎట్టకేలకు పండింది. మాయమాటలతో భార్యకు కాల్షియం ఇంజక్షన్ పండ్ల రసంలో డ్రగ్స్‌ను వినియోగించి అధిక మోతాదులో భార్యకు కుడిచేతి మణికట్టుపైన ఐవి ఇంజక్షన్ ఇచ్చాడు.సృహ కోల్పోయిన తర్వాత ఇద్దరు పిల్లలతో సహ తాను నడుపుతున్న కారును రోడ్డు ప్రమాదంగా చూపుతూ ఏమి ఎరగనట్లుగా పొదల్లోకి తీసుకొని వెళ్లి చిత్రికరించిన సంఘటన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వీ రమణమూర్తి,సిఐ తుమ్మల పల్లి శ్రీహరి,ఎస్సై పోగుల సురేష్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాలు ఇల్లా ఉన్నాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బావోజి తండాకు చెందిన డాక్టర్ బానోత్ ప్రవీణ్ కొంతకాలం పాటు హైద్రాబాద్‌లోని జెర్మంటన్ ఆస్పత్రి నందు మత్తుడాక్టర్‌గా పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే ఆస్పత్రిలో కేరళకు చెందిన సోని ఫ్రాన్సిస్ అనే నర్సు అనే అమ్మాయితో అక్రమ సంబందం కొనసాగిస్తూ గుట్టు చప్పుడు కాకుండా అతని వ్యవహారం కొంత కాలం పాటు కొనసాగింది. ఈ విషయాన్ని పసిగట్టిన భార్య బోడ కుమారి వివాహేతర సంబంధంపై భర్తను నిలదీసిన క్రమంలో తన భార్య పిల్లలు, అడ్డు వస్తున్నారని ఎలాగైనా తొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో మట్టుపెట్టాలని పథకం వేశాడు. మే 17వ తేదిన హైద్రాబాద్ నుండి తన సొంత కారు నడుపుకుంటూ భార్య, పిల్లలను తీసుకొని ఖమ్మం చేరుకున్నాడు. మే 28వ తేదిన తనతో పాటు తెచ్చుకున్న డ్రగ్స్ తీసుకొని ఉదయం 10.30గంటల సమయంలో తన భార్యతో ఖమ్మం వచ్చి ఖమ్మంలో పనిముగించుకొని సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి తన స్వగ్రామం బావోజితండాకు బయలుదేరాడు. తన భార్యకు కారు నడుపుతూనే తనకు బాగా వేడి చేసిందని ఇబ్బందిగా ఉందని చెప్పి తాను వెళ్లే దారిలో ఇద్దరం జ్యూస్ తాగుదామని నమ్మించాడు. ఇదే క్రమంలో తన వద్ద ఉన్న కాల్షియం ఇంజక్షన్ తీసుకొంటే తగ్గిపోతుందని నమ్మించి ఖమ్మం నుండి ఇల్లందు వైపు వెళ్లే మార్గంలో చెరుకురసం త్రాగించి ఏమి ఎరగనట్లుగా స్వగ్రామం బయలు దేరాడు. మరల కొద్ది సేపటికి శరీరంలో వేడి ఎక్కువ అవుతుందని భార్యకు మాయమాటలు చెప్పి కొంత దూరం వెళ్లిన తర్వాత ఇంజక్షన్ ఇస్తాను తగ్గిపోతుందని పడుకోమని చెప్పి కారును కోయచలకవైపు మళ్లించి కొంతదూరం వెళ్లాక మట్టిరోడ్డు రాగానే అక్కడ కారు ఆపి తన భార్యకు మరోసారి తన వద్ద కాల్షియం ఇంజక్షన్‌తోపాటు అప్పటికే వెంట తెచ్చుకున్న డ్రగ్స్‌ను కూడా చూపించి ఇది తీసుకుంటే త్వరగా తగ్గుతుందని నమ్మించి అధిక మోతాదులో వినియోగించాడు. భార్య కుడిచేతి మణికట్టుపైన ఐవి ద్వారా ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత తన భార్య చనిపోయిందని నిర్ధారించుకొని వెంటనే కారులో ఉన్న ఇద్దరు పిల్లలు నోరుమూసి గొంతు ఆడకుండా చేసి ఒకరి తర్వాత ఒకరిని చంపివేశాడు. దీనిని రోడ్డు ప్రమాదంగా చిత్రికరించి తనపై ఎలాంటి అనుమానం రాకుండా చేసి కేసును తప్పుదొవ పట్టించి డాక్టర్ ప్రవీణ్ సొంత వాహనం ఏపి39జెఏ1003 మంచుకొండ దాటిన తర్వాత ఎడమవైపుకు ఉన్నపొదల్లోకి తీసుకొని చెట్టుకు గుద్ది ప్రమాదకరంగా చిత్రికరించారు. ఈ ఘటనలో రఘునాథపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి దర్యాప్తు చేపట్టి కేసును చేదించడంలో కీలకంగా వ్యవహారించాడు. జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్‌ను అరెస్ట్ చేశామని సిఐ శ్రీహరి వెల్లడించాడు.

## విద్యా శాఖకు రూ. 30వేల కోట్లు కేటాయించాలి

### పాఠశాల విద్యకే రూ. 20 వేల కోట్లు

### ప్రభుత్వానికి బడ్జెట్ ప్రతిపాదనలు పంపిన విద్యాశాఖ

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఈ నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం అన్ని శాఖలు తకు శాఖలకి అవసరమైన ప్రతిపాదనలను పంపిస్తున్నారు. అందులో భాగంగా విద్యా శాఖ కూడా తమ ప్రతిపాదనలను పంపించినట్టు తెలుస్తోంది. ఈ ఏడాది విద్యాశాఖకి రూ. 30 వేల కోట్లు అవసరమైనట్టు ప్రతిపాదనలు పంపించినట్టు తెలుస్తోంది. కేవలం పాఠశాల విద్యకే సుమారు రూ. 20వేల కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపినట్టు తెలుస్తోంది. రూ. 20వేల కోట్లలో సుమారు 16వేల కోట్ల వరకు జీత, భత్యాల కోసమే అవసరం కానున్నట్టు తెలుస్తోంది. గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా నిధులు కావాలని కోరుతూ విద్యా శాఖ తమ ప్రతిపాదనలను పంపించినట్టు తెలిసింది. ఈ ఏడాది సాంకేతిక విద్యా శాఖలో అదనంగా నాలుగు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలు ప్రారంభించడంతోపాటు కొత్తగా డిగ్రీ, జూనియర్ కాలేజీలను ప్రారంభించిన నేపథ్యంలో వాటిలో అధ్యాపకులతోపాటు.. ఇతర బోధనేతర సిబ్బందికి వేతనాలు ఇతర అవసరాల కోసం అదనంగా నిధులు అవసరం ఉంటాయి కాబట్టి ఈ ఏడాది గతేది కంటే అదనంగా నిధులను కోరుతూ విద్యా శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించినట్టు తెలుస్తోంది. ఈ ఏడాది యూనివర్సిటీలకి కూడా అదనంగా నిధులను కోరినట్టు తెలిసింది.

# ‘కల్కి’ తో కొత్త రికార్డ్ సృష్టించిన ప్రభాస్



**ఇండియన్** బాక్సాఫీస్ వద్ద రెబెల్ స్టార్ ప్రభాస్ కొత్త చరిత్ర సృష్టించారు. ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ ‘కల్కి’ వరల్డ్ వైడ్‌గా 1000 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ దక్కించుకుంది. దీంతో బాహుబలి తర్వాత మరోసారి వెయ్యికోట్ల మూవీ చేసిన ఇండియన్ స్టార్‌గా ప్రభాస్ రికార్డ్ క్రియేట్ చేశారు. జూన్ 27న రిలీజైన కల్కి సినిమా కేవలం 14 రోజుల్లో బాక్సాఫీస్ వద్ద వరల్డ్‌వైడ్‌గా 1002 కోట్ల రూపాయలు రాబట్టింది. ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలో వెయ్యికోట్లు ఆర్జించిన అతి కొద్ది సినిమాల్లో ఒకటిగా రికార్డ్ క్రియేట్ చేసింది కల్కి.ఓవర్సీస్‌లో 17 మిలియన్ డాలర్స్‌పైగా వసూళ్లు అందుకున్న ‘కల్కి’ బాలీవుడ్‌లోనూ భారీ వసూళ్లు అందుకుంది. ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో రికార్డ్ స్థాయి వసూళ్లు దక్కాయి. కల్కి సినిమాతో తన స్టార్‌డమ్ సత్తా చాటారు ప్రభాస్. భారీ పాన్ ఇండియా మూవీస్‌తో వరల్డ్ బాక్సాఫీస్ షేక్ చేయగల స్టామినా ప్రభాస్‌కే సొంతమని చెప్పేందుకు కల్కి లేటెస్ట్ ఎగ్జాంపుల్‌గా నిలుస్తోంది. కల్కి సాధించిన హిస్టారికల్ సక్సెస్‌తో ప్రభాస్ అప్ కమింగ్ ప్రాజెక్ట్‌పై మరింత హైప్ క్రియేట్ అవుతోంది. ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రాజా సాబ్, ప్రశాంత్ నీల్‌తో సలార్2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, హను రాఘవపూడితో ఓ క్రేజీ మూవీ చేస్తున్నారు.

# ‘ది బర్త్‌డే బాయ్’

## అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది: రవికృష్ణ



నటుడిగా అన్ని తరహా పాత్రలు చేస్తూ నాకంటూ ఓ గుర్తింపు పొందాలి. సినిమా అంటే పిచ్చి, ప్రేమతో మంచి అవకాశాల కోసం వెయిట్ చేస్తున్నాను. ఇప్పుడు నటుడిగా మంచి సినిమాలు చేస్తున్నందుకు హ్యాపీగా వుంది అన్నారు. బిగ్‌బాస్ ఫేం నటుడు రవికృష్ణ. విరూపాక్షతో మంచి గుర్తింపు పొందిన రవికృష్ణ నటిస్తున్న తాజా చిత్రం ‘ది బర్త్‌డే బాయ్”. రవికృష్ణ, సమీర్ మల్లీ, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో పలువురు నూతన నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బొమ్మబొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విస్కి దర్శకుడు, జులై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రవికృష్ణ ఆదివారం పాత్రికేయులతో ముచ్చటించారు.

**ఈ చిత్రంలో మీకు అవకాశం ఎలా వచ్చింది?**

విరూపాక్ష సమయంలో ఈ ఆఫర్ వచ్చింది. ఎన్‌ఆర్‌ఐ నిర్మాతలు ఒక ట్రూ ఇన్‌సిడెంట్‌తో ఈ సినిమా చేస్తున్నామని చెప్పారు. సాధారణంగా రియల్ ఇన్‌సిడెంట్‌తో రూపొందే కథలంటే నాకు చాలా ఇష్టం. అందుకే ఈ కథ విన్నాను. నచ్చింది. వెంటనే ఒకే చెప్పాను.

**ది బర్త్‌డే బాయ్ ఎలాంటి కథ?**

పుట్టినరోజునాడు జరిగిన ఓ ఇన్‌సిడెంట్‌లో ఓ స్నేహితుడు చనిపోతాడు. అప్పటి నుండి ఈ సిట్యుయేషన్ వాళ్లు హ్యాండిల్ చేశారు. వాళ్లు పోలీసుల నుండి ఎలా తప్పించుకున్నారు? ఒకవేళ అరెస్టు అయితే వాళ్లు ఈ కేసు నుండి ఎలా బయటపడ్డారు అనేదికథ, చాలా ఆసక్తికరంగా వుంటుంది.

**ఈ చిత్రంలో మీ పాత్ర ఏమిటి?**

ఈ సినిమాలో ఐదుగురు స్నేహితులు వుంటారు. అందులో ఒకతను చనిపోతాడు. అందులో ఒకతనికి సోదరుడు పాత్రలో నటిస్తున్నాను. నాది ఫుల్‌లెంగ్ పాత్ర ఇది.

**ఈ సినిమాలో వున్న కొత్తదనం ఏమిటి?**

ఇది కల్పిత కథ కాదు. రియల్ ఇన్‌సిడెంట్. ఇదొక ట్రూ ఎమోషన్, ట్రూ డ్రామా తప్పని సరిగా ఇలాంటి కథలు ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌గా వుంటాయి. సినిమా మొదలు నుంచి చివరి వరకు చాలా గ్రిప్పింగ్‌గా వుంటుంది.

**ఇంతకు ముందు బుల్లితెరకు పరిమితమైన మీరు ఇప్పుడు వెండితెరపై బిజీ అవ్వడం పట్ల మీ ఫీలింగ్?**

సినిమా నటించడం అనేది నా గోల్. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ అవ్వడం వల్ల, ఏ అవకాశం వస్తే చేస్తూ వచ్చాను. ఎలా చేసినా.. ఏమీ చేసినా నా ఫైనల్ గోల్ సినిమాల్లో నటించడమే. విరూపాక్ష తరువాత సినిమాల్లో మంచి అవకాశాలు వస్తున్నాయి.

**విరూపాక్ష మీకు ఎలాంటి పేరు తెచ్చిపెట్టింది?**

ఇంత పేరు వస్తుందని అనుకోలేదు. 100కోట్ల సినిమాలో నేను ఓ ముఖ్యపాత్రను చేయడం లక్కీగానే భావిస్తాను. విరూపాక్ష అవకాశం ఇచ్చిన దర్శకుడికి, హీరో సాయిదుర్గా తేజ్, సుకుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పాలి. విరూపాక్ష సినిమా నటిస్తున్న సమయంలో వచ్చిన ఆఫర్ ఇది . అడిషన్ ద్వారా ది బర్త్‌డే బాయ్ నన్ను సెలెక్ట్ చేసుకున్నారు.

**నటుడిగా మీ గోల్ ఏమిటి?**

సినిమా ప్రాసెస్‌అనేది అంతా ఈజీకాదు. సినిమా అంటే పిచ్చి, కాబట్టే చావైనా, బ్రతుకైనా ఇక్కడేకాబట్టి అవకాశాల కోసం వెయిట్ చేస్తాను. విరూపాక్షతో నటుడిగా ఒక మెట్టు ఎక్కాను అనుకుంటున్నాను. ఇలాగే నెమ్మదిగా మంచి పాత్రలుచేస్తూ గుర్తింపు పొందాలి. నేను చాలా నేర్చుకోవాలి.

**హీరోసాయిధరమ్ తేజ్ నటిస్తున్న కొత్తసినిమాలో నటిస్తున్నారని తెలిసింది?**

అందులో ఓముఖ్యపాత్రలో నటిస్తున్నాను. ఈ సినిమాలో కొత్త ప్రపంచంలా వుంటుంది. నా కెరేర్ తేజ్ అన్న లక్కీ .. విరూపాక్షతో తరువాత ఆయనతో మళ్లీ కలిసి నటించడం హ్యాపీగా వుంది.

**ప్రస్తుతం మీరు నటిస్తున్న సినిమాలు?**

ఏ1 ఏ2 ఏ3 అనే సినిమాలో హీరోగా చేస్తున్నాను. విజయ్‌దేవరకొండ సినిమాతో పాటు సాయిధరమ్ తేజ సినిమాలో నటిస్తున్నాను.






# ‘అలనాటి రామచంద్రుడు’

## ఆగస్ట్ 2న వరల్డ్ వైడ్ రిలీజ్

**యంగ్** అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమ కథా చిత్రం ‘అలనాటి రామచంద్రుడు’ చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. ‘అలనాటి రామచంద్రుడు’ ఆగస్ట్ 2న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. టాప్ ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్‌విసి (శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్) ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనుంది.ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ సినిమాపై మంచి బజ్‌ని క్రియేట్ చేశాయి. ఈ మూవీలో సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోదిని, వెంకటేష్ కాకమును, చైతన్య గరికపాటి ఇతర ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. శశాంక్ తిరుపతి మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి ప్రేమ్ సాగర్ కెమెరామెన్, జేసి శ్రీకర్ ఎడిటర్.

# వైభవంగా ‘యజ్ఞ’ ట్రైలర్ లాంచ్



**సుభాష్ రావ్** దేశ్‌పాండే సమర్పణలో ప్రదీప్ రెడ్డి, శివనాయుడు, గోవా జ్యోతి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ‘యజ్ఞ’. ఈ చిత్రం సుమన్ శెట్టి, జబర్దస్త్ అప్పారావు, చిట్టిబాబు, చెన్నకేశవనాయుడు, ఆవిష్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆర్.ఆర్.మూవీ క్రియేషన్స్, రేణుక ఎల్లమ్మ ఫిలింస్ బ్యానర్స్‌పై చిలుకోటి రఘురాం, చీలపల్లి విఠల్ గౌడ్ నిర్మిస్తున్నారు. హారర్ కామెడీ కథతో దర్శకుడు చిత్తజల్లు ప్రసాద్ యజ్ఞ సినిమాను రూపొందిస్తున్నారు. త్వరలో ఈ సినిమా గ్రాండ్‌గా పిఆర్‌కె ఫిలింస్ ద్వారా రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా యజ్ఞ సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్ ల్యాబ్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో.. నిర్మాత ఆర్కే గౌడ్ మాట్లాడుతూ, ‘యజ్ఞ’ సినిమా ప్రారంభోత్సవం కూడా మా చేతుల మీదుగానే జరిగింది. హారర్ కామెడీతో రూపొందించిన ఈ సినిమా ట్రైలర్ ఆకట్టుకునేలా ఉంది. పాటలు బాగున్నాయి. సినిమా రిలీజ్ టైమ్‌లో కూడా ఏ హెల్ప్ కావాలన్నా నా వంతు సహకారం అందిస్తాను. యజ్ఞ సినిమా హిట్ కావాలని కోరుకంటున్నానని అన్నారు. నిర్మాత లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, యజ్ఞ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. మంచి క్వాలిటీతో సినిమా చేసినట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది.నిర్మాతలు రఘురాం, విఠల్ గౌడ్‌లకు యజ్ఞ సినిమా మంచి విజయాన్ని సాధించాలి అన్నారు. దర్శకుడు చిత్తజల్లు ప్రసాద్ మాట్లాడుతూ, యజ్ఞ సినిమాను కంప్లీట్ చేసేందుకు పెద్ద యజ్ఞమే చేశాం. మొదటి సినిమా ప్రారంభించినప్పుడు ఉన్న ప్రొడ్యూసర్ షూటింగ్ టైమ్‌కు వెళ్లిపోయాడు. ఆ తర్వాత నేను బాధపడుతుంటే నా స్నేహితుడు రఘురామ్, విఠల్, సుభాష్, నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు. ఎన్నో అవాంతరాలు ఎదుర్కొన్నాం. సినిమా హిట్ అయ్యి మా ప్రొడ్యూసర్‌కు డబ్బులు తీసుకురావాలి అన్నారు. నిర్మాత విఠల్ గౌడ్ మాట్లాడుతూ, మా సినిమాకు మొదటి నుంచి ప్రతాని రామకృష్ణ గౌడ్,లయన్ సాయివెంకట్ సపోర్ట్‌గా ఉన్నారు. మా డైరెక్టర్ చిత్త జల్లు ప్రసాద్ పట్టుదలగా మూవీ కంప్లీట్ చేశారు. నేను రఘురాం నిర్మాతలం అయినా మమ్మల్ని నడిపించేది సుభాష్ రావు, ఆయనకు కృతజ్ఞతలు చెబుతున్నా అన్నారు.

# ‘జస్ట్ ఎ మినిట్’ మూవీ ట్రైలర్ లాంచ్

**ఏడు** చేపల కథ ద్వారా పరిచయమైన అభిషేక్ పచ్చిపాల హీరోగా నజియా ఖాన్, వినీషా జ్ఞానేశ్వర్ హీరోయిన్లుగా రెడ్ స్వాన్ ఎంటర్టైన్మెంట్ సుధర్మ మూవీ మేకర్స్ సంయుక్తంగా తన్వీర్, ప్రకాష్ నిర్మాతలుగా యశ్వంత్ దర్శకత్వంలో వస్తున్న సినిమా జస్ట్ ఎ మినిట్. కామెడీ లవ్ ఎంటర్టైనర్‌గా వస్తున్న ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఈ నెల 19న సినిమా గ్రాండ్‌గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత తన్వీర్ మాట్లా డుతూ, ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ చాలా కష్టపడి పని చేసాం. ఈ నెల 19న రిలీజ్ చేస్తున్నాం. ప్రేక్షకులు సినిమా చూసి ఆద రించి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

నిర్మాత ప్రకాష్ మాట్లాడుతూ, ఈ సినిమా కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. ఈ సినిమా అందరూ చూసి సక్సెస్ చేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అన్నారు.

హీరోయిన్ నజియా ఖాన్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నాకు ఈ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ ప్రొడ్యూసర్స్‌కి ధన్యవాదాలు. ఈ సినిమాలో మంచి ఎంటర్టైన్మెంట్ అండ్ లవ్ ఉంటాయి. కచ్చితంగా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అని ఆశిస్తున్నాను అన్నారు.


హీరో అభిషేక్ పచ్చిపాల మాట్లాడుతూ, ఈ సినిమా మొత్తం మంచి ఫన్ ఉంటుంది. డైరెక్టర్ అభిషేక్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. మ్యూజిక్ డైరెక్టర్ బాజీ ఇచ్చిన మ్యూజిక్ సినిమాకి హైలెట్. నిర్మాతలు చాలా బాగా సపోర్ట్ చేశారు. సినిమా ఎవరిని డిసప్పాయింట్ చేయదు. ప్రేక్షకులు ఈ సినిమా చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.



హీరోయిన్ వినీషా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నాకు మంచి పాత్ర ఇచ్చారు. అభిషేక్,ఫణి గారితో పని చేయడం చాలా బాగా అని పించింది. మీడియా, ప్రేక్షకులే సినిమా చూసి సక్సెస్ చేయాలని కోరుకుం టున్నాను అన్నారు.

దర్శకుడు యశ్వంత్ మాట్లాడుతూ, నేను ముందు ఈ సినిమాకి కో డైరెక్టర్‌గా వచ్చాను అనుకోని కారణాల వల్ల నిర్మాత తన్వీర్ నాకు దర్శకుడుగా అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అభిషేకం ఫణి ఈ కథ వినగానే ఒప్పుకొని నాకు అవకాశాన్ని ఇవ్వడం చాలా ఆనం దంగా ఉంది. సినిమాని చూసి ఆదరించి ఆశీర్వదించాలని కోరు కుంటు న్నాను అన్నారు.

# ‘డబుల్ ఇస్మార్ట్’ సెకండ్ సింగిల్ 16న రిలీజ్



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌ల డెడ్లీ కాంబినేషన్ మోస్ట్ - వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ మ్యూజిక్ ప్రమోషన్‌లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్ సెన్సేషనల్ హిట్‌గా మారింది. మేకర్స్ ఇప్పుడు మూవీ సెకండ్ సింగిల్ -మార్ ముంత చోడ్ చింత అప్‌డేట్ ఇచ్చారు.

మార్ ముంత చోడ్ చింత అనేది ఈ సిరిస్‌లో హీరో పాపులర్ డైలాగ్. పోస్టర్ సూచించినట్లు ఈ పాట మాస్ బ్లాస్ట్‌ను అందించబోతోంది. రామ్ రెండు బాటిళ్ల కల్లును అస్వాదిస్తూ కనిపించారు. సెట్ వైబ్రెంట్‌గా కనిపిస్తోంది. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. పూరికనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మికౌర్ నిర్మించిన ఈ చిత్రంలో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్యథాపర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ చిత్రానికి సామ్ కె నాయుడు, జియాని గియాన్నెలి సినిమాటోగ్రఫీ అందించారు. ‘డబుల్ ఇస్మార్ట్” ఆగస్ట్ 15న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ‘డార్లింగ్’ నా డ్రీమ్ రోల్: నభానటేష్



ప్రియదర్శి, నభానటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రోమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘డార్లింగ్’. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు.ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె. నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ నభానటేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

**మళ్లీ మూవీస్‌లోకి కమ్ బ్యాక్ ఇచ్చారు. మీ నుంచి వరుస ఎనౌన్స్‌మెంట్‌న వస్తున్నాయి. ఈ జోష్‌లో డార్లింగ్ వస్తోంది. ఎలా ఫీలవుతున్నారు?**

దాదాపు రెండేళ్లుగా నా నుంచి సినిమా రిలీజ్ లేదు. థియేటర్స్‌లో ప్రేక్షకులు నన్ను చూడడానికి, నేను నన్ను థియేటర్స్‌లో చూసుకోవడానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ ఈ కథ చెప్పినపుడు ఎలా అనిపించింది?**

స్క్రిప్ట్ చాలా నచ్చింది. నా క్యారెక్టర్ ఇంకా నచ్చింది. ఇది చాలా ఛాలెంజింగ్ రోల్ ఇప్పటివరకూ ఇలాంటి రోల్ చేయలేదు. స్లిట్ పర్సనాలిటీ వున్న ఈ పాత్రని పెర్ఫార్మ్ చేయడం చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. మంచి కథకోసం ఎదురు చూస్తున్నపుడు వచ్చిన అద్భుతమైన స్క్రిప్ట్ డార్లింగ్.

**డార్లింగ్‌లో ఫన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ ఎలా వుంటాయి?**

డార్లింగ్ ఫన్, లవ్, ఫ్యామిలీ డ్రామా, థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఇలా అన్నీ వున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్.

**ప్రియదర్శితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ప్రియదర్శితో కలిసి వర్క్ చేయడం చాలా బావుంది. మా ఇద్దరి మధ్య నడిచే కథ. నా యాక్షన్‌కి ఆయన రియాక్షన్ చాలా ఇంపార్టెంట్. మా కెమిస్ట్రీ అద్భుతంగా వర్క్ అయింది. తను చిల్ పర్సన్. తన కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా వచ్చేస్తుంది.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ గురించి?**

అశ్విన్ చాలా క్లారిటీ వున్న దర్శకుడు. చాలా అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. తను ఈ సబ్జెక్ట్‌ని హ్యాండిల్ చేసిన విధానం అద్భుతం అనిపించింది. తను కథ చెప్పినప్పుడే సినిమాని విజువలైజ్ చేయగలిగాను.

**ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాతల గురించి?**

వెరీ నైస్ ప్రొడ్యూసర్స్. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు. యూనిక్ స్క్రిప్ట్‌పై నమ్మకం పెడతారు. అలాంటి పాషన్ వున్న నిర్మాతతో పని చేయడం ఆనందంగా వుంది.

**మీకు డ్రీమ్ రోల్స్ ఉన్నాయా?**

డార్లింగ్‌లో చేసిన రోల్ నా డ్రీమ్ రోల్

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**

‘స్వయంభూ’తో పాటు మరో రెండు సినిమాలు డిస్కర్షన్‌లో వున్నాయి. ప్రస్తుతం డార్లింగ్ రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నాను.

# మోడీ మెచ్చిన బిజియ చేనేత..



పూలు ఎంత కోమలంగా ఉంటాయో కదా.. వాటితో నేసే దుస్తులూ అంతే మృదువుగా ఉంటాయి. అంటూ పర్యావరణహితంగా కలువకాడల నారను ఉపయోగించి దారపుపోగులు తీసి, వస్త్రాలను తయారుచేస్తోంది **బిజియశాంతి** టోంగ్‌బ్రామ్. నాణ్యమైన దుస్తులు అందించడమే కాదు కొంతమంది ఆడవారికి ఉపాధిని కల్పించి యువ పారిశ్రామికురాలిగా నిలిచిన ఈమె కథ తెలుసుకుందాం..

బాల్యంలో తను పెరిగిన వాతావరణమే ఇప్పుడు పర్యావరణం గురించి ఆలోచించేలా చేసింది. అంటోంది బిజియశాంతి. ఈమెది మణిపుర్‌లోని కుగ్రామం. తండ్రి జై కుమార్ మత్స్య శాఖలో స్థిరపడానడరు. తల్లి చనాహల్ గృహిణి. చిన్నతనం నుంచి మొక్కలు, పర్యావరణంపై ఇష్టంతోనే పెద్దయ్యాక వృక్షశాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది. తరవాత సొంతూరులో అగ్రిటూరిజం చేయాలనుకుంది. కానీ కొన్ని కారణాల వల్ల చేయలేకపోయింది. అయితే అక్కడ సమీపంలో ఉండే సరస్సులో కలువకాడలను తెచ్చి వాటిని మధ్యకు విరిచి, దానినుంచి వచ్చే ఫైబర్‌తో వస్త్రాలను తయారుచేసే కొందరు రైతులను చూసి నేనెందుకు ఈ రంగంలోకి **అడుగుపెట్టకూడదంటూ..** దానిపై శిక్షణ తీసుకుంది. కుటుంబం ప్రోత్సాహం ఉండటంతో సనాజింగ్ సనా తంబల్ పేరుతో చిన్న కుటీర పరిశ్రమను ప్రారంభించింది. దానికోసం స్టార్టప్ మణిపుర్ అనే పథకం ద్వారా రూ.1.5 లక్షల రుణం తీసుకున్నా.. ఉదయాన్నే సరస్సుకు వెళ్లి పూలు తెచ్చేదాన్ని. మామూలు రోజులు కన్నా మే నుంచి డిసెంబర్‌లో ఇవి ఎక్కువగా పూస్తాయి. అలా వాటి కాడల నడుమ ఉండే నారను చేతితో తీసి ఎండలో ఉంచితే దాని నుంచి దారం వస్తుంది. ఆ తరవాత స్పిన్నింగ్ వీల్ లేదా మగ్గంపై దుస్తులు నేస్తాం అని చెబుతోంది బిజియ. అలా వాటితో శాలువాలు, మఫ్లర్స్, స్కార్ఫ్‌లు, ఫేస్ మాస్కులు తయారు చేస్తూ ముంబయి, కోల్‌కతా వంటి మెట్రోపాలిటన్ నగరాలకు పంపిస్తోంది. దాదాపు 40 మంది మహిళలకు ఉపాధినీ కల్పించింది బిజియ. నీటి మొక్కల వల్ల ఉపయోగాలను అందరికీ చెబుతూ వ్యర్థాల వాడకం తగ్గించి పర్యావరణహితంగా చేయాలన్నదే బిజియ కల. అలా మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బిరెన్ సింగ్ ప్రశంసల్నీ అందుకున్న బిజియ వినూత్న ప్రయత్నం మీకూ నచ్చిందా?

# నిరుపేద రోగులకు సాయం చేస్తూ..



**30 ఎముకలు విరిగి. 25 సర్జరీలు అయ్యాక .. ! చదువులో ఆటపాటల్లో మహా చురుకు.. వైద్యురాలు కావాలని కలలు కంది..ఎంబిబిఎస్ సీటూ సంపాదించుకుంది. హాయిగా సాగిపోతోన్న ప్రయాణంలో అతి పెద్ద కుదుపు. ఓ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు.. ముప్పైకి పైగా విరిగిన ఎముకలు.. వాటిని బాగు చేయడానికి 25 శస్త్ర చికిత్సలు.. ఇంకొకరెవైనా జీవితంపై ఆశల్ని వదిలేసుకునేవారే. కానీ, అహ్మదాబాద్ కి చెందిన సాక్షి మహేశ్వరి సంకల్పం మాత్రం చెక్కు చెదరలేదు. బాధల్ని పంటిబిగువునే భరించింది.** ఆర్థోపెడిక్ డాక్టర్‌గా స్థిరపడి లక్ష్యాన్ని నెరవేర్చుకుంది.

అది 2016 డిసెంబరు 30..కర్ణాటకలోని మణిపాల్‌లోని కస్తూర్బా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ రెండో ఏడాది చదువుతున్న సాక్షి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రోజు. పరీక్షల అయిపోయాయన్న సంతోసంతో పార్టీ చేసుకుని తిరిగి వస్తోన్న ఆమె వాహనానికి యాక్సిడెంట్ అయ్యింది. కాళ్లూ, చేతులూ, వేళ్లూ, కీళ్లు.. ఇల్లా ఒంట్లో ముప్పైకి పైగా ఎముకలు విరిగి పోయాయి. తలకూ బలమైన గాయాలయ్యాయి. అందుకే, సర్జరీ చేసినా బతికే అవకాశం కేవలం పదిశాతమే అన్నారు వైద్యులు. ఇరవై రోజు పాటు లోకం తెలియకుండా ఐసియూలోనే ఉంది. ఆపై గదికి మార్చారు. అసలు తనకేం జరిగిందో అమెకే మాత్రం గుర్తు లేదు. ఆరునెలలు వైద్యుల పర్యవేక్షణలోనే ఉండాలన్నారు. కాస్త కోలుకున్నాక మరిన్ని సర్జరీలు చేయాల్సి ఉంటుందని చెప్పారు.



**ఆశ వదులుకోకూడదనుకుంది..** ఒక దశలో నా పని ఇక అయిపోయిందని అనుకున్నా. కానీ,అదే తలుచుకుంటూ బాధపడటం వల్ల ఎలాంటి లాభం ఉండదు కదా! అందుకే నా తలరాతను నేనే మార్చుకోవాలనుకున్నా. అందరూ చదువుకి కొంత విరామం ఇస్తే మేలన్నారు. కానీ నేను మాత్రం కాలేజీకి వెళ్లడమే సరైన మార్గం అనుకున్నా అని చెప్పుకొచ్చింది సాక్షి. నాలుగడుగులు కూడా వేయలేని స్థితిలో వాకర్‌తోనే కళాశాలకు వెళ్లేది. పట్టుకుని గంట కూడా కూర్చోలేకపోయినా బాధని పంటిబిగువున భరిస్తూ పాఠాలు వినడం ఆరంభించింది. ఆ మధ్యలోనే ఆర్థోపెడిక్, ప్లాస్టిక్, న్యూరో.. ఇలా పలు రకాల సర్జలూ చేయించుకుంటూ ఉండేది. కాలం గడిచింది. పరీక్షల సమయం వచ్చింది. కానీ, తనేమో కనీసం వేల్లనూ కదపలేకపోతోంది. మూడు గంటలపాటు పరీక్ష హాలులో కూర్చోవడమూ సాక్షికీ కష్టమే. అయినా వెనక్కి తగ్గలేదు. నాలుగు దిండ్లను ఒత్తుగా పెట్టుకుని స్క్రైబర్ సాయంతో ఎగ్జామ్స్ రాసింది డిస్టింక్షన్‌లో పాసై అందరితో ఔరా అనిపించింది.


**ఆర్థోపెడిక్ డాక్టరుగా...** మూడో ఏడాదికొచ్చేసరికి నెమ్మదిగా అడుగులు వేయడం ఆరంభించింది సాక్షి. మెడిటేషన్, ఫిజియోథెరపీ క్లాసులకు హాజరవుతూనే క్రమంగా శక్తిని పుంజుకోవడం మొదలుపెట్టింది. అడుగులు వేగాన్ని పెంచుకోవడంతో పాటు మెటల్ ప్లేట్లూ, స్క్రూలు ఉన్న మారథాన్‌లకూ హాజరైంది. ఇది గెలుపోటముల కోసంకాదు.. నన్ను నేను ఉత్సాహ పరచుకోవడానికి మాత్రమే. నాకు మద్ధతుగా నాకుటుంబమూ మారథాన్‌లో పాల్గొంది. అంటుంది. సాక్షి. మనిపాల్‌లో ఎంబిబిఎస్ అయ్యాక అహ్మదాబాద్ లోని బిజె మెడకల్ కాలేజీ నుంచి ఎంఎస్ ఆర్థోపెడిక్ సర్జరీని అభ్యసించింది. ప్రస్తుత్తం ఆమె అహ్మదాబాద్ లోని సివిల్ ఆసుపత్రిలో సీనియర్ రెసిడెంట్ డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. నిరుపేద రోగులకు శస్త్రచికిత్సలు ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసమైన ఆర్థిక సాయాన్ని అందిసూత్త తన వంతు కృషి చేస్తోంది.

# తేనీటితో బరువు తగ్గొచ్చా?



సాధారణంగా బరువు తగ్గడానికి భోజనాన్ని తగ్గించడమో, వ్యాయామం చేయడమో చేస్తుంటాం. కానీ, ఈ మధ్య కొన్నిరకాల టీలు తాగితే కూడా వెయిట్ తగ్గొచ్చనే ప్రచారం పెరిగింది. అయితే ఇది పూర్తిగా నిజం కాదంటారు నిపుణులు. సాధారణంగా భోజనానికి ముందో, తరవాతో నరదవ పదార్థాలను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల మనం తినాలనుకున్న ఆహార పరిమానం తగ్గుతుంది. ఇలా కొన్ని రోజులు చేస్తే కొంత బరువు తగ్గినట్లే కనిపిస్తుంది. కానీ, శరీరంలోని కొవ్వు నిల్వలు కలిగినట్లు కాదట. అలానే, కౌచ్ గ్రాస్, బుచు, డాండలైన్, ఉవాఉర్సి, బ్రూమ్ వంటి కొన్ని రకాల టీలలోని పోషకాలు.. ఒంట్లోని అదనపు నీటిని మూత్రం రూపంలో బయటకుపంపిస్తాయి. దీనివల్లా సన్నబడ్డామేమో అనిపిస్తుంది. అయితే, గ్రీన్, బ్లాక్, ఉలాంగ్ టీలలో ఉండేకొన్నిరకాల సమ్మేళనాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సాయపడతాయి. అయితే, తక్కువ కాలంలో బరువు తగ్గడానికి మాత్రం పనికిరావు. సమతులాహారాన్ని తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, కనీసం రోజూ ఓ గంటైనా వ్యాయామం చేయడం వంటివి చేసూన తనే ఈ టీలు తాగితే ఆరోగ్యకరంగా బరువుని తగ్గించుకోవచ్చుట.

# సౌకర్యంగా ఉన్నాయా?



ట్రెండ్ అంటూ కోరి కోరి షూ, చెప్పులను ఎంచుకుంటాం. తీరా వేసుకున్నాక ఇబ్బందిపడే సందర్భాలెన్నో. ఒక్కోసారి పాదాల నొప్పులూ మొదలవుతాయి. అలాగని పట్టించుకోకపోతే ఆర్థరైటిస్ సహా ఎన్నో సమస్యలు ఇబ్బంది పెడతాయి కాబట్టి... చెప్పుల విషయంలో ఆకర్షణీయంగా ఉండటం ఒక్కటే ప్రామాణికం కాకూడదు. డిజైన్ బాగుంటే చాలని ఎప్పుడూ తీసుకోకూడదు. వాటి నాణ్యత కూడా గమనించు కోవాలి. కాలికి సరిపోయిందా లేదా అనేకాదు. నడిచేప్పుడు సౌకర్యంగా ఉన్నాయా అన్నదీ గమనించు కోవాలి. ఏమాత్రం అసౌకర్యం కలిగించినా, ఇబ్బంది పెట్టినా 'తర్వాత సర్దుకుంటాయి' అని కూర్చోక దూరం పెట్టడమే మేలు. ఎక్కువసేపు నిలబడడం, వాకింగ్, షాపింగు.. ఇలా బోలెడు అవసరాలు ఉంటాయి. వాటికీ సౌకర్యంగా ఉండాలి. కాబట్టి, ఫ్యాషన్ని మాత్రమే కాకుండా సౌకర్యంగా ఉందా అనేదీ చూసుకోండి. నాలుగు అడుగులు అలా వేసి కాక, కొద్దిసేపు గమనించి చూడండి. అప్పుడే అవెంతవరకూ మీకు సరిపోతాయో తెలుస్తుంది. ఒక్కో డ్రెస్ మీదకి ఒక్కో పాదరక్షలు కొంటూ పోతే ఎలా? మ్యాచింగ్ కావాలి కానీ ఇలా అన్నీ కొనుక్కుంటూ పోయినా వృథానే. కాబట్టి కాస్త క్లాస్‌గా ఉండే రంగులను ఎంచుకునే ప్రయత్నం చేయండి. ఇవి ఎటువంటి డ్రెస్సులు, చీరలు, కుర్తీల మీదకు అయినా ఇట్టే నప్పుతాయి. ఇక వెస్ట్రన్ మేర్‌కు షూస్ అయితే మేలు. ఈ రోజుల్లో చీరల మీదకీ షూ వాడుతున్న వారూ ఉన్నారు. మీదీ అదే కోవ అయితే వైట్, బ్లాక్, క్రీమ్ వంటి ఈ దుస్తుల మీదకు నప్పుతాయి. ఇది కొత్త

# పిల్లల కోసం..



ఇంట్లో పసిపిల్లలున్నారా? అయితే మీకు బాగా అర్థమవుతుంది. వాళ్లకోసం పెట్టే కొద్దిపాటి ఆహారాన్ని మళ్లీ మళ్లీ వేడి చేయడం ఎంత కష్టమో! ఆ చిన్న పొట్టకి కావాల్సిన ఆహారాన్ని పెద్ద గిన్నెల్లో వేడిచేయలేం. వేడిచేసినా అందులోని పోషకాలు తరిగిపోయే ప్రమాదమే ఎక్కువ. ఇలా కాకుండా ఉండటానికే మార్కెట్లో 'లిల్లీపాట్స్' పేరుతో ప్రత్యేకమైన పాత్రలు దొరుకుతున్నాయి. చూడ్డానికి ఇడ్లీ పాత్రలా ఉండే వీటిల్లో ఫ్రిజ్‌లోంచి తీసిన క్యారెట్ గుజ్జూ, బంగాళాదుంప గుజ్జూ వంటివాటిని వేడిచేసుకోవడం తేలిక. ఇవి ఆవిరిమీద ఉడుకుతాయి. కాబట్టి పోషకాలు పోయే ప్రమాదం తక్కువ.

# బడికెళ్లేటప్పుడు క్లిప్పులు..







బడులు తెరిచారు. బుజ్జాయిలు బడికెళ్లడం మొదలుపెట్టారు. స్కూల్ అంటే చక్కగా ఆడుకునే చోటు అనే భావన నుంచి తరవాతి తరగతిలోకి అడుగుపెట్టే చిన్నారుల కోసం ప్రత్యేకంగా మార్కెట్‌లోకి వచ్చాయి. ఈ 'బ్యాక్ టు స్కూల్ హెయిర్ క్లిప్స్' అవేంటో చూద్దామా!

అక్షరాలు, అంకెలతో... బొమ్మలతో ఆడటంతోపాటు అక్షరాలు దిద్దే వయసులోకి అడుగుపెడుతుననవారికి ఈ హెయిర్ క్లిప్పులు ప్రత్యేకం. అక్షరాల డిజైన్‌తో రంగురంగుల రిబ్బన్, మధ్యలో పలకా బలపం, దానిపై ఎబిసిలుండటంతో వీటిని అలంకరించుకోవడానికి చిన్నారులు ముచ్చటపడటం ఖాయం. క్లిప్పులు మధ్యలో వారి మనసుకు నచ్చే కార్టూన్ బొమ్మ, చివరలో అలకరణగా వారి పేరు, అలాగే క్లిప్ మధ్యలో పెన్సిళ్లు, స్కూల్ బస్సువంటి బొమ్మల డిజైన్లు చిన్నారుల మనసును దోచేస్తాయి.

**బొమ్మలతో...** ఈ క్లిప్పులకు రిబ్బన్‌తో తయారుచేసిన అందమైన బొమ్మలు ఒద్దికగా అంటుకుని ఉంటాయి. రాకుమారి, ఫైటర్, నర్సు సహా కార్టూన్ బొమ్మలవంటి పలురకాల డిజైన్లతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. కొనిననంటికైతే బార్బీడాల్స్‌లాంటి ముద్దుగా చిన్నచిన్న బొమ్మలు అటాచ్ చేసి ఉండటంతో చిన్నారులు తెగ ముచ్చటపడతారు. వాటిని అలంకరించుకుని మరీ స్కూల్‌కు బయలుదేరతారు. చూడటానికి భలేగున్న ఈ క్లిప్పులు మీ బుజ్జాయిలకూ కావాలి కదూ..














# అనుమతి



సీతాపహరణం తర్వాత రామలక్ష్మణులు దండకారణ్యంలో సంచరిస్తుంటే.. వాళ్లకో మనోహరమైన ప్రాంతం కనిపించింది. సీతమ్మ వారి జాడ తెలిసేవరకూ అక్కడే నివసించాలనుకున్నాడు శ్రీరాముడు. అతడి సంకల్పాన్ని బలపరిచాడు లక్ష్మణుడు. సోదరా! నాతో ఏకీభవించినందుకు సంతోషం. అయితే ఇదెవరిదో తెలుసుకోవాలి. వారి అనుమతి లేకండా ఉండటం భావ్యం కాదు కదా! కనుక చుట్టుపక్కల ఎవరైన ఉన్నారేమో చూడు, వారితో మాట్లాడుదాం అన్నాడు రాముడు. వెంటనే లక్ష్మణుడు పరిసరాలను పరిశీలిస్తూ కొంత దూరం వెళ్లగా.. ఉసిరి మారేడు చెట్ల మధ్యన శివాలయం కనిపించింది. కాని అక్కడెవరు లేదు. తిరిగొచ్చి సంగతి తెలియజేశాడు. అయితే ఈ ప్రాంతానికి పరమ శివుడే అధిపతి అయ్యాండు. అనుమతి తీసుకో లక్షణా అన్నాడు రాముడు. లక్ష్మణుడు శివాలయం వద్దకు వెళ్లి, శివుడి ఆజ్ఞకై అర్థించాడు. వెంటనే శివలింగం నుంచి ఉజ్వలంగా ఉన్న మూర్తి వెలువడి, అద్భుతంగా నృత్యం చేసి అదృశ్యమైంది. అలా ఎందుకు జరిగిందో దాని భావం ఏమిటో లక్ష్మణుడికి అర్థం కాలేదు. సోదరుడి వద్ద వచ్చి విషయం చెప్పాడు. రాముడు చిన్నగా నవ్వి. సోదరా శివుడి ఆజ్ఞ లభించింది. కుటీరం నిర్మించు అన్నారు. ఆజ్ఞ ఎప్పుడు లభించింది ఆశ్చర్యంగా అడిగాడు లక్ష్మణుడు. లక్ష్మణా మితిమీరిన స్వార్థం, జివ్వా చాపల్యం, కామ వికారాలే కష్టాలకు మూలం. వీటిని గనుక నియంనరతించుకోగలిగితే.. ఇక్కడే కాదు ఎక్కడైనా సుఖంగా జీవించవచ్చు. ఈ మూడింటినీ మనం నిగ్రహించు కోగలమని పరమశివుడు గ్రహించాడు. కనుకనే నృత్యభంగిమలో దర్శనమిచ్చి తన అంగీకారాన్ని తెలియజేశాడు అంటూ వివరించాడు శ్రీరాముడు.

ఆధ్యాత్మికం

# ఆర్థరైటిస్.. ఉపశమనమిలా ..



**మహిళలకు వేధించే సమస్యల్లో ఆర్థరైటిస్ ఒకటి. ఆటోఇమ్యూన్ కండిషన్ కారణంగా ఏర్పడే ఈ వ్యాధి వల్ల జాయింట్లు, ఎముకల్లో వాపులు సహా పలు సమస్యలు తలెత్తుతాయి. వాతావరన మార్పు కారణంగా ముఖ్యంగా చల్లగా ఉన్నప్పుడు ఆ సమస్య మరింత తీవ్రమవుతుంది.** అలాంటప్పుడు ఎలాంటి జీవనశైలి అనుసరించాలో నిపుణులు ఇచ్చే సలహాలివే.

**ఆహారంతో...** బ్రొకలీ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ లెట్యూస్, పాలకూర, క్యారెట్, గుమ్మడికాయ వంటి రంగురంగుల కూరగాయల్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. చెర్రీ, బెర్రీ, ఆరెంజ్ ద్రాక్ష, దానిమ్మ లాంటి పళ్లూ తినాలి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గించి శరీరంఒని పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తాయి. దాంతోపాటు అవిసెగింజలు, చేపలు..వంటివాటిని ఆహారంలో భాగం చేసుకుంటే వాటిల్లోని ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌నీ, నొప్పినీ తగ్గిస్తాయి.

**రాగి చెంబుతో....** రాత్రంతా ఈ చెంబులో ఉంచిన నీటిని రోజుకొక గ్లాసు తగాలి. దాన్లోని కాపర్ ఎముకలని దృఢపరుస్తుంది. దాంతోపాటు పాదాలను ఎప్సమ్ స్టాల్ వేసిన నీళ్లలో కాసేపు ఉంచండి. అదేవిధంగా ఈ సాల్ట్‌ను నీళ్లలో వేసుకుని స్నానం చేయండి. దానిలోని మెగ్నీషియంను చర్మం పీల్చుకోవడంతో నొప్పులు తగ్గుతాయి. దానివల్ల నరాల పనితీరూ మెరుగుపడుతుంది.

**మంచినిద్రతో..** సరైన నిద్ర ఎంతో అవసరం. నిద్రపోయే సమయంలో శరీరం పునురుత్తేజితం అవుతుంది. బరువూ తగ్గుతాం. మన గాఢ నిద్రలో ఉన్నప్పుడు శరీరం కణాల ఉత్పత్తికి సంబంధించిన హార్మోన్లను విడుదల చేస్తుంది. అవి దెబ్బతిన్న కణజాలాన్ని బాగుచేసి, ఇన్‌ఫ్లమేషన్‌నూ తగ్గిస్తాయి. దాంతోపాటు శరీరానికి కదలికా అవసరం. చిన్న చిన్న వ్యాయామాలు, స్ట్రెచెస్ వల్ల జాయింట్ల చుట్టూ ఉండే కండరాలు గట్టిపడతాయి. అలానే, గోరువెచ్చని నువ్వుల నూనెలను రాత్రి నిద్రపోయే ముందు నొప్పి ఉన్న భాగాల్లో మరద్న చేయండి. దానివల్ల రక్తప్రసరణ మెరుగుపడి, బిగుసుకున్న కండరాలు వదులువతాయి. వీటనిననంటితోపాటు వాపు, నొప్పులను కలిగించే ఆహారాన్నీ, ఆయా పనుల్నీ గమనించుకుని వాటికి దూరంగా ఉంటే ఈ లోనాల నుంచి ఉపశమన పొందొచ్చు.

# తరిగేద్దాం.. తేలిగ్గా !



కాయగూరలు పెద్దవీ చిన్నవీ కాకుండా ఒక పద్ధతిలో కోస్తే కూర చూడ్డానికి బాగుంటుంది. అలా చేయాలంటే మన కటింగ్ స్కిల్స్ బాగుండాలి. అంత తీరిక కూడా ఉండాలి. మనలో చాలా మందికి ఆఫీసు టైం అవుతోంది అనే తొందర లోనే పని చేస్తాం. అందుకే తక్కువ సమయంలో పని తేలిగ్గా అయ్యేందుకు ఉపకరించే పరికరమే ఈ రొటేటింగ్ వెజిట బుల్ కట్టర్. క్యారట్, బీట్‌రూట్ వంటి ఎక్కువ సమయం పట్టే కాయగూరల్ని కూడా ఇందులో తేలిగ్గా తరిగేయొచ్చు. నాలుగు రకాల బ్లేడులు మార్చుకొనే అవకాశం ఉంది. దీన్నికున్న ప్రత్యేకమైన ఆకృతివల్ల చేతివేళ్లకి గాయం అవుతుందన్న భయం లేకుండా వేగంగా పని పూర్తిచేసుకోవచ్చు.

ఆట

# వింబుల్డన్ ఛాంపియన్‌గా క్రెచికోవా



**ఢిల్లీ:** వింబుల్డన్ మహిళల సింగిల్స్ విభాగంలో కొత్త ఛాంపియన్ అవతరించింది చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెన్నిస్ ప్లేయర్ బార్బరా క్రెచికోవా వింబుల్డన్-2024 టైటిల్ సాధించింది. లండన్ వేదికగా జరిగని ఫైనల్లో క్రెచికోవా ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలిపై గెలుపొందింది. 6-2, 2-6, 6-4 తేడాతో జాస్మినను ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం కనపరచిన ప్రపంచ 31వ ర్యాంకర్ క్రెచికోవా వరల్డ్ 7వ ర్యాంకర్ జాస్మిన్‌కు చెమటలు పట్టించింది. అయితే రెండో సెట్‌లో మాత్రం క్రెచికోవాను సమర్థవంతంగా జాస్మిన్ ఎదుర్కొంది. ఈ క్రమంలో కీలకమైన మూడో సెట్‌లోనూ దూకుడుగా ఆడిన జాస్మిన్ తన ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టగలిగింది. కానీ వెంటనే దాని నుండి తిరిగి కోరుకున్న క్రెచికోవా ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా దూకుడును ప్రదర్శించి, జాస్మిన్‌కు మరో అవకాశం ఇవ్వకుండా దూసుకుపోయింది. కాగా 28 ఏళ్ల క్రెచికోవా 2021లో ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ ట్రోఫీని గెలిచింది. మరోవైపు 28ఏళ్ల జాస్మిన్ గతనెలలోఫ్రెంచ్‌ఓపెన్ ఫైనల్లో ఇగా స్వియాటెక్ చేతిలో ఓడిరన్నరప్‌తో సరిపెట్టుకుంది. తాజాగా మహిళావింబుల్టన్ సింగిల్స్ ఫైనల్లోనూ ఆమెకు ఇలా చేదు అనుభవమే ఎదురైంది.

# ఢిల్లీ క్యాపిటల్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఔట్

## కొత్త కోచ్‌గా సౌరభ్ గంగూలీ!





**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో మెగా వేలం జరగనున్న నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ క్యాపిటల్ జట్టు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న రికీ పాంటింగ్‌ను ఆ బాధ్యతల నుండి తొలగించింది. ఈ మేరకు ఢిల్లీ ఫ్రాంచైజీ ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ 7 సీజన్ల తర్వాత రికీ పాంటింగ్‌ను వదులుకుంటుంది. పాంటింగ్‌తో జర్నీ అద్భుతం. థ్యాంక్యూ కోచ్' అంటూ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. దీంతో ఢిల్లీతో పాంటింగ్‌కు ఉన్న అనుబంధం ముగిసినట్లయింది. కాగా 2018లో రికీ పాంటింగ్ ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలో చేరాడు. అప్పటి నుండి ఢిల్లీ టీమ్‌కు హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన రికీ ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 వరకూ ఆ పదవిలో కొనసాగాడు. అయితే ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఛాంపియన్‌గా నిలపడంలో పాంటింగ్ విఫలమయ్యాడు. కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి సీజన్‌లోనే ఢిల్లీ క్యాపిటల్ జట్టు ఆఖరి స్థానంలో నిలవగా, 2019 సంవత్సరంలో ప్లే ఆఫ్స్, 2020లో ఫైనల్‌కు చేరింది. ఆ తర్వాత 2021లో ప్లే ఆఫ్స్‌కు చేరిన ఢిల్లీ క్యాపిటల్స్ 2022, 2023, 2024 సీజన్‌లలో టాప్-4లో నిలవలేకపోయింది. కాగా ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్‌కు డైరక్టర్‌గా ఉన్న సౌరభ్ గంగూలీకి హెడ్ కోచ్ పదవి దక్కే అవకాశం ఉంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఈ పదవి పై సౌరభ్ కూడా ఆసక్తి కనపరుస్తున్నాడు. కొత్త కోచ్ గురించి ఫ్రాంచైజీ త్వరలోనే ఒక ప్రకటన చేయనుంది. ఈ విషయమై సౌరభ్ స్పందిస్తూ 2025 ఇండియ్ ప్రీమియర్ లీగ్ కోసం ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఈ సారి ఢిల్లీ క్యాపిటల్స్ ఛాంపియన్స్‌గా నిలవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. భారత్‌కు చెందిన వారిని హెడ్ కోచ్‌గా నియమించాలని మేనేజ్‌మెంట్‌తో మాట్లాడతానని చెప్పాడు. ముఖ్యంగా తాను హెడ్ కోచ్ అవ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. ఈ సారి వేలంలో చురుగ్గా పాల్గొనాలని, కొత్త ప్లేయర్లను జట్టులోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గంగూలీ అభిప్రాయపడ్డాడు.

# వరల్డ్ ఛాంపియన్స్‌గా భారత్ లెజెండ్స్

## ఫైనల్లో చిత్తయిన ప్రత్యర్థి పాకిస్థాన్

## 5 వికెట్ల తేడాతో టోర్నీ కైవసం చేసుకున్న టీమిండియా



**ఢిల్లీ:** వరల్డ్‌నఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీ విజేతగా టీమిండియా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ఛాపియన్‌పై 5 వికెట్ల తేడాతో టీమిండియా ఛాంపియన్ ఘన విజయం సాధించింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ నాయకత్వంలో భారత్ ఆటగాళ్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. దాయాది పాక్‌పై భారత్ సత్తా ఏమిటో చూపించి చిత్తుగా ఓడించారు. ఈ గెలుపుతో భారత్ ఛాంపియన్స్ల ట్రోఫీపై తమ పేరును నిలబెట్టుకున్నారు. ఈ ఫైనల్ పోరులో తొలుత పాకిస్థాన్ బ్యాటింగ్ ఎంచుకుని భారత్‌కు 157 పరుగుల టార్గెట్‌ను విధించింది. టీమిండియా 19.1 ఓవర్లలో కేవలం 5 వికెట్లు కోల్పోయి ఈ లక్ష్యాన్ని అందుకుంది. ఈ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో భాగంగా లీగ్ రౌండ్‌లో పాక్ చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు, ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను టీమిండియా సొంతం చేసుకుంది. భారత్ తరపున అంబటి రాయుడు మెరుపు హాఫ్ సెంచరీతో మెరిశాడు. 30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 50 పరుగులు చేసిన రాయుడు తదుపరి ఔటయ్యాడు. రాబిన్ ఊతప్ప 10 పరుగులు చేశాడు. సురేష్ రైనా 4 పరుగులతో వెనుదిరిగాడు. గురుకీరత్ మాన్ 34 పరుగులు చేశాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్‌లు భారత్‌కు విజయాన్ని అందించారు. ఇర్ఫాన్ విన్నింగ్ షాట్ కొట్టాడు యువరాజ్ 15 పరుగులు, ఇర్ఫాన్ 5 పరుగులు చేశారు. ఆఖర్లో యాసుఫ్ పఠాన్ 16 బంతుల్లో 30 పరుగులు, 1 ఫోరు, 3 సిక్స్‌లతో మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను విజయానికి చేరువ చేశాడు. పాకిస్థాన్ బౌలర్లలో అమిరాన్ యమీన్ 2 వికెట్లు తీశాడు. సయీత్ అజ్మల్, వాహబ్ రియజ్, షోయబ్ మాలిక్ తలో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా అంబటి రాయుడు నిలవగా, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు యాసఫ్ పఠాన్‌ను వరించింది. కాగా అంతకు ముందు టాస్ గెలిచిన పాకిస్థాన్ బ్యాటింగ్ ప్రారంభించింది. పాక్ బ్యాటర్లలో షోయబ్ మాలిక్ అత్యధికంగా 41 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడితో పాటు, క్రమాన్ అక్మల్ 24 పరుగులు, మక్సూద్ 21 పరుగులతో రాణించారు. ఇక మిస్బా ఉల్ హక్ 18 పరుగులు, సోహైల్ తన్వీర్ 19 పరుగులు, షర్జీల్ ఖాన్ 12 పరుగులు చేశారు. దీంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. భారత్ తరపున అనురీత్ సింగ్ 3 వికెట్లు తీశాడు. అలాగే ఆర్ వినయ్ కుమార్, నేగి, ఇర్ఫాన్ పఠాన్ చెరో వికెట్ తీశారు.

### చెస్ ఒలింపియాడ్‌లో గ్రాండ్ మాస్టర్ అర్జున్

ఢిల్లీ: ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసి అర్జున్ పోటీ పడనున్నాడు. సెప్టెంబరులో హంగేరీలోని బుడాపెస్ట్‌లో జరిగే ఈ టోర్నీలో పోటీపడే భారత్ పురుషుల, మహిళల జట్లు ఖరారయ్యాయి. దీనికి సంబంధించి ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) చెస్ ఒలింపియాడ్‌లో పోటీ పడే ప్లేయర్లను ప్రకటించింది. పురుషుల విభాగంలో ఇరిగేసి అర్జునతో పాటు, హరికృష్ణ, గుకేశ్, ప్రజ్ఞానంద, విదిత్ సంతోష్ ఉన్నారు.

# తుదిపోరులోనూ భారత్ భేరి

## 42 పరుగుల తేడాతో జింబాబ్వే ఓటమి

## 4-1తో ముగిసిన టీమిండియా పర్యటన



**ఢిల్లీ:** టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకుని 5వ, చివరి మ్యాచ్‌లోనూ భారత్ జట్టు పంజా విసిరింది. నామమాత్రమైన ఈ మ్యాచ్‌లో అతిధ్య జట్టుపై 42 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. మొత్తంగా జింబాబ్వేపై 4-1తో దిగ్విజయంగా టీ 20 టోర్నీని టీమిండియా ముగించింది. భారత్ బౌలర్ ముకేశ్ కుమార్ (4/22) విజృంభణకు జింబాబ్వే బ్యాటర్లు విలవిల్లాడారు. భారత్ నిర్దేశించిన 168 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వే జట్టు 18.3 ఓవర్లలో 125 పరుగులకే ఆలౌట్ అయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియాను జింబాబ్వే కెప్టెన్ సికిందర్ రజా ఆదిలోనే దెబ్బకొట్టాడు. గత మ్యాచ్ హీరో యశస్వీ జైస్వాల్‌ను 12 పరుగుల వద్ద బౌల్డ్ చేసి అతిధ్య జట్టుకు బ్రేక్ ఇచ్చాడు. దాంతో శుభమన్ గిల్ 13 పరుగులు, అ తర్వాత వచ్చిన అభిషేక్ శర్మ 14 పరుగులతో ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేసినా ఫలించ లేదు. ముబర్‌బని ఓవర్లో అభిషేక్ ఔటైన కాసేపటికే గిల్‌ను గరవ బోల్తా కొట్టించాడు. దాంతో 40 పరుగులకే 3 కీలక వికెట్లు పడిన దశలో సంజు శాంసన్ పట్టుదలగా ఆడాడు. టాపార్డర్ విఫమైనా సంజూ శాంసన్ 58 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి ఆదుకున్నాడు. పవర్ ప్లేలోనే కష్టాల్లో పడిన జట్టును రియాన్ పరాగ్ 22 పరుగులతో కలిసి వికెట్ల పతనాన్ని అడ్డుకుని స్కోర్ బోర్డును ఉరికించాడు. నాలుగో వికెట్‌కు పరాగ్‌తో కలిసి 65 పరుగులు జోడించి జట్టు స్కోర్‌ను 100 పరుగులు దాటించాడు. హాఫ్ సెంచరీ కొట్టాక భారీ షాట్ అడబోయిన శాంసన్ ఔటైనా అఖర్లో శివం దూబే 26 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. గరవ వేసిన 19వ ఓవర్లో వరుసగా 4, 6, 4 కొట్టాడు. చివరి ఓవర్లో దూబే రనౌట్ అయ్యాక రింకూ సింగ్ 11 పరుగులతో నాటౌట్‌గా సిక్సర్, ఫోర్ బాదడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. దీంతో 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేకపోయింది. తొలి ఓవర్‌లోనే వికెట్ కోల్పోయిన అ జట్టు క్రమ అంతరాల్లో వికెట్లు కోల్పోయి భారత్ నిర్దేశించిన స్కోరును అధిగమించ లేకపోయింది. జింబాబ్వే ఇన్నింగ్స్‌లో డియాన్ మయర్స్ టాప్ స్కోరర్ కాగా, మరుమణి, బ్రియాన్ బెన్నెట్, ఫరక్ అక్రమమ్ మాత్రమ రెండంకెల స్కోరు చేయగలిగారు. డియాన్ మయర్స్ 34 పరుగులు, తడివనశె మరుమని 27 పరుగులతో పోరాడినా మిగిలిన బ్యాటర్లు చేతెలెత్తేయడంతో అతిధ్య జట్టు ఓటమి నుండి తప్పించుకోలేకపోయింది. భారత్ బౌలర్లలో ముకేశ్‌తో పాటు శివమ్ దూబే, (4-0-25-2), తుషార్ దేశ్‌పాండే (3-0-26-1), వాషింగ్టన్ సుందర్ (2-0-7-1), అభిషేక్ శర్మ (3-0-20-1) వికెట్లు పడగొట్టారు.

# బీమా రంగానికి భారీ రాయితీలు!

**న్యూఢిల్లీ, జులై 14:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని కోసం దేశంలో ప్రజలందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బడ్జెట్‌లో లభించే రాయితీలు, మినహాయింపులు, ప్రోత్సాహకాలపై లెక్కలు వేసుకుంటున్నారు. బీమా రంగ నిపుణులు కూడా బడ్జెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. బీమా రంగానికి ఇచ్చే రాయితీల కోసం ఎదురు చూస్తున్నారు. జీవిత బీమాపై జిఎస్‌టి తగ్గించడం, ఆరోగ్య పథకాలపై పన్ను మినహాయింపు కోసం బీమా రంగ నిపుణులు ఎదురు చూస్తున్నారు. దీనివల్ల దేశంలో బీమా రంగం మరింత ముందుకు వెళ్లడంతో పాటు ప్రజలకు ఆరోగ్య సంరక్షణ లభిస్తుందని చెబుతున్నారు. బీమా ఉత్పత్తులను మరింత ఆకర్షణీయంగా, విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరిస్తున్నారు. దేశంలో బీమా రంగం ఇటీవల క్రమంగా ముందుకు సాగుతోంది. ఆరోగ్యంపై ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకోవడం వల్ల బీమా పాలసీలకు ఆదరణ కూడా పెరిగింది. గతంలో పట్టణాలు, నగర వాసులకే వీటిపై అవగాహన ఉండేది. ఇప్పుడు గ్రామీణులు కూడా పాలసీలు కడుతున్నారు. కేంద్ర బడ్జెట్లో బీమారంగానికి ప్రోత్సాహకాలు పెంచితే మరింత ఊతం లభిస్తుందని ఆ రంగ నిపుణులు భావిస్తున్నారు. కేంద్రబడ్జెట్‌లో తాము ఆశిస్తున్న ప్రయోజనాలను దేశంలోని ప్రముఖ బీమా సంస్థల నిపుణులు తెలిపారు. ఆరోగ్య బీమాకు జిఎస్‌టి తగ్గించడం వారి ప్రధాన అంచనాలలో ఒకటి. అలాగే ప్రజలు, వారిపై ఆధారపడిన వారికి, సీనియర్ సిటిజన్లలైన తల్లిదండ్రులకు చెల్లించే ఆరోగ్య బీమా ప్రీమియాల కోసం సెక్షన్ 80డి కింద మినహాయింపు పరిమితి పెరుగుదల ఆశిస్తున్నారు. యూనియన్ బడ్జెట్‌లో రిస్క్ మేనేజ్‌మెంట్, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను ప్రోత్సహించే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య బీమా ప్రీమియాలపై పన్ను మినహాయింపు గరిష్ట పరిమితిని రూ.75 వేలకు పెంచారు. ఎలక్ట్రిక్ వాహనాలపై బీమా కోసం ఆర్థిక మద్దతు, పన్ను ప్రయోజనాలను కల్పించాలి. సైబర్ రిస్క్, డేటా ఉల్లంఘనలను తట్టుకునే సామర్థ్యాన్ని పెంపొందించడానికి సైబర్ బీమా కోసం, అలాగే చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు పన్ను ప్రయోజనాలను అందించాలి. కార్మికుల ఆరోగ్య రక్షణలో భాగంగా వారికి ఆరోగ్య బీమాలను ఆయా యజమానులు తప్పనిసరిగా చేయించాలి. జీవితబీమా ఉత్పత్తులపై జిఎస్‌టిని తగ్గించాలి. జీవిత బీమా యాన్యుటీ, పెన్షన్ ఉత్పత్తులను నేషనల్ పెన్షన్ స్కీమ్‌తో అనుసంధానం చేయాలి. అధిక విలువ కలిగిన సాంప్రదాయ జీవిత బీమా ప్లాన్‌లకు దీర్ఘకాలిక మూలధనం లాభం పన్ను విధానాన్ని ప్రవేశపెట్టాలి. బీమా ఉత్పత్తుల స్థోమత, యాక్సెసిబిలిటీని పెంపొందించే కార్యక్రమాలుచేపట్టాలి. పన్ను ప్రోత్సాహకాలను పెంచడం వల్ల ఎక్కువ మంది బీమా చేయించుకునే అవకాశం కలుగుతుంది.



# రెండు మూడేళ్లలో 10 లక్షల కొలువులు!

**న్యూఢిల్లీ, జులై 14:** భారతదేశ సాంకేతిక రంగంలో రానున్న 2-3 యేళ్లకుగాను 10 లక్షల మంది టెక్నాలజీ ఇంజినీర్ల అవసరం ఉందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అంచనా వేశారు. విద్యార్థుల్లో కంపెనీలకు అవసరమయ్యే నైపుణ్యాలను పెంచితే తప్పా ఈ డిమాండ్‌ను పూడ్చలేమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంగీతా గుప్తా మాట్లాడుతూ, రాబోయే 2-3 యేళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తోపాటు ఇతర రంగాల్లో అధునాతన నైపుణ్యాలు కలిగిన దాదాపు 10 లక్షల మంది టెక్ ఇంజినీర్ల అవస రం ఉంది. దురదృష్టవశాత్తు కళా శాలలు విద్యార్థులకు తగినంత ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడం లేదు. దేశవ్యాప్తంగా నెలకొనే ఇంజినీర్ల కొరతను తీర్చాలంటే విద్యార్థుల్లో పెంపొందించేలాప్రభుత్వం శిక్షణ అందించాలి. ఏఐ, బిగ్ డేటా అనలిటిక్స్, సైబర్-సెక్యూరిటీ వంటి రంగాల్లో భారీ ఉద్యోగాలు రానున్నా యి. ప్రస్తుతం ఆయా రంగాల్లో పని చేస్తున్నవారు కూడా అధునాతన నైపుణ్యాలు పెంచుకోవాలి. వేగంగా మారుతున్న డిజిటల్ టెక్నాలజీలో కొలువులు సాధించాలంటే నిత్యం కొత్త సాంకేతికతనే నేర్చుకోవాల్సిందేనని చెప్పారు. కంపెనీ అవసరాలకు తగిన నైపుణ్యాలు లేకపోవడం వల్ల 80వేల ఉద్యోగాలను భర్తీ చేయలేకపోయామని గతనెలలో టిసిఎస్ తెలిపింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఏఐపై శిక్షణ పొందిన ఉద్యోగుల సంఖ్యను కూడా రెట్టింపు చేసినట్లు చెప్పింది. ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణ సంస్థగా పేరున్న లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ జూన్‌లో తమ ఐటి, ఐటి ఆధారిత సేవల యూనిట్‌లో 20వేల ఇంజినీర్ల కొరత ఉందని పేర్కొంది. 2028లో డిజిటల్ నైపుణ్యాలకు సంబంధించిన డిమాండ్ సరఫరా అంతరం 25శాతం నుంచి 29శాతానికి పెరుగుతుందని నాస్కామ్ అంచనా వేసింది. మార్కెట్లో ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ సరైన నైపుణ్యాలు లేక కంపెనీలు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దేశ టెక్నాలజీ రంగ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఈ రంగంలో దాదాపు 5.4 మిలియన్ల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో టెక్నాలజీ సేవలు 7.5శాతంగా నమోదవుతున్నాయి.




# సిఎఫ్‌ఒను మార్చేసిన ఫండ్స్

**ముంబై, జులై 14:** ఇటీవలి కాలంలో మార్కెట్ రెగ్యులేటర్ సెబి ప్రముఖ ఫండ్ హౌస్ క్వాంట్ మ్యూచువల్ ఫండ్ కార్యాలయాల్లో ఫ్రంట్ రన్నింగ్ ఆరోపణలతో సోదాలు చేపట్టడం మార్కెట్లో పెద్ద కుదుపుకు దారి తీసిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తాజాగా కొన్ని చర్యలకు దిగింది. కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌పై అనుమానిత ఫ్రంట్ రన్నింగ్‌పై సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్ నిర్వహించిందని జూన్23న తర్వాత గార్డు మార్పు జరిగింది. మునుపటి సిఎఫ్‌ఒ రాజీనామా చేసిన ఫిబ్రవరి 2024 నుంచి కొత్త సిఎఫ్‌ఒ నియామకం పనిలో కంపెనీ ఉన్నట్లు సిఇఒ, వ్యవస్థాపకుడు సందీప్‌టాండన్ వెల్లడించారు. మాజీ సిఎఫ్‌ఒ హర్షల్ పటేల్ జనవరి 2024లో రాజీనామా చేసి, మే 19న తన చివరి రోజున పనిచేశారని కంపెనీ పేర్కొంది. కొత్త సిఎఫ్‌ఒ జూన్10న కంపెనీలో చేరగా, జులై 1న బోర్డు సమావేశం తర్వాత సిఎఫ్‌ఒగా నియమితులయ్యారు. పటేల్ 2015లో ఆర్టికల్‌షిప్ పూర్తి చేసిన తర్వాత 2016లో క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌లో చేరారు. గత 8యేళ్లలో ఆయన ప్రయాణాన్ని పరిశీలిస్తే, 2016లో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్‌గా ప్రయాణాన్ని ప్రారంభించి, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ కోసం మేనేజర్, సీనియర్‌మేనేజర్‌గా పదోన్నతులు పొందుతూ ప్రస్తుత స్థాయికి చేరుకున్నారు. అయితే గతనెలలో అనుమానాస్పద ఫ్రంట్ రన్నింగ్ మధ్య క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌పై సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్‌ను సెబి నిర్వహించినట్లు తెలియడం చాలామంది ఇన్వెస్టర్లు తమ డబ్బును విత్‌డ్రాచేసుకున్న విషయంవిదితమే. కంపెనీ ప్రస్తుతం దేశంలో అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ అయిన క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఒక ఇ-మెయిల్ ఎఫ్‌ఎక్యూలో డేటాను సేకరించి విశ్లేషించడానికి రెగ్యులేటర్ ద్వారా సెబి దర్యాప్తు ఒక సాధారణ ప్రక్రియ అని పేర్కొంది.

# వాణిజ్యం

# బ్యాంకులో డబ్బులేకున్నా యుపిఐ చెల్లింపులు!

**ముంబై, జులై 14:** దేశంలో యుపిఐ చెల్లింపుల విధానం ఎంత వేగంగా వృద్ధి చెందిందో మనం దరికీ తెలిసిందే. ఇప్పటి వరకు బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉంటేనే యుపిఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉండేది. అయితే త్వరలో డబ్బులు లేకున్నా చెల్లింపులు చేయడానికి అవకాశం రాబోతోంది. రానున్న రోజుల్లో యూజర్లు తమ బ్యాంకు ఖాతాలో డబ్బు లేకపోయినా సులభంగా యుపిఐచెల్లింపులు చేయగలుగుతారు. యుపిఐ ఉపయోగించే కస్టమర్ల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా త్వరలో క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని ప్రారంభించబోతోంది. వాస్తవానికి యుపిఐపై క్రెడిట్ లైన్ 9నెలల క్రితమే ప్రకటించబడింది. ఈ సదుపాయం ప్రారంభించిన తర్వాత వినియోగదారుల యుపిఐ ఖాతా క్రెడిట్ కార్డు లాగా పని చేస్తుంది. వాస్తవానికి యుపిఐపై క్రెడిట్ లైన్ అనేది బ్యాంకు ఖాతాలను ఉపయోగంచే కస్టమర్‌ను ముందస్తుగా ఆమోదించ బడిన రుణం. ప్రతి కస్టమర్ తన సిబిల్ స్కోర్ ప్రకారం క్రెడిట్ లైన్ పొందుతారని కార్పొరేషన్ చెబుతోంది. దీని ద్వారా బిజినెస్ ఖాతాలకు మాత్రమే చెల్లింపులు చేయడం కుదురుతుంది. అయితే ఈ క్రెడిట్ లైన్ వినియోగించుకున్నందుకు బ్యాంకులు నిర్దిష్ట వడ్డీని వసూలు చేస్తాయి. ఈ విషయమై ఇప్పటికే పలు ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులతో కార్పొరేషన్ చర్చలు జరిపింది. ఇప్పటివరకు ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు చేరడానికి అంగీకరించాయి. ఈ సౌకర్యం వినియోగదారులకే కాకుండా దుకాణదారులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రస్తుతం క్రెడిట్ కార్డు ద్వారా రూ.2వేల కంటే ఎక్కువ చెల్లింపు చేస్తే దుకాణదారులు దాదాపు రెండు శాతం ఛార్జీని చెల్లించాలి. యుపిఐలో క్రెడిట్ లైన్ పొందిన తర్వాత అటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదని తెలుస్తోంది. క్రెడిట్‌కార్డు ద్వారా రూపే కార్డుయూజర్లు తన బిల్లింగ్ సైకిల్ కాలంలో చేసే చెల్లింంపులకు ఎలాంటి వడ్డీని చెల్లించనక్కర్లేదని మనందరికీ తెలిసిందే. అయితే యుపిఐ క్రెడిట్ సింపుల్‌గా చెప్పాలంటే ఇది ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం లాగా పని చేస్తుంది.





# ఖాతాదారుల భద్రతకు 'సేఫ్టీ రింగ్'..

**ముంబై, జులై 14:** పెరుగుతున్న సైబర్ మోసాల నుంచి రక్షణకోసం ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు ఇటీవల తన ఇంటర్నెట్ బ్యాంకింగ్ సిస్టమ్, మొబైల్ బ్యాంకింగ్ సిస్టమ్‌లో కొత్త భద్రతా ఫీచర్ 'సేఫ్టీ రింగ్'ని ప్రవేశపెట్టింది. మోసగాళ్ల అనధికారికంగా యాక్సెస్ చేసే సంభావ్య నష్టాలను తగ్గించడానికి ఈ మెకానిజం అదనపు భద్రతను అందిస్తుందని పిఎన్‌బి ఒక ప్రకటనలో తెలిపింది. సేఫ్టీ రింగ్ అనేది ఐచ్ఛిక ఫీచర్. ఇది ఆన్‌లైన్ మూసివేతపై టర్మ్ డిపాజిట్లకు సంబంధించిన రోజువారీ లావాదేవీల పరిమితిని సెట్ చేయడానికి కస్టమర్‌లను అనుమతిస్తుంది. సెట్ పరిమితి మొత్తం వరకు టీడీలపై ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని పొందుతుంది. కస్టమర్ నిర్ణయించిన పరిమితి కన్నా లిడేటెడ్ డిజిటల్ ఛానెల్‌ల పరిమితిగా ఉండాలి. దాని వరకు కస్టమర్ టీడీని మూసివేయవచ్చు. లేదా టీడీలో ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాన్ని పొందవచ్చు. సెట్ చేసిన తర్వాత భద్రతా ఫీచర్ 'సేఫ్టీ రింగ్' ఏ డిజిటల్ ఛానెల్‌ల ద్వారా కస్టమర్ నిర్వచించిన పరిమితిని మించి టీడీని మూసివేయడం, ఉపసంహరించుకోవడం, రుణాల కోసం (ఓవర్‌డ్రాఫ్ట్) ఉపయోగించడం కుదరదు. అదేవిధంగా ఇటీవల ప్రైవేట్ రుణదాత ఐసిఐసిఐ బ్యాంకు తన కస్టమర్లు ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ నుంచి సహాయం తీసుకోకుండా తక్షణమే బహుళ బ్యాంకింగ్ సేవలను లాక్/అన్‌లాక్ చేయడానికి వీలుగా 'స్మార్ట్‌లాక్' అనే ప్రత్యేకమైన భద్రతా చర్యను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఫీచర్ ఐ మొబైల్ పేలో అందుబాటులో ఉంది. ఇది ఇంటర్నెట్ బ్యాంకింగ్, యుపిఐ, క్రెడిట్, డెబిట్ కార్డులకు యాక్సెస్‌ను లాక్/అన్‌లాక్ చేయడానికి వినియోగదారులకు అధికారం ఇస్తుంది. కేవలం ఒక బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా వారి భద్రతను నిర్ధారిస్తుంది. స్మార్ట్ లాక్ కస్టమర్‌లు మొత్తం ఐమొబైల్ పేలాక్/అన్‌లాక్ చేయడానికి కూడా అనుమతిస్తుంది.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.